



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 10+6 వెల : 6.50

రాష్ట్రంలో ఇల్లు లేని పేదలెవరూ ఉండకూడదన్న లక్ష్యంతో.. అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నిజం చేస్తూ..

దేశంలో ఎక్కడా లేని విధంగా పేద అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే ఏకంగా 30.75 లక్షల ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ..

"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు" క్రింద శరవేగంగా 21.76 లక్షల ఇళ్ల నిర్మాణం..



# జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం



**30.75 లక్షల** ఇళ్ల పట్టాలు ఉచితంగా అందజేత..

**21.76 లక్షల** ఇళ్ల నిర్మాణం..

**7.43 లక్షల** ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేసి..

..పేద అక్కచెల్లెమ్మలకు అందజేత

వివిధ దశల్లో శరవేగంగా జరుగుతున్న మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు

నేడు కాకినాడ జిల్లా సామర్లకోటలో పేద అక్కచెల్లెమ్మలకు లాంఛనంగా ఇళ్లను అందించనున్న
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..








వైఎస్సార్ జగనన్న కాలనీ : ఐటీఐ కాలనీ, బొబ్బిలి మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సజ్జలదిన్నె, తాడిపత్రి మండలం, అనంతపురం జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : సామర్లకోట, కాకినాడ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : చింతలమడుగుపల్లె, వేంపల్లె మండలం, వైఎస్సార్ జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : పరవాడ-1, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా



వైఎస్సార్ జగనన్న కాలనీ : నందికొట్కూరు, నందికొట్కూరు మండలం, నంద్యాల జిల్లా

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

**జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు**

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

12-10Pg2exHMNWJQEBPRC:Layout 1 1/1/02 9:45 AM Page 1



# జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం

**1**

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను నెరవేరుస్తూ రాష్ట్రవ్యాప్తంగా **17,005 వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్ల**ను అభివృద్ధి చేసి, **71,811 ఎకరాల** విస్తీర్ణంలో **30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..**
ఒక్కో ప్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి **రూ. 2.5 లక్షల** నుంచి **రూ.15 లక్షల** దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ **రూ. 2.5 లక్షల** చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ **రూ. 76,000 కోట్ల పైమాటే..**
"నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు"లో భాగంగా **21.76 లక్షల** మందికి ఇళ్లు కట్టడానికి **ఒక్కో ఇంటికి రూ. 2.70 లక్షల చొప్పున** చేస్తున్న ఖర్చు **రూ. 56,700 కోట్లు..**

**2**

ఇంటి స్థలం విలువ ప్రాంతాన్ని బట్టి **రూ. 2.50 లక్షల** నుండి **రూ.15లక్షల** వరకు ఉంటున్న నేపథ్యంలో ఆ ఇంటి స్థలాన్ని ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు **రూ.1.80 లక్షల** చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూ.. మరోవైపు పావలా వడ్డీకి **రూ. 35 వేలు** చొప్పున బ్యాంకు రుణం..
దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా **రూ.15 వేలు,** సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో **రూ. 40 వేల** మేర లబ్ధి..
మొత్తం **రూ. 2.70 లక్షల**తో ఒక్కో ఇంటి నిర్మాణం..



**3**

వైఎస్సార్-జగనన్న కాలనీ లేఅవుట్లలో **రూ. 32,909 కోట్ల వ్యయంతో** నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్, సీసీ రోడ్లు తదితర **మౌలిక వసతులు** కల్పించడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సెంటర్లు వంటి **సామాజిక మౌలిక వసతులను** కూడా ఏర్పాటు చేసి మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

**4**

అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం **రూ. 5 లక్షల** నుండి **రూ. 20 లక్షల వరకు లబ్ధి..**
రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో **రూ. 2 లక్షల కోట్ల** నుండి **రూ. 3 లక్షల కోట్ల సంపద..**

**5**

**కేవలం1 రూపాయికే సర్వ హక్కులతో లబ్ధిదారులకు 300 చ॥ అ॥ల టిడ్కో ఇళ్లు అందజేత..**
రాష్ట్రవ్యాప్తంగా **2.62 లక్షల** టిడ్కో లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో **రూ. 11,672 కోట్లు,** ఉచిత రిజిస్ట్రేషన్ల రూపంలో **రూ.1,200 కోట్లు,** మౌలిక వసతులకు మరో **రూ.3,247 కోట్లు,** 365 చ॥ అ॥ల, 430 చ॥ అ॥ల ఇళ్లకు ముందస్తు వాటా చెల్లింపులో 50 శాతం రాయితీగా **రూ. 482 కోట్లు** కలిపి మొత్తంగా **రూ.16,601 కోట్ల** మేర లబ్ధి అందిస్తున్న జగనన్నప్రభుత్వం..




ఇళ్లు, ఇళ్ల పట్టాలకు సంబంధించి సహాయం, ఫిర్యాదుల కొరకు
**జగనన్నకు చెబుదాం**
**1902**
**టోల్ ఫ్రీ నంబర్**

## గత ప్రభుత్వంలో అలా..

- ఇళ్లు లేని నిరుపేదలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ పట్టాలు ఇవ్వాలన్న ధ్యాసే లేదు.. ఒక్క సెంటు పట్టా కూడా ఇచ్చిన దాఖలాలు లేవు..
- గతంలో టిడ్కో ఇళ్లపేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసినా ఇళ్లు కట్టించని వైనం.. టిడ్కో ఇళ్లు ప్రతిపాదించిన ప్రాంతాల్లో మంచి నీటి సదుపాయం, రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజి లాంటి మౌలిక వసతులకు కనీసం పైసా కూడా కేటాయించని దుస్థితి..
- ఎన్నికలకు 6 నెలల ముందు కంటి తుడుపుగా నామమాత్రంగా ఇళ్ల మంజూరు..
- ఇచ్చిన ఇళ్లు అరకొర.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఇళ్ల కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుని జన్మభూమి కమిటీల ముందు లంచాలు ఇచ్చి మోకరిల్లాల్సిన దీనస్థితి..

## జగనన్న ప్రభుత్వంలో ఇలా..

- అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 17,005 లేఅవుట్లలో వైఎస్సార్- జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి అర్హులైన పేద అక్కచెల్లెమ్మలకు ఏకంగా 30.75 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ..
- రాష్ట్ర వ్యాప్తంగా 2.62 లక్షల మందికి టిడ్కో ఇళ్లను కట్టించి, మౌలిక వసతులు కల్పించి, రిజిస్ట్రేషన్లు సైతం ఉచితంగా చేసి లబ్ధిదారులకు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- కోవిడ్-19, వ్యతిరేకులు కోర్టుల్లో వేసిన కేసులు వంటి అడ్డంకులను సైతం అధిగమించి 2020 డిసెంబర్ నుండి ఇప్పటివరకు 30.75 లక్షల మందికి ఇళ్ల పట్టాలు, 21.76 లక్షల ఇళ్లు మంజూరు చేసిన జగనన్న ప్రభుత్వం..
- అవినీతికి, వివక్షకు తావులేకుండా గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితాలు ప్రదర్శించి మరీ, అత్యంత పారదర్శకంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు.. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం కూడా కల్పించి ఇంటి స్థలాలు అందజేత..

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు

**జగనన్న ప్రభుత్వం కడుతున్నవి ఇళ్లు కావు.. అవి ఊళ్లు**

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 5 లక్షల మంది పేద అక్కచెల్లెమ్మల గృహ ప్రవేశ మహోత్సవ కార్యక్రమాన్ని 12 అక్టోబర్ 2023న ఉదయం 9.30 గం॥లకు కాకినాడ జిల్లా సామర్లకోటలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానల్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253, పేజీలు : 10+6 వెల : 6.50

రాజస్థాన్ ఎన్నికల తేదీని మార్చిన ఇసి

వ్యవసాయ పరిశోధన సంస్థకు స్వామినాథన్ పేరు

5లో

# 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి



● అవినీతి రహితంగా ధాన్యం కొనుగోళ్లు ● 422 మందికి కిసాన్ డ్రోన్‌లపై శిక్షణ
● 40% రాయితీపై శనగ విత్తనాలు ● రైతుకు అండగా ఉంటాం: సిఎం జగన్

**విజయవాడ.అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం రంగం ద్వారా రైతు అత్యాధిక లాభాలను సాధించే దిశలో ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. వరిని ప్రోత్సహిస్తునే ప్రత్యామ్నయం పంటల విస్తృతిని పెంచుతుందన్నారు. పంటలన్నింటికి గిట్టుబాటు ధరలను కలిగించే రీతిలోచర్యలు తీసుకుంటుందన్నారు. అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్దతులు అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ధాన్యంకు మద్దతు ధరతో పాటు.జీఎల్టీ రూపంలో రూ.250పైన అదనంగా లభించేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు సాధారణ వర్షపాతం నమోదైంది. వ్యవసాయ అవసరాలకు తగినవర్షపాతం లేనందున ముందస్తు రబీకి సిద్ధమవుతున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. పౌరసరఫరాల వ్యవస్థలోను విప్లవాత్మక మార్పులు అందిస్తున్నామన్నారు. రేషన్ సరఫరా విషయంలో రాజీలేని చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేసారు. వ్యవసాయ, పౌరసంబంధాల శాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో బుధవారం సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో ధాన్యానికి సంబంధించి ఎలాంటి అవినీతికి లేకుండా ధాన్యానికి మద్దతు లభించే విధంగా చర్యలుతీసుకుంటున్నామన్నారు. అధికారుల నివేదికలను అనుసరించి ఈ నెల 15 నాటికి ఇ-క్రాపింగ్ పూర్తవుతుందని తెలిపారు. ఇప్పటికే 85శాతం పూర్తయిందని వివరించారు.

ఈ ఏడాది రైతు భరోసా రెండవ విడుత నిధుల పంపిణీ సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రేషన్‌గా ఫోర్టిఫైడ్ బియ్యంను అందిస్తామన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యంలో ఐరన్,ఫోలిక్‌యాసిడ్,బి12 ఉంటాయని తెలిపారు. వీటివలన ఐరన్ రక్తహీనతను నిరోధిస్తుందని వివరించారు. ఫోలిక్‌యాసిడ్ రక్తం ఏర్పడటానికి సహాయపడుతుందన్నారు. బి12 విటమిన్‌తో నాడీ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని వివరించారు. ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ సాధారణ బియ్యంలో 1:100 నిష్పత్తిలో కలపటం వలన పోషిక బియ్యం తయారవుతుందన్నారు. ఈ బియ్యం గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం చేకూర్చటానికి ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పంపిణీ చేస్తుండగా ఇకపై రాష్ట్రవ్యాప్తంగా పీడీఎస్, ఎండీఎం, ఐసీడీఎస్ ద్వారా అందించనున్నట్లు చెప్పారు. దేశంలో ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రాల్లో మన రాష్ట్రం మొదటి స్దానంలో ఉందన్నారు. ఐసీడీఎస్ ద్వారా ≫6



## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జిలు

### సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం

**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టుకు కొత్తగా నలుగురు నూతన న్యాయమూర్తులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం సిఫార్సు చేసింది. ఈ నలుగురు సీనియర్ న్యాయవాదులు కోలిజిమ్ సిఫార్సులకు కేంద్రన్యాయశాఖ, రాష్ట్రపతి ఆమోదం లభిస్తే, నూతన న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరిస్తారు.

హరినాధ్ నూనేపల్లి, కిరణ్మయి మండవ,సుమతి జగదం,న్యాయపతి విజయన్‌లు హైకోర్టు నూతన న్యాయమూర్తులు కానున్నారు. ఎపి హైకోర్టులో 37 మంది న్యాయమూర్తుల నియామక అవకాశం ఉండగా, ఇప్పటికి 27మంది జడ్జీలు ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2023న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు సహచర సీనియర్ న్యాయమూర్తుల కలిసి నలుగురు న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించేందుకు ప్రతిపాదన చేసారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్,ముఖ్యమంత్రులుసైతం ఈ ప్రతిపాదనను అంగీకరించారు. దాంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నలుగురు ప్రతిపాదిత సీనియర్ న్యాయవాదుల పేర్లను న్యాయమూర్తులు నియామకం చేసేందు సుప్రీం కోర్టుకు పంపించారు.

ఈ న్యాయవాదుల గురించి క్షుణంగా పరిశీలించిన తరువాతనే సుప్రీంకోర్టు కొలిజియం వారిని న్యాయమూర్తులుగా నియామకానికి సిఫార్సు చేసింది.

వీరితో పాటుగా మరో ఇద్దరు జ్యూడిషియల్ అధికారులు శైలేందర్ కౌర్,రవీంద్ర దూదేజాలను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులు పదోన్నతి పొందనున్నారు.



సిఐడి విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతున్న నారాలోకేష్

## లోకేష్‌కు 50 ప్రశ్నలు

### ఐఆర్ఆర్ కేసులో రెండోరోజు నిశిత విచారణ జరిపిన సిఐడి

### ఎ-14గా ఉన్న లోకేష్

### లింగమనేనితో గల సంబంధాలపై ఆరా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ బుధవారం రెండవ రోజున సిఐడి విచారణకు నిర్వహించింది. రెండవ రోజు విచారణలోను సిఐడి నారాలోకేష్‌ను దాదాపు 50 వరకు కీలక ప్రశ్నలు వేసింది. వీటిలో దాదాపు అన్ని నిన్నటి విచారణలోని అంశాలే!, లోకేష్‌నేడు కుడా సిఐడితో తమ కుటుంబానికి ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారంలో ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేసారు. లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో నిన్నటితో పోల్చుకుంటే కొంచెం తడబడుతూ మాట్లాడారంటున్నారు, సిఐడి ఆయన ఎదుట ఉంచిన డాక్యుమెంట్లుకు సంబంధించి ఎటువంటి సమాధానం చెప్పకుండా దాట వేసారంటున్నారు. నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం ఆరుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో లోకేష్‌ను అధికారులు విచారించారు. ఐఆర్ఆర్ కేసులో లోకేష్ ≫6

## 2 పిటిషన్లపై మధ్యంతర ఆదేశం

### రెండు కేసుల్లో బెయిలు మంజూరు చేయకపోయినా వెంటనే అరెస్టు చేయొద్దన్న హైకోర్టు

### అంగళ్లు కేసులో నేటివరకు, ఐఆర్ఆర్‌లో 16 దాకా చంద్రబాబుకు ఊరట



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుకు ఎపి హైకోర్టులో బుధవారం తాత్కలికంగా ఊరట లభించింది. ఇన్నర్‌రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసులో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయకున్నా ఈ కేసుల్లో అరెస్ట్ చేయవద్దని తాత్కాలికంగా ఆదేశించింది. అంగుళ్ల కేసులో 12వ తేది గురువారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులోను 16వ తేది వరకు అంటే వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ రెండు కేసుల్లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,అంగుళ్ల కేసుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, అంగుళ్ల కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. ఈ రెండు కేసుల్లోను చంద్రబాబును అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. ఈ కేసుల్లో విచారణకు సహకరిస్తామని న్యాయస్థానానికి శ్రీనివాస్ తెలిపారు. ఈ కేసులో అరెస్ట్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే చంద్రబాబును రాజకీయ దురుద్దేశంతో సిఐడి అదుపులోకి తీసుకుని ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని వాదించారు. తాము అన్ని విధాలు విచారణకు సహకరిస్తామని తెలిపారు.

ఈ విషయంపై సిఐడి, హోంశాఖతో మాట్లాడి తమకు చెప్పాలని హైకోర్టు అడ్వోకేట్ జనరల్‌ను కోరింది. విచారణను లంచ్‌బ్రేక్ తరువాతకు వాయిదా వేసింది. అనంతరం సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ మాట్లాడుతూ ఎసిబి కోర్టులో పిటి వారెంట్ పెండింగ్‌లో ఉందని హైకోర్టుకు తెలిపారు. ఈ దశలో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఉభయ పక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత అంగుళ్ల కేసులో గురువారం వరకు, ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 16వ తేది వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఇదే సందర్భంలో విజయవాడలోని ఎసిబి కోర్టులో చంద్రబాబుపై ఇన్నర్‌రింగ్‌రోడ్డు,సైబర్‌స్కామ్ అంశాలపై పిటి వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ వారెంట్లుపై బుధవారం ఎటువంటి విచారణ చేపట్టలేదు.

### ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా 6లో



## యువతకు వెలుగులిచ్చే 'మేరా యువ భారత్'

### కేంద్ర కేబినెట్ ఆమోదం: మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా కొత్త కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్ పేరిట ఒక స్వయంప్రతిపత్తి కలిగిన వేదిక ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మై భారత్ ప్రాథమిక లక్ష్యమని అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు.

యువత తమకు కావాల్సిన అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న భారత్ ఏర్పాటుకు ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ వేదిక ద్వారా 15,29 మధ్య వయసు ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. సర్దార్ ≫6




## స్కిల్ స్కామ్‌లో బాబే సూత్రధారి

### - సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ, అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్‌లో సూత్రధారి చంద్రబాబేనని అన్ని సాక్ష్యాధారాలున్నాయని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. ఈ కేసులో తాను నిర్ధోషినని చంద్రబాబు ధైర్యంగా చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఆయన బుధవారం వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్‌లో నేరం జరుగలేదని చంద్రబాబు నిరూపించగలరా?, రూ.300కోట్లుకు పైగా ప్రజా ధనాన్ని చంద్రబాబు దుర్వినియోగం చేసారు. ఊరు,పేరు లేకుండా అగ్రిమెంట్ తయారు చేసుకున్నారన్నారు. సిమెన్స్ సైతం మాకు సంబంధం లేదని చెప్పిందన్నారు. ఫేక్ ఇన్వాయిస్‌లతో నిధులు పక్కదారి పట్టించారు. నిందితుల్లో ఇద్దరు విదేశాలకు పారిపోయారన్నారు. ఈ స్కామ్‌లో చంద్రబాబు ఇప్పుడు తన పాత్ర లేదంటే ఏలా అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి నెల దాటింది. రెండు పక్షాల వాదనలు విన్న తరువాత స్కాం ఆధారాలు ఉన్నాయని కోర్టు నమ్మి రిమాండ్ చేసింది. చంద్రబాబును ప్రోటోకాల్ ప్రకారం అరెస్ట్ చేయలేదనే ఆయన లాయర్లు,ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. అంతే తప్ప నేరం జరుగలేదని ≫6

## ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆరని యుద్ధజ్వాలలు



**జెరూసలేం, అక్టోబరు 11:** ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్ గాజాపై వైమానిక దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లో తన సభ్యులను సమీకరిస్తోంది. భారీ సైనిక సామగ్రితో పాటు రిజర్వ్ దళాలకు చెందిన మరింత మంది సభ్యులను కూడా పిలిపించారు. ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల యుద్ధంతో మరణించిన వారి సంఖ్య మూడు వేలు దాటినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. గాజా సరిహద్దుల్లో ఉన్న దక్షిణ ఇజ్రాయెల్‌ను తిరిగిస్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ రాత్రిపూట వైమానిక దాడులు గాజాలోని కిజాన్-అన్-నజ్జర్ పరిసరాల్లోని హమాస్ మిలిటరీ కమాండర్ మొహమ్మద్ దీఫ్ తండ్రి ఇంటిని లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రాంతం లోని అనేక ప్రాంతాలు, రహదారులపై నియంత్రణను చేపట్టింది. ఇజ్రాయెల్‌కు యునైటెడ్ స్టేట్స్ నుంచి 'ఆధునాతన' మందుగుండు సామగ్రితో మొదటి విమానం ఇజ్రాయెల్ నెవాటిమ్ వైమానిక స్థావరంలో దిగినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. యుఎస్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది.

బైడెన్ హమాస్ దాడులను 'పూర్తి దుర్మార్గపు చర్య' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. అవసరమైన అదనపు ఆస్తులను తరలించడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గోలన్ హైట్స్ ప్రాంతంలో రాకెట్లు పేల్చిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం సిరియాలో షెల్లింగ్ దాడి కూడా ప్రారంభించింది. సిరియా భూభాగం నుంచి పాలస్తీనా వర్గం రాకెట్ దాడిచేసిందని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇజ్రాయెల్, గాజాలో పౌర మరణాలలో 'విపత్తు పెరుగుదల' పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనియన్ల మధ్య యుద్ధానికి అమెరికానే కారణమని పుతిన్ ఆరోపించారు.

## అందీ అందని జీతాలు, పెన్షన్లు!

### ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోని జగన్ సర్కార్: అశోక్‌బాబు

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నేటికీ 40శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, 60శాతం మంది పింఛన్‌దారులకు పెన్షన్లు అందలేదని, సరైన సమాచారం ఇవ్వాలని ఆర్థికశాఖను వివరాలు కోరితే, ఎంతమందికి జీతాలు, పింఛన్లు ఇవ్వాల్సి ఉందోతెలియదని, ప్రతినెలా రూ.5,500 కోట్ల వరకు చెల్లిస్తున్నామని, ఈనెలలో 10వ తేదీ నాటికి రూ,2,500 కోట్లు చెల్లించినట్టు సదరుశాఖ స్పష్టం చేసిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో పలు విషయాలను ప్రస్తావించారు.. ఆర్థికశాఖ చెబుతున్న వివరాలపై సిఎం ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. సిఎం స్థానంలో ఉండి తన అవసరాలు, కార్యక్రమాలకు నిధులకొరత లేకుండా చూసుకుంటున్న వ్యక్తి అదేవిధంగా నెలజీతంపై ఆధారపడి బతికే ఉద్యోగులు, వారి కుటుంబాలు మరీ ముఖ్యంగా పెన్షనర్ల గురించి ఎందుకు ఆలోచించటం లేదని ప్రశ్నించారు.. వలంటీర్లతో పాటు చిన్నా, చితకా ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ ఉద్యోగులంతా కలిపి దాదాపు 13లక్షల పైచిలుకు ఉన్నారని తెలిపారు.. వారిలో నేటికీ (అక్టోబర్ 11) ఎంతమందికి జీతాలు, పింఛన్లు అందించారంటే ఆర్థికశాఖ నీళ్లు నములుతోందని అన్నారు. జీతాలు, పింఛన్లు ఇవ్వలేమని, ఈ ప్రభుత్వంగానీ, సిఎంగానీ, ఖరాకండీగా చెప్పరని, అలా అని నెలకాగానే ఠంచన్‌గా చెల్లించపులు జరిగేట్టు చూడరని అన్నారు.

**ఉద్యోగుల జీతాలు, వారి సమస్యలపై నోరుతెరవని మంత్రులు:**

మాజీ సిఎం చంద్రబాబు జైల్లో పడుతున్న ఇబ్బందులపై వెటకారంగా మాట్లాడుతున్న సిగ్గులేని మంత్రి తన ప్రభుత్వం 11వ తేదీవచ్చినా జీతాలు ఎందుకు ఇవ్వలేకపోయిందో మాత్రం సమాధానం చెప్పరన్నారు. ప్రతిపక్షనేత జైలులో ఉన్నారని, అది వెల్‌నెస్ సెంటర్.. మరోటికాదని, తాత్కాలిక ఆనందం పొందడంపై పెడుతున్న శ్రద్ధలో సగంకూడా, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై మంత్రులు ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు మాతో లేవని గతంలో సకలశాఖా మంత్రిగా పిలవబడే ఒకాయన చెప్పుకొచ్చారని, మరో మంత్రేమో జీతాలు ఆలస్యంగాఇస్తారు.. దానివల్ల ఏమవుతుంది అని పెడధోరణితో మాట్లాడుతున్నారని అన్నారు. ఇలా ఉద్యోగుల్ని, పింఛన్‌దారులను ఇబ్బందులు పెట్టటం ఈ ప్రభుత్వానికి, మంత్రులకు అలవాటుగా మారిందనే చెప్పాలన్నారు. సిఎం ఒకవిషయం గుర్తుంచు ≫6

## ఓటుకు కోట్లు కేసు 'సుప్రీం'లో వాయిదా



**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు కోట్లు కేసును సిబిఐకి అప్పగించాలని, ఎపి విపక్షనేత చంద్రబాబును నిందితునిగా చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) వాయిదా వేసింది. 2017లో తెలంగాణాలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా మద్దతుగా అప్పటి టిడిపి నేత రెవంత్ రెడ్డి ద్వారా చంద్రబాబు ఆంగ్లో ఇండియన్ ఎంఎల్ఎను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారనే అభియోగం ఉంది. ఈ కేసులో తమకు అనుకూల రీతిలో ఓటు వేస్తే రూ.కోట్లు ఇస్తామని ఆంగ్లో ఇండియన్ ఎంఎల్ఎ ఆరోపణ,ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసును తెలంగాణా ఎసిబి నుంచి సిబిఐకి బదిలీ చేయాలని, చంద్రబాబును నిందితునిగా చేర్చాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీం కోర్టు ఆశ్రయించారు.

బుధవారం ఈ కేసు విచారణ సందర్భంలో చంద్రబాబు తరపున వాదించే కీలక న్యాయవాది సిద్దార్ధ లూథ్రా అందుబాటులో లేరని, మరో నాలుగువారాలు కేసును వాయిదా వేయాలని అభ్యర్ధనను ఆయన న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు. ఇందుకు ఆళ్ల న్యాయవాది అభ్యంతరం తెలిపారు. కేసు త్వరగా విచారించి సిబిఐకి బదలాయించాలని, చంద్రబాబును నిందితునిగా చేర్చాలని వాదించారు. ఈ ≫6

12-10Pg4f :Layout 1 1/1/02 9:50 AM Page 1



వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

- రూసో

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు

'రాజ్యం వీరభోజ్యం'అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలుమరిచిపోలేక అందుకు అనుసరిస్తున్న మార్గాలు, వ్యవహారిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి.కానీ ఆ ఎన్నికలను రానురాను ఖరీదైన వ్యాపారంగా మార్చి వేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే సంపన్నులకు గుత్తసొత్తుగా మారిపోయింది. ఖర్చు రాబడి, తిరిగి ఖర్చు మళ్లీ రాబడి .. అన్నట్లుగా ఒక విషవలయంగా తయారైంది. ఇటు పార్టీలు ఎన్నికలపై చేస్తున్న ఖర్చు, చేస్తున్న ఆర్భాటం అన్నీ పరిశీలిస్తే ఆశ్చర్యమే కాదు ఆవేదన కలుగుతుంది. తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సోమవారం నగారా ప్రకటించడంతో అభ్యర్థులు అప్రమత్తమయ్యారు. తమ వ్యూహాలను అమలు చేసేందుకు కొందరు గత నెల రోజుల నుండే ప్రయత్నాలు ఆరంభించారు. సోమవారం నోటిఫికేషన్ ప్రకటించిన మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే తనిఖీల్లో దాదాపు రెండు కోట్ల పదిలక్షల రూపాయల నగదు, పధ్నాలుగు కిలోలకుపైగా బంగారం మూడువందల కిలోలకుపైగా వెండి పోలీసులకు పట్టుబడింది. మంగళ, బుధవారాల్లో కోట్లాదిరూపాయలు పట్టుబడింది. కొందరిని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలకు కోట్లాది రూపాయల ధనాన్ని రహస్య ప్రదేశాలకు చేర్చినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు కూడా చేసుకుంటు న్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డబ్బు పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల కమిషన్‌తోపాటు పోలీసు అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఆయా ప్రదేశాలకు డబ్బు, మద్యం చేర్చే ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమిచేసి అయినా ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలామంది నేతలు ప్రవర్తిస్తుండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి కూడా వెనుకాడడం లేదు. ఎవరితో ఎవరు చేయికలుపుతారో లోపాయికారీగా ఏర్పాట్లు ఏమిటో అంతుబట్టకుండాపోతున్నది. విజయలక్ష్మి హస్తగతం చేసుకోవడానికి కొందరురాజకీయ నేతలు అనుసరిస్తున్న అక్రమాలు, అడ్డదారులు రాజమార్గాలుగా రూపాంతరం చెందాయి. ఈ అవకాశంపోతే మళ్లీ వస్తుందో లేదో ఐదేళ్లవరకు ఎలా వేచి చూడాలి? పదవిలేకుండా జీవనం సాగించగలమా?అనే మీమాంసలో అదీఇది అని చూడడం లేదు.ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఏమనుకుంటారు? వారికి ఏమి చెప్పుకోవాలి? అనే విషయాలను పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. చట్టంలోని నిబంధనలు కూడా ఖాతరు చేస్తున్నట్లు కన్పించదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. పోలీసులు కోట్లాది రూపాయలు ఒకపక్క పట్టుకుంటున్నా మరొకపక్క తరలింపు కార్యక్రమం యధేచ్ఛగా జరుగుతు న్నది. పంపిణీ ఆరంభం కాకపోయినా ఓటర్లను ప్రభావి తం చేసేందుకు చీరలు, ముక్కుపుడకలు లాంటివి పంపిణీ చేసేందుకు సిద్ధంచేసుకొన్నట్లు వార్తలు అందుతున్నాయి. ఇప్పటికే కొందరు అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఇవి పెద్దఎత్తున నిల్వలు చేసినట్లు సమాచారం. తెలంగాణలోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఇలా పట్టుబడుతున్నవి పంచుతున్నదాంట్లో ఐదుశాతం కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు.అయితే ఈసారి ఎలక్షన్ కమిషన్ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలు, తనిఖీలపై రాష్ట్రపోలీసు డైరెక్టర్ జనరల్ కమిషనర్లు, జిల్లాపోలీసు సూపరిడెంటెంట్లు ఇతర అధికారులతో సమీక్షలు జరిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇరవైవేలమందికి పైగా పోలీసుసిబ్బందిని రాష్ట్రానికి రప్పిస్తున్నట్లు చెబుతున్నారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులతోపాటు అనేక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అంతేకాదు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో తనిఖీలసమయంలో లభించేనగదు, మద్యంతోపాటు ఇతర వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఏర్పాటు చేశారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఈ మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా ఏదోరకంగా డబ్బును ఓటర్లకు చేర్చేమార్గాలను అన్వేషించి లక్ష్యాన్ని సాధించగలుగుతున్నారు. ఇటీవల తెలంగాణలో మును గోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో అందరు అభ్యర్థులు కలిసి దాదాపు ఐదు వందలకోట్ల రూపాయలకుపైగా వెచ్చించినట్లు ప్రచారం జరిగింది. ఓటుకు ఐదు వేలకుపైగా లెక్క కట్టి ఇచ్చినట్లు కూడా చెప్పుకున్నారు. ఇంత విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని అపహస్యంచేస్తూ డబ్బులు, మద్యం పంచడానికి కారణం చట్టంపట్లకానీ, అవి అమలుచేసే అధికారుల పైన భయభక్తులు లేకపోవడమే.ఎన్నికల్లో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఎన్నిహెచ్చరికలు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. ఏదిఏమైనా రాజకీయాల్లో నైతిక విలువ పతనమైపోవడం ఆందోళనకలిగించేఅంశం. ఓటు వెలకట్టిఇచ్చే సంప్రదాయాన్ని పెంచిపోషించి పెద్దదిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చడం ఏమాత్రం ధర్మంకాదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### టెక్నాలజీ విప్లవం

**ఊహకు** కూడా అందని మాయాజాలం ఈ టెక్నాలజీ ఘనత. రోజురోజుకు తనదైన విప్లవాత్మక పంథాలో కొనసాగుతున్న అసాధ్యాలనుసుసాధ్యంచేస్తున్నది ఈటెక్నాలజీ అనేది మాయల మరాఠి. అంతుచిక్కని మానవ మేధస్సు, చంద్ర మండలంపై కూడా అవసాలు ఏర్పాటుచేసుకునే దిశగా దూసుకుపోతున్నది. ఎన్నెన్నో విస్తుగొలిపే సరికొత్త ఆవిష్కరణలు, ఇక పసిపిల్లల మేధోశక్తి అయితే అబ్బుర పరిచేలా ఉంది.నేడు ప్రతిరంగంలో టెక్నాలజీ తనదైన పాత్రను పోషిస్తూ ఆచరణసాధ్యం కానీ అనేక సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ, వాయువేగంతో దూసుకుపోతూ విజయానికి మరోప్రతిరూపంగా పర్యాయపదంగా నిలుస్తున్నది అనేది మాట సత్యదూరం కాదు. అంతేకాదు ఈ కంప్యూటర్ యుగంలో ఏపెద్ద,చిన్నసంస్థ అయినా ఆఘమేఘాల మధ్య విజయాన్ని అతి తక్కువ కాలంతో హస్తగతం చేసుకోవాలంటే మాత్రం టెక్నాలజీ అనే ఆయుధాన్ని వజ్రాన్ని ఓ సక్రమమైన పంథాలో ఉపయోగించుకుంటే మాత్రమే ఈ వజ్రాయుధం వంటి టెక్నాలజీ ఏ సంస్థను అయినా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లగలదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

**దాదాపు** సంవత్సర కాలంనుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు.దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగుల కు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితిఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు.

-వై. చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మరమ్మతులు చేపట్టాలి

**అనేక** ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. గతనాలుగేళ్లలో రాష్ట్రంలో కొన్నిరోడ్లు మాత్రమే మరమ్మతులు చేయగా ఇంకా దాదాపు రెండువేలకుపైగా రోడ్లు మరమ్మతులకు నోచుకోవడంలేదు. రోడ్లుగుంతలు, గోతులతోవాహనాలు వెళ్లేందుకు తీవ్రఅసౌకర్యం ఏర్పడుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాద బీమా కల్పించాలి

**హైదరాబాద్** మహానగరంలో నిత్యం ఎంతో మంది పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లను ఊడ్చిశుభ్రం చేస్తుంటారు.అలాగే చుట్టుపక్కల ప్రాంతంలో ప్రయాణికులు, జనావాసాలు ఉన్న ప్రదేశంలో ఉన్నటువంటి చెత్త, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను, వస్తువులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర సుందరీకరణలో భాగంఅవుతున్నారు. ఇలా పారిశుధ్యం పనులు చేస్తున్న వారిలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు ఇటీవలనిర్వహించిన ఓ పరిశోధనలోవెల్లడైంది. తమ ఆరోగ్యం, ప్రాణాలను పణంగా పెట్టి చెత్త, మురుగును ఎప్పటికప్పుడు తొలగిస్తూ మనందరికోసం కష్టపడుతున్నారు. వీరికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం హెల్త్‌చెకప్ చేసి సరైన వైద్యం ఉచితంగా అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. పారిశుధ్య కార్మికుల, సేవలను గుర్తించి వీరికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను కల్పించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వీడని కులవివక్ష

బ్రిటిష్ వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలని భారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారత రాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమ తమ కులం,జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

### ఉనికిని కోల్పోతున్న అడవులు

**మనదేశంలో** చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులుఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యువత భవిష్యత్‌ను కృంగదీస్తున్న ఆర్థిక విధానాలు!

వ్యవసాయం,పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు.తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహాల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

నేడు మనదేశంలో యువతను పట్టిపీడిస్తున్న రెండు ప్రధాన సమస్యల్లో ఒకటి నిరుద్యోగం, మరొకటి ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఈ రెండు సమస్యలు మనిషి గౌరవంగా తలెత్తుకొని బతకడానికి కావాల్సిన కనీస అవసరాలు. ప్రపంచంలో నేడు ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి వరంగా ఉంది. వారిలో మెడిసిన్, ఇంజినీరింగ్, బిఇడి, యంఇడి, చేసిన వారు ఎంబిఎ, పిహెచ్‌డి, బిఫార్మసీ, యంఫార్మసీ మొదలైన డిగ్రీ, పీజీ, రీసెర్చ్ చేసిన అనేక లక్షలాది మంది ఉన్నత విద్యావంతులు నిరుద్యోగులుగా, ఉపాధి అవకాశలు లేక బాధపడుతున్నారు. 2023 జులై నాటికి కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014, 2015లో 5.44 శాతం, 2016లో 5.42 శాతం, 2017లో 5.36 శాతం, 2018లో 5.33 శాతం, 2019లో 5.27 శాతం, 2020లో 8శాతం, 2021లో 5.98 శాతం, 2022లో 7.33 శాతం, 2023 జులై నాటికి 7.95 శాతానికి నిరుద్యోగిత రేటు పెరుగుతూపోతుంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం మొత్తంగా నేటికీ మనదేశంలో నిరుద్యోగితా రేటు 7.95శాతం ఉంది. పట్టణ ప్రాంతంలో 7.93 శాతం, గ్రామీణ ప్రాంతంలో 7.44 శాతం ఉంది. ఇలా అనేక మంది చదువుకున్న యువశక్తి ఒకవైపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరక, వయసు మీదపడటంతో వివాహాలు చేసుకోవడం లేదు. పెళ్లి అయినవారు కుటుంబాలను పోషించలేక ఇంటా, బయటా చీదరింపులు, యక్షప్రశ్నలు, అవమానాలు ఎదుర్కోలేక నిరాశానిస్పృహాలతో బలవంతపు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు, ఆర్‌బిఐ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నివేదికలు ప్రకటించిన గణాంకాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దేశ ఆర్థిక పురోగతికి వెన్నెముక ఉద్యోగ, ఉపాధి రంగాలే కీలకం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డుస్థాయిలో దేశంలో నిరుద్యోగం 47ఏళ్ల గరిష్టానికి పడిపోయింది. 18-25 ఏళ్లలోపు పట్టభద్రుల్లో నిరుద్యోగిత గణాంకాలు చూస్తే ఏకంగా 42 శాతానికి చేరుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహాల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు. అంతగా యువతను మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది.రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తాను విడుదల చేసిన ప్రకటనలోనూ ఈ సమస్య తీవ్రతను వెల్లడించింది. అయినా కేంద్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువతపై చీమకుట్టినట్లు కూడా స్పందన కనిపించడం లేదు. 2014 ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పింది. ఈ దేశ యువత ఒకటికి రెండు సార్లు విశ్వసించారు. పదేళ్లు అయినా యువతకు అన్యాయమే జరిగింది. యేడాదికి రెండు కోట్ల కొత్త




ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసింది. ఈ లెక్కన ఇప్పటికే 18 కోట్ల ఉద్యోగాలు ఇప్పటికే రావాలి. కానీ ఖాళీగా ఉన్న కోట్లాది మంజూరైన పోస్టులను సైతం కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయలేదు. పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా కోతలు విధించింది. 2014 నాటికి 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగులు ఉంటే 2022 నాటికి ఆ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకే కట్టబెట్టడంతో ఉన్న ఉపాధి అవకాశాలు కూడా మాయం అయ్యాయి. కార్పొరేట్ రంగంలో రిజర్వేషన్లకు అవకాశం లేదు. ఉద్యోగాల కల్పనకు కూడా కార్పొరేట్ కల్చర్ వ్యతిరేకం. పరిశ్రమలు అన్నీ ఆటోమేషన్‌తో యాంత్రికంగా నడుస్తాయి. కార్మికులతో ఇతర ఉద్యోగులతో ఆ రంగానికిపెద్దగా పని ఉండదు. అందువల్ల అధిక జనాభా కలిగిన మనదేశంలో సమృద్ధిగా ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే అవకాశం ఉండదు. దానితో నిరుద్యోగిత మరింత పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలంటే విదేశీ, స్వదేశీ కంపెనీలు పెట్టుబడులు పెడితే వస్తాయి. చిన్న తరహా పరిశ్రమలు ఎన్ని పెడితే అన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అయితే వాటి కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి శూన్యం. కేంద్ర ప్రభుత్వం వద్ద ఏ విషయానికి సంబంధించిన తాజా గణాంక వివరాలు ఉండవు. మనదేశంలో విద్యావంతులు ఎంతమంది? పేదరికస్థాయి ఎలా ఉది? కొవిడ్ మరణాలు ఎన్ని? ఉపాధి అవకాశాలు ఏ రంగంలో కల్పించారు? పోషకాహారం అందని శిషువులు ఎంతమంది? మొదలైన ఏ ప్రశ్నకైనా ప్రభుత్వ పరంగా సరైన గణాంకాలు దొరకవు. ఈ వివరాలన్నీ ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, వరల్డ్ బ్యాంక్, ఐయమ్ఎఫ్, రిపోర్టులు, ఇతర అంతర్జాతీయ సంస్థల నివేదికలలో సూచీలలోనే వివరాలు తెలుసుకోవాలి. ఇప్పటికే మనదేశంలో 2011లో జరిపిన అధికారిక గణాంక వివరాలనే మనం లెక్కలోకి తీసుకోవాల్సి వస్తుంది. ఆ లెక్కలు పక్కాగా కేంద్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి వాటిని బయటపెడితే అసలు రంగు తేలిపోతుంది. మనదేశ నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టాలంటే కనీసం యేటా 80 లక్షల చొప్పున కొత్త ఉద్యోగాలు, సృష్టించాల్సిన అవసరం ఉంటుందని ప్రపంచ బ్యాంకు నివేదిక గతంలోనే వెల్లడించింది. దేశంలో ప్రతినెలా 13 లక్షల మంది ప్రభుత్వ, ప్రైవేట్‌రంగాల్లో ఉద్యోగాలకోసం నిరుద్యోగులు పోటీపడుతున్నారు. హోంగార్డులు, బస్‌కండక్టర్లు, కానిస్టేబుళ్లు, తాత్కాలిక సైనిక జవాన్లు లాంటి చిన్నపాటి ఉద్యోగాల కోసం కూడా పిజిలు, పిహెచ్‌డిలు చేసిన వారు ఒక్కో పోస్టుకు వేల సంఖ్యలో పోటీపడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలను భర్తీచేయాలని,ఉపాధి హామీ చట్టానికి నిధులు అధికంగా కేటాయించాలని దేశ,విదేశీ ఆర్థిక రంగనిపుణులు సూచించినా కేంద్ర ప్రభుత్వం లక్ష్య పెట్టదు. కానీ అలా చేయదు. అచ్చేదిన్, ఉద్దీపనలు, ఆత్మనిర్భరతా అంటూ కొత్త పదాలు, ఆకర్షణీయమైన నినాదాలు, ప్రకటనలతో ఊదరగొడుతుంది. కోట్ల రూపాయల నిధులను మాత్రం కోట్లకు పడగలెత్తిన పారిశ్రామిక వేత్తలకుకుమ్మరిస్తుంది.వారికి ప్రభుత్వరంగ బ్యాంకులు దాసోహం అనాలి. వారి రుణాల ఎగవేతలపై ప్రభుత్వపరంగా చర్యలుండవు. ఎగవేతదారులు ఆస్తులను జప్తు చేయరు. పైగా వారి రుణాలను తిరిగిరాని ఖాతాలో చేర్చి, వడ్డీతోసహా లక్షలాది కోట్ల రుణమాఫీ చేస్తారు.ఆ రుణభారం సామాన్య ప్రజలేభరించాలి. తిరిగి ఎగవేతదారునికి బ్యాంకులు రుణాలుఇచ్చి తీరాలని ఆదేశాలు జారీ చేస్తుంది. కొద్దిపాటి రుణాలను రైతులకు మాఫీ చేసే మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు దుబారా చేస్తున్నారని ఆరోపణలు చేస్తారు. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మాత్రం దారి చూపరు. వాటికి కేటాయించిన నిధుల్లో సగమిచ్చినా ఈపాటికి ఎంతోమందికి ఉపాధిదొరికి మనదేశ ఆర్థికవ్యవస్థ బాగుపడేది. మనదేశ ద్రవ్యోల్బణాన్ని ఉంచడానికి ధరలు పెరగకుండా చేయడానికి ఆర్‌బిఐలో పనిచేసని మాజీ గవర్నర్లు, ఆర్థిక నిపుణులు, సలహాలు, సూచనలు కేంద్ర ప్రభుత్వం తీసుకోదు. ఏవేవో కాకిలెక్కలు, కుంటిసాకులు మాత్రం చెపుతుంది. ●

# భారంగా పరిణమించిన 'ట్రూఅప్' ఛార్జీలు!

బి.మధుపాళి

మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి. అసలే కరోనా మొదలైనప్పటి నుంచి అత్యధిక శాతం ప్రజలు ఆదాయాన్ని కోల్పోయి నానాయతన పడుతున్నారు. దీనికితోడు తాజాగా కేంద్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేర సర్వీస్‌కు రూ. 500 మేర కరెంటు బిల్లుల వసూలుకు శ్రీకారంచుట్టడంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజానీకం దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారు. ఒక విధంగా చెప్పాలంటే వారి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది అనే మాట సత్యదూరం కాదు. ఈ ట్రూ అప్ ఛార్జీల మోత వడ్డన దాదాపు మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియచేయడంతో వారు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు అనే మాట కాదనలేని వాస్తవం. ఇక విద్యుత్‌ను ఎక్కువగా వాడని గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇప్పుడు ఈ ట్రూ ఆప్ చార్జీలా పుణ్యమా అని కరెంటు బిల్లులు ఆకాశాన్ని అంటడడంతో ఈ దారుణ పరిస్థితిని చూసి వారు కక్కలేక మింగలేక లోలోన దిగాలు పడుతున్నారు అనే మాట కఠోర వాస్తవం. ఇప్పటికే కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల దాకా దాదాపు అన్ని ధరలు చుక్కలను అంటి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా తయారయింది.దానికి తోడు అగ్గికి వాయువు తోడైనట్లు ఈ ట్రూ అప్ ఛార్జీల దండన వారిని మరింత కృంగుబాటుకు గురి చేస్తున్నది అనడంలో సందేహం లేదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పేద, సామాన్య ప్రజలకు కొంతలో కొంత ఊరటను ఇస్తున్నప్పటికీ ఈ పన్నుల వడ్డన మాత్రం వీరి ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా వారు పన్నుల మోతను ప్రజలపై వేయడమే పనిగా



పెట్టుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు చేయని నేరానికి శిక్ష అనుభవించినట్లుగా వారు విద్యుత్‌ను అధికంగా వాడుకున్నా కూడా వారి నుంచి ఈ కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి మరీ వసూలు చేస్తుండటంతో చేసేదేమీ లేక వారంతా తమ తలలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. ఏదిఏమైనా కేంద్ర సర్కారు అమలు చేస్తున్న ఈ పన్నుల మోత వ్యవహారంతో పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలు ముందునొయ్యి వెనుక గొయ్యిలా తయారై ఏ మాత్రం సంతృప్తికరంగా ముందుకు సాగడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర పాలకులు ఈ పన్నుల పేరుతో పేద,మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమాలకు స్వస్తిపలికి వారికి పన్నుల బాదుడు అనే నరక కూపంనుంచి వీలైనంత త్వరగా బయటపడేసే బాధ్యత ముమ్మాటికీ ఈ కేంద్రసర్కారు పెద్దలదే.లేకపోతే ఈ పేద,మధ్యతరగతి వర్గాల నుంచి రానున్న కాలంలో ఈ కేంద్ర సర్కారు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనే ప్రమాదం సైతం పొంచి ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ కేంద్ర సర్కారుకు ముందున్నది ముసళ్ల పండుగ అన్న రీతిన వారు తమ మొండి వైఖరిని మార్చుకోకుండా అయినా దానికి కానీ దానికి ఇలా బలవంతపు పన్నులను పేద, మధ్యతరగతి వర్గాల నుంచి ఇష్టానుసారంగా వసూలు చేస్తూపోతే మాత్రం ఈ కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ రానున్న కాలంలో అగమ్యగోచరంగా తయారై చివరకు వారి పునాదులు సైతం కదిలే పరిస్థితి ఉత్పన్నం కావొచ్చు.తస్మాత్ జాగ్రత్త! ఎందుకంటే ఒక ప్రభుత్వాన్ని కూల్చాలన్నా, నిలబెట్టాలన్నా ఈ ప్రభుత్వాన్ని ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజల చేతుల్లోనే ఉంటుంది. అనే బహిరంగ వాస్తవాన్ని ఈ కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు. పేద, మధ్యతరగతి జీవితాలు ఎలాంటి కష్టనష్టాలకు గురికాకుండా చాలా ఆరోగ్యకరంగా సౌకర్యవంతంగా మరోపది కాలాలపాటు దిగ్విజయంగా సాగిపోవాలి. ●

# విషవాయువులతో ప్రాణాంతకమవుతున్న మొక్కలు



డాక్టర్ నీలం సంపత్

భూమిపై ముప్పైమూడు శాతం అడవులుంటే అవి తగు వర్షపాతంతో భూమండలానికి అవసరమైన జల సంపదను సృష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వెన్నుదన్నుగా ఉంటాయని అనాదిగా శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నాయి. అడవిలో భాగమైన అనేక రకాలైన సాంప్రదాయ మొక్కలు మానవాళి తన జీవన యానంలో భాగంగా సృష్టిస్తున్న అనేక రకాలైన జల,వాయు, కాలుష్యాలను తమ ఆహారంగా స్వీరిస్తూ మనవాళి ఆరోగ్యకరమైన జీవనాన్ని సమకూర్చడానికి అవసరమైన ప్రాణవాయువును వరంగా ప్రసాదించడం ద్వారా ప్రకృతిని దేవతగా మార్చి మనిషికి ప్రకృతికి మధ్య విడదీయలేని సంబంధాన్ని సృష్టించిన వైనం బహిరంగ రహస్యమే. ఈనేపథ్యంలో మనుషులు అడవులను తమ అవసరాలను తీర్చుకోవడానికి కాకుండా వారిలోని అత్యాశను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అవి విధ్వంసం పాలవుతుండడం దానికి తోడు మనుషులు భోగలాలసతతో కూడిన జీవనాన్ని గడపడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సృష్టించిబడుతున్న అనేక రకాల వాహనాలు, ఎ.సి.లు రిఫ్రిజియేటర్ల వాడకం ఫలితంగా క్లోరోఫ్లోరో విషవాయువులు ఉత్పత్తవడం, తద్వారా సూర్యుడి అణుధార్మిక కిరణాల బారి నుండి రక్షించే బాధ్యతను నిర్వర్తించే ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగిపోవడం జరుగుతోంది. అన్ని రకాల కాలుష్యాలను హరించే శక్తి కలిగిన అడవులు అంతరిస్తున్న కారణంగా పర్యావరణం విధ్వంసం పాలవుతోంది. ఐక్యరాజ్యసమితి గోల్డెన్ గోల్స్ రూపంలో రెండువేల ముప్పై వరకు అనివార్యంగా అన్ని ప్రపంచ దేశాలు నెరవేర్చాల్సిన లక్ష్యాలలో పర్యావరణ పరిరక్షణను చేర్చడం ద్వారా సుస్థిరతతో కూడిన మానవాభివృద్ధి తమ లక్ష్యంగా ప్రకటించిన వైనం బహిరంగ రహస్యమే. అందులో భాగంగా మన దేశం సైతం అటవీ రక్షణ, అభివృద్ధికివసరమైన సమగ్ర చర్యలను తీసుకోవడానికి అవసరమైన అటవీ విధానాన్ని రూపొందించడం ద్వారా సామాజిక అడవుల పెంపకం, ఉమ్మడి అటవీ విధానం, వన సంరక్షణ సమితుల ఏర్పాటు ద్వారా అడవుల పునరుద్ధరణ, అడవుల పెంపకంతో దేశంలో అటవీ విస్తీర్ణతను పెంచడానికి తగు చర్యలను తీసుకోవడానికి ప్రయత్నించడం గమనార్హం. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆనాడు రాష్ట్రంలో భూమిపై ఇరవై నాలుగు శాతంగా ఉన్న అడవిని ముప్పైమూడు శాతంగా మార్చడం కోసంఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం రూపంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమే. అందులో భాగంగానే క్లోనోకార్పస్‌గా పిలవబడే కోన్ అనగా శంకురూపంలోనున్న ఈ దెయ్యపు మొక్క మధ్య ప్రాచ్యదేశాలైన దుబాయి, కువైట్, ఇరాన్‌ల నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని చెప్పక తప్పదు. లోతుగా చొచ్చుకుపోయే విస్తృతితో తక్కువ నీటితో



అత్యంత తక్కువ కాలంలోనే ఏపుగా ఎదిగి చూపరులను మైమరిపించే అందంతో ఎంతో గుబురుగా పచ్చగా నిటారుగా పెరిగే ఈ మొక్కలు నేడు పట్టణీకరణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలోని అన్ని ప్రముఖ పట్టణాలు, విశాలమైన ఆవరణలతో కూడిన విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ప్రముఖంగా దర్శనమిస్తున్నాయి. ఓవైపు ఐక్యరాజ్యసమితి నిర్దేశాలు మరోవైపు ప్రపంచ బ్యాంకు నిధులతో దేశంలో పెద్దఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. రహదారులకిరువైపున మాత్రమే కాదు సదరు రహదారులను విభజించే డివైడర్లపై సైతం ఈ అందమైన పచ్చనైన మొక్కలను నాటడం ద్వారా రాష్ట్రంలో పట్టణాలకన్నిటికీ అదనపు అందాలను సమకూర్చడంతోపాటు భూమిపై అటవీ విస్తీర్ణతను పెంచవచ్చనే పాలకుల ఆలోచన ఫలితంగా రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ లాంటి అన్ని పట్టణాలలో లక్షల సంఖ్యలో ఈ ఏడాకుల చెట్ల మొక్కలు నాటబడిన వైనం మనకు తెలిసిందే. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని నర్సరీలలో ఈ మొక్కల పెంపకం అనివార్యంగా మారింది. వేలంవెర్రిగా ఈ మొక్కలు పట్టణాల నుండి పల్లె ప్రకృతివనాల ఏర్పాటులో భాగంగా గ్రామ పంచాయతీల వరకు విస్తరించడం కొసమెరుపు.మొక్కల సహజ లక్షణం కార్బన్‌డై యాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నత్రజని లాంటి అన్ని రకాల విషవాయువులను జీర్ణించుకొని మానవాళికి జీవించడానికి అవసరమైన ఆక్సిజన్‌ను కానుకగా ప్రసాదించడంతోపాటు పూలు, పండ్లతోపాటు రకరకాల ఫలసహాయంతో మానవాళి ఆహారపు అవసరాలను తీర్చడమే కాకుండా పశుసంపద ఆకలిని తీర్చడానికి సైతం ఉపయోగపడడం. కానీ ఈ కోనా కార్బన్ మొక్కలు ఏ రకమైన ఫల సహాయాన్ని అందించకుండా కనీసం జంతువులకు మేతగా కూడా పనికిరాకుండా ఉండడంతోపాటు పుష్పించేకాలంలో సృష్టించబడుతున్న పుప్పొడి రేణువులతో అత్యంత దుర్గంధ పూరితమైన వాసనను వెదజల్లుతూ వాటి పరిసరాలలో అనివార్యంగా తిరుగాడే వాహనదారులను, కాలినడకన సంచరించే పాదచారులను, మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల్లో పనిచేసే సానిటరీ, ఉద్యానవన సిబ్బందిని ట్రాఫిక్ పోలీసులను అస్తమా, బ్రాంకైటిస్ లాంటి అనేక శ్వాసకోశ వ్యాధుల బారినపడేటట్లు చేయడంతోపాటు వారి కిడ్నీలపై సైతం దుష్ప్రభావాన్ని కలిగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ విషపు మొక్కల బారిన పడి అనారోగ్యం పాలవుతున్న చైతన్యవంతులైన ప్రజల ఆందోళనల నేపథ్యంలో కోనోకార్పస్ మొక్కలు వెదజల్లుతున్న విషవాయువులపై అధ్యయనం చేసి వృక్షశాస్త్రవేత్తలు సదరు మొక్కలునిజంగానే విషవాయువులను సృష్టిస్తున్నాయని ధృవీకరించడం జరిగింది. మరోవైపు ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులైన డాక్టర్లు సైతం సదరు మొక్కలు పుష్పించే పుప్పొడి రేణువులు ఊపిరితిత్తులను పాడు చేస్తున్న నేపథ్యంలో యేటా అక్టోబర్‌నుండి జనవరి మాసం వరకు మొగ్గలుగా ఉన్నప్పుడే వాటిని పూనింగ్ చేయడం ద్వారా కొంత మేరకు సదరు మొక్కలు సృష్టించే దుష్ప్ర భావం నుండి ప్రజలను కాపాడవచ్చని తెలియచేశారు. మరోవైపు తీరప్రాంతాలలో నాటడానికిఅనువైన ఈజాతి మొక్కలు అత్యంత లోతుగాతమ వేర్లను విస్తరించే స్వభావాన్ని కలిగిన కారణంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పైపులైన్ల,డ్రైనేజ్, భూమిలోపల నుండి వేసిన కేబుల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ మొక్కలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రభుత్వానిదే.●

12-10Pg5exHMNWJQEC:Layout 1 1/1/02 9:51 AM Page 1



# కాంగ్రెస్ సమావేశంలో క్యాండీక్రష్ ఆడిన సిఎం ఫోటో షేర్ చేసి, బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, అక్టోబరు 11:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. కీలక సమావేశంలో ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తన ఫోన్‌లో క్యాండీక్రష్ ఆడుతున్న ఫోటోను షేర్ చేసిన బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది.



దీనికి బఘేల్ కూడా అంతే ఘాటుగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే.. రాయ్‌పూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి బఘేల్ తన ఫోన్‌లో గేమ్ ఆడుతూ కనిపించిన ఓ ఫోటోను బిజెపి తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి సమావేశంలో బఘేల్ గేమ్ ఆడుతూ కనిపించడంతో బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. 'ఎంత ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవదని సిఎం భూపేశ్ బఘేల్‌కు తెలుసు. అందుకే ఆయన రిలాక్స్ అవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం జరిగిన ఈ సమావేశంపై దృష్టిపెట్టే బదులు, క్యాండీక్రష్ ఆడుకోవడమే మేలని ఆయన భావించి ఉంటారు' అని బిజెపి ఎద్దేవా చేసింది. దీంతో ఈ ఫోటో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే బిజెపి విమర్శలకు సిఎం బఘేల్ స్పందించారు.' అంతకుముందు నేను బైక్ నడిపినప్పుడు, ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ ఆటలను ఆడితే బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు సమావేశానికి ముందు నేను క్యాండీక్రషఫ్ ఆడిన ఫోటోను షేర్ చేస్తూ విమర్శలు చేసింది. నిజం చెప్పాలంటే నా ఉనికే వారికి నచ్చట్లేదు. కానీ ఎవరు ఉండాలో? ఎవరు ఉండకూడదో నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే. నేను సంప్రదాయ ఆటలు ఆడుతూ క్యాండీక్రష్ కూడా నా ఫేవరెట్ గేమ్. ఇప్పటివరకు అన్ని లెవల్స్ దాటేశాను. ఇక ముందు కూడా ఇదే కొనసాగిస్తా. ఇక వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఛత్తీస్‌గఢ్ మొత్తానికీ తెలుసు' అని సిఎం బిజెపిని దుయ్యబట్టారు.

# రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్పు : ఇసి కీలక నిర్ణయం

**జైపూర్, అక్టోబర్11:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీలో మార్పు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు చేసింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్25కి మారుస్తూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు అక్టోబర్9న కేంద్ర ఎన్నికల సంఘం (ఇ.సి) ఎలక్షన్ షెడ్యూల్‌ను ప్రకారం రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్23న (గురువారం) జరగాల్సి ఉంది. ఇదే రోజు అక్కడ దేవ్ ఉథాని ఏకాదశి. దాంతో ఆ రాష్ట్రాంలో 50వేల కంటే ఎక్కువ వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాంతో మొత్తం 200 అసెంబ్లీ స్థానాలల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున వివాహాలు నిర్ణయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఈసీకి విజ్ఞప్తులు వచ్చాయి. అలాగే ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశలు ఉండొచ్చని. అందువల్ల పోలింగ్ ఏతదీ తేదీని మార్చాలంటూ మీడియా సంస్థల వేదికగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 25కి మార్పుచేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.






# వ్యవసాయ పరిశోధనా సంస్థకు స్వామినాథన్ పేరు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్11:** సెప్టెంబర్ 28న ఎం.ఎస్. స్వామినాథన్ చెన్నైలో కన్నుమూశారు. ఆయన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌కు మరింత గౌరవం కల్పించేలా తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీలో సీఎం ఎంకే స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తంజావూరులోని వ్యవసాయ కళాశాల పరిశోధనా సంస్థకు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ పేరు పెడుతున్నట్టు తెలిపారు. అలాగే, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రొపగేషన్, జెనిటిక్స్ విభాగంల్లో టాపర్లుగా నిలిచిన వారిని సత్కరించేందుకు స్వామినాథన్ పేరిట అవార్డును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌ట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొంది స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1960వ దశకంలో దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కృషిని స్టాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన చేసి పనిని ప్రశంసించారు. స్వామినాథన్ 1969లోనే వాతావరణ మార్పుల గురించి మాట్లాడారని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

# గాజాలోని భారతీయుల కోసం ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇజ్రాయెల్ సేనలుర హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజా వైపు దూసుకుపోతోంది. దాంతో గాజాలో ఉన్న భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అత్యవసర హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరిస్థితుల దృష్ట్యా పాలస్తీనాలోని భారతీయులు ఎవరైనా సరే తమకు అత్యవసర పరిస్థితి ఎదురైతే భారతదేశ ప్రతినిధి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చు. వారికి సహాయం చేయడానికి ఈ అత్యవసర హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పాలస్తీనాలోని భారత రాయబార కార్యాలయం ట్విటర్‌లో ఒక ప్రకటనను పోస్టు చేసింది. ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి చేసిన నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రతీకార దాడిని ప్రారంభించింది. ముఖ్యంగా గాజాలో దాక్కున్న ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు యత్నిస్తోంది. యుద్ధం కారణంగా రెండు దేశాల్లో దాదాపు 3600 మంది మరణించారు. వేల మంది ప్రజలు గాయపడ్డారు. అత్యంతదారుణ స్థితిలో ఉన్న 1200 మృతదేహాలను ఇజ్రాయెల్ ఆర్మీ బృందాలు గుర్తించాయి. వాటిలో అధికశాతం ఆయుధ రహితులైన సామాన్యులవి కావడం గమనార్హం. తమ దేశంలోనూ రద్దీగా ఉండే పాలస్తీనియన్ ఎన్‌క్లేవ్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల కారణంగా 1,055 మంది మరణించినట్లు గాజా అధికారులు వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడిలో గాజాలో వెయ్యికిపైగా భవనాలు నేలమట్టమైనట్లు సమాచారం. సుమారు 23 లక్షల మంది ప్రజలకు నీరు, ఆహారం, విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలిసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే 2.6 లక్షల మంది గాజాను వీడారని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ వెల్లడించింది. ఇదిలా ఉండగా సామాన్య పౌరులు ఎన్‌క్లేవ్ నుంచి తప్పించుకోవడానికి వీలుగా మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలని యూరోపియన్ యూనియన్ పిలుపునిచ్చింది.

# మారియన్ బయోటెక్‌లో తయారీకి యుపి అనుమతి

**ఉజ్బెకిస్థాన్, అక్టోబరు 11:** ఉజ్బెకిస్థాన్‌లో 65 మంది చిన్నారుల ప్రాణాలు పోవడానికి కారణమైన భారత ఫార్మా కంపెనీ మారియన్ బయోటెక్ ఉదంతం గుర్తుండే ఉంటుంది. మారియన్ తయారు చేసిన దగ్గు మందులో హానికారకాలు అధిక పరిమాణంలో ఉన్నట్లు, వీటి కారణంగానే చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉజ్బెకిస్థాన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ గతేడాది ప్రకటించడం విశేషం. ఈ పరిణామం తర్వాత మారియన్ బయోటెక్ ప్లాంట్‌లో తయారీ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ యుపి ప్రభుత్వం ఆదేశించింది. ఈ యేడాది మార్చి నుంచి మారియన్ బయోటెక్ యుపి ప్లాంట్ మూతపడి ఉంది. డైఇథిలీన్ గ్లైకాల్, ఎథిలిన్ గ్లైకాల్ ఆమోదనీయం కానా స్థాయిల్లో ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. ఈ ఇంగ్రేడియంట్స్‌ను సాధారణంగా మనుషులకు సంబంధించి ఔషధాల్లో వినియోగించరు. మారియన్ తయారు చేసిన సిరప్‌లో కల్తీ ఉన్నట్లు భారత ప్రభుత్వం లేబరేటరీ పరీక్షల్లోనూ తేలినట్లు యుపి డ్రగ్ కంట్రోలర్ ఈ యేడాది మార్చిలో ప్రకటించారు. మరి ఇంతలో ఏమైందో తిరిగి అనుమతులు మంజూరు అయ్యాయి. మారియన్ తయారు చేసే ఇతర ఔషధాల్లో నాణ్యత లేదంటూ ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని, దీంతో మారియన్‌అప్పీల్‌ను పాక్షికంగా ఆమోదిస్తున్నట్లు డ్రగ్‌కంట్రోలర్ తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 26 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,020మంది కోలుకోగా 337 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,737కి చేరగా,80,23,080మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,350కి చేరింది. అందులో 68,35,277మంది కోలుకున్నారు. 72, 043మంది మరణించారు.



# ఇజ్రాయెల్ కఠిన నిర్ణయం 'నాక్ ఆన్ ది రూఫ్' విధానానికి మంగళం

జెరూసెలం, అక్టోబరు11: హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో అన్ని రెడ్‌లైన్స్ దాటేశారు. ఫలితంగా ఇప్పుడు ఇజ్రాయెల్ కూడాఎటువంటి దయాదాక్షిణ్యాలు దాడులు చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలోనే ఇన్నేళ్లు పాటించిన నాక్ ఆన్‌ది రూఫ్ విధానం అమలు ఆపేసినట్లు తెలుస్తోంది. గాజా పౌరులకు ఇది ప్రాణాంతకంగా మారనుంది. హమాస్ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదనే పట్టుదలతో ఉన్న ఇజ్రాయెల్ దళాలు(ఐడీఎఫ్) కీలకమైన నాక్ ఆన్ ది రూఫ్ విధానానికి స్వస్తి చెప్పే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే గాజాలో భారీగా రక్తపాతం తప్పదు. దాదాపు పుష్కరకాలం క్రితం తీసుకువచ్చిన ఈ ఎత్తుగడతో గాజాలో చాలామంది పౌరులు ఇజ్రాయెల్ దాడుల కంటే ముందే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారు కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ మధ్య తిరుగుతూ తలదాచుకున్న హమాస్ మూకలు సృష్టించిన నరమేధం.. గాజావాసులకు ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. 2006లో ఓ సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్‌ను హమాస్ కిడ్నాప్ చేసింది. తర్వాత ఐడీఎఫ్ బలగాలు గాజాలో ఆ సొరంగం ఉన్న ఇంటిపై దాడిచేసి ముష్కరులను హతమార్చాయి. ఆ తర్వాత సొరంగాన్ని పూడ్చివేశాయి. వెంటనే హమాస్ కస్సం రాకెట్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించడం.దానికి జవాబుగా ఐడీఎఫ్ వైమానికి దాడులను చేయడం జరిగిపోయాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు శాంతికోసం ఈజిప్ట్‌తో చర్చలు జరుపుతుండగానే.. ఐడీఎఫ్ బలగాలు హమాస్‌పై టార్గెట్ చేసుకోదగ్గ లక్ష్యాలను సేకరించడం ఇందులో హమాస్ సాయుధాలకు ఆశ్రయం ఇచ్చే కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు, కమాండ్ పోస్టులు, టన్నెల్స్‌ద్వారాలు, రాకెట్ లాంఛర్లు, ఇళ్ళు, పాఠశాలలు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు వంటివి ఉన్నాయి. ఆ తర్వాత ఆపరేషన్ క్వాస్ట్ లీడ్‌ను ప్రారంభించాయి. భారీ సంఖ్యలో ఫైటర్‌జెట్‌లు, హెలికాప్టర్ గన్‌షిప్‌లు విరుచుకు పడ్డాయి 170 లక్ష్యాలను భస్మీపటలం చేశాయి. కానీ ఈ దాడిలో 200 మంది గాజా వాసులు మరణించారు. దీంతో ఐరాస నిజనిర్ధారణ కమిటీ ఇజ్రాయెల్ యుద్ధనేరాలకు పాల్పడిందని ఆరోపించింది.కానీ ఈ ఆపరేషన్ సమయానికి ఇజ్రాయెల్ అంతర్గత సెక్యూరిటీ సంస్థ షిన్‌బెట్, ఐడీఎఫ్ కలిసి దాడులకు ముందు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించాయి.ఇందుకోసం గాజాలోని భవన యజమానుల ఫోన్ నంబర్లను అతి కష్టం మీద ఐడీఎఫ్ సంపాదించింది. టార్గెట్ భవనానికి చెందిన యజమానులకు ముందు ఫోన్ చేసి చెప్పాని నిర్ణయించుకున్నాయి. ఈ జాబితాను రెండుగా విభజించారు. ఉగ్రవాదులు,వారి సానుభూతిపరులు మాత్రమేనక్కిన టార్గెట్లపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా దాడి చేయడం ఒకటికాగా, ఉగ్రవాదులు ఆయుధాలు దాచిన ఇళ్లు, భవనాలు,షాపులు, వైద్యశాలలు వంటి వాటికి ముందే ఫోన్‌చేసి మరో ఐదు నిమిషాల్లో బాంబింగ్ జరుగుతుందని తక్షణమే వెళ్లిపోవాలని ఆరబిక్ భాషలో హెచ్చరించడం మరొకటి ప్రజలు పారిపోయారని గుర్తించాకే బాంబులు జారవిడిచేవారు, ఈ బాంబులు జారవిడిచేందుకు ప్రత్యేక నిబంధలను ఐడీఎఫ్ పాటించింది. ఈ విధానం సామాన్య పౌరుల మరణాలను గణనీయంగా తగ్గించింది. కొన్నాళ్ల తర్వాత ఈ విధానాన్ని హమాస్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజలు టార్గెట్ ఇళ్ల నుంచి పారిపోతే ఇజ్రాయెల్ వాటిని పేల్చేస్తుందని.. అదే పారిపోకుండా అక్కడే ఉంటే పేల్చదని గాజాలోని ఉగ్రవాలు భావించారు.ఓ ఆపరేషన్ సమయంలో ఇంటిని ఖాళీ చేయడానికి భవన యజమాని నిరాకరించాడు. పైగా డ్రోన్‌కు అసభ్య సంకేతాలు చూపించాడు. దీంతో నాడు ఆ ఇంటిపై దాడిని ఇజ్రాయెల్ ఆపేసింది. ఆ తర్వాత ఐడీఎఫ్ వ్యూహకర్తలు వార్నింగ్ షాట్స్ పద్ధతిని రూపొందించారు. ప్రజలకు హాని జరగకుండా ఆ రక్షిత భవనాన్ని ఖాళీ చేయించేందకు ప్రత్యేక తూటాలు కాల్చేవారు. అక్కడి నుంచి ప్రజలు పారిపోయాక భవంపై దాడిచేసేవారు. దాడుల గోప్యత దెబ్బతిన్నా ఇజ్రాయెల్ దీనిని పాటించింది.తాజాగా ఐడీఎఫ్ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ.. మిలటరీ, పౌర లక్ష్యాలను విభజించడం చాలా కష్టంగా మారిందన్నారు. హమాస్ దాడి తర్వాత ఐడీఎఫ్‌నాక్ ఆన్ దిరూఫ్ విధానానికి స్వస్తి చెప్పిందనే వార్తలొచ్చాయి. దాడికి ముందు తమకు మెచ్చరికల అందలేదని గాజా పౌరులు చెబుతునా్రు. వీటిపై రిచర్డ్ హెక్టె స్పందిస్తూ ..' హమాస్ కూడా నాక్ ఆన్ దిరూఫ్ పాటించలేదు కదా. వారు వచ్చి మా అంబులెన్స్‌పై గ్రనేడ్‌లు విసిరేటప్పుడు ముందస్తుగా చెప్పలేదే. ఇది యుద్ధం.. దీని ప్రమాణాలు భినసంనగా ఉంటాయి' అని పేర్కొన్నారు. దీంతో ఈ సారి గాజాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంతర్జాతీయ పరిశీలకు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల హమాస్ నాయకులు ముందస్తు హెచ్చరికలుతో దాడులు చేయాలంటూ ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేయడం వెనుక కారణం ఇదే.

# 'పిండం గుండె చప్పుడు ఆపాలని' ఏ కోర్టు చెబుతుంది: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు11:** ఢిల్లీలోని ఓ గర్భవిచ్ఛిత్తి కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 26 వారాల గర్భస్థశిశువు బతికే అవకాశాలు బలంగా ఉన్నాయంటూ వైద్యబృందం ఇచ్చిన తాజా నివేదికపై సుప్రీం కోర్టు స్పందించింది. పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెబుతుందని ప్రశ్నించింది. గతంలో గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వగా.. తాజాగా గర్భస్థ శిశువు బతికే అవకాశాలు వైద్యులు చెప్పడంతో సుప్రీం కోర్టు ఇలా వ్యాఖ్యానించింది. తన గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ ఇద్దరు పిల్లలున్న ఓ వివాహిత ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాను కుంగుబాటులో బాధప డుతున్నానని, మూడో చిన్నారిని పెంచేందుకు ఆర్థికంగా, మానసికంగా సిద్ధంగా లేనని పేర్కొన్నారు. వీటిని పరిగణలో తీసుకొని సుప్రీమ్ కోర్టు ఎయిమ్స్ వైద్యుల నివేదిక మేరకు అక్టోబర్ 9న అనుమతిచ్చింది. అయితే అప్పటికే 25 వారాలు దాటటంతో కేంద్రం సుప్రీ కోర్టును ఆశ్రయించిన క్రమంలో ఆ మహిళను పరిశీలించన వైద్యబృందం పిండం బతికి ఉండే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయంటూ తాజా నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం తాత్కాలికంగా వాయిదా వేయాలని అక్టోబర్10న ఎయిమ్స్ వైద్యులను ఆదేశించింది. ఈ కేసును జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఈబీవీ నాగరత్నంలతో కూడిన సుప్రీం ధర్మాసనానికి సిఫార్సు చేయగా, బుధవారం విచారణ చేపట్టింది. గర్భవిచ్ఛిత్తివల్ల మహిళలకు ఎటువంటి సమస్య ఉండదని వైద్య తొలుత ఇచ్చిన నివేదికను సుప్రీం ధర్మాసనం ప్రస్తావించింది. వైద్యులు ఇచ్చిన తాజా నివేదికపై అసహనం వ్యక్తం చేసింది. గర్భస్థ శిశువు బతికుండే అవశాలు ఉంటాయని అప్పుడే ఎందుకు చెప్పలేకపోయారు? అని ప్రభుత్వం తరఫు హాజరైన సొలిసిటర్ జరరల్ ఐశ్వర్య భాటీని ప్రశ్నించింది. జీవం ఉన్నగర్భస్థ శిశువు గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెప్తుంది. ఏ కోర్టు చేస్తుంది? నా విషయానికొస్తే నేనలా చేయను అని జస్టిస్ కోహ్లీ అభిప్రాయ పడ్డారు. తదుపరి ఆ మహిళా ఆమె భర్త తో మాట్లాడి తుది నిర్ణయాన్ని చెప్పాలని ఆ మహిళకు సూచించారు. అయినా ఆ మహిళ గర్భాన్ని కొనసాగించ దానికి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై ద్విసభ్య ధర్మాసనంలోనూ ఏకాభిప్రాయం రాలేదు చివరకు ఈ కేసు విస్తృత ధర్మాసనానికి సిఫార్సు చేయాలని సీజేఐకి సూచింది. సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించడం పట్ల జస్టిస్ నాగరత్న దర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒక దర్మాసనం నిర్ణయం తీసుకునేటప్పుడు ఎటువంటి విజ్ఞప్తి లేకుండా త్రిసభ్య ధర్మాసనంకు ఎలా అప్పీలు చేస్తారని ప్రశ్నించింది. కేంద్రప్రభుత్వమే ఇలా చేస్తే ప్రైవేటు పార్టీలు కూడా ఇదే అనుసరిస్తాయని కేంద్ర ప్రభత్వంపై వ్యాఖ్యానించింది. దేశంలో చట్టపరంగా సురక్షితంగా, 20 నుంచి 24 వారాల్లోపు గర్భస్రావం చేయించుకునే హక్కు ఉందని స్పష్టర్త చేసింది.





# భారత్, కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్, కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ అమెరికాలో రహస్యంగా సమావేశమైనట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో కొన్ని రోజుల కిందట వారిద్దరూ భేటీ అయ్యి సంక్షోభాన్ని నివారించడంపై చర్చించినట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. అయితే కెనడా లేదా భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని ధృవీకరించలేదు. కాగా, ఖలిస్తానీ ఉగ్రవాది హార్దీప్‌సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయంఉందని కెనడా ఆరోపించింది. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంట్‌లో అన్నారు. అలాగే భారత్ సీనియర్ దౌత్యాధికారిని కెనడా నుంచి పంపించేశారు. ఈ ఆరోపణలను భారత్‌ఖండించింది. ప్రతిగా కెనడా దౌత్యాధికారిని భారత్ నుంచి బహిష్కరించింది. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత దెబ్బతినడంతో కెనడా దౌత్యాధికారుల తరలింపుకు భారత్ ఇటీవల డెడ్‌లైన్ విధించింది. దీంతో సుమారు 30 మంది కెనడా దౌత్యవేత్తలను భారత్ నుంచి మలేషియా, సింగపూర్‌కు ఆ దేశం తరలించింది. ఈ పరిణామాల నేపథ్యంలో దౌత్య సంబంధాల పునరుద్ధరణలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి అమెరికాలో సమావేశమైనట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసిందని బ్రిటన్ వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

# న్యూస్‌క్లిక్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వార్తా పోర్టల్‌లో న్యూస్‌క్లిక్‌ పై దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తోంది. ఈ సంస్థపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించిన సిబిఐ, న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ ఇల్లు, ఆఫీసులో బుధవారం సోదాలు చేపట్టింది. బుధవారం ఉదయం ప్రబీర్ నివాసానికి, కార్యాలయానికి చేసుకున్న సిబిఐ అధికారులు ఏకకాలంలో తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, ఇటీవల ప్రబీర్ నివాసం సహా ఆ సంస్థ కార్యాలయం, అందులో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ఇళ్లల్లో విస్తృత సోదాలు చేపట్టాయి. అనంతరం ప్రబీర్‌ను, సంస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. వీరికి కోర్టు పోలీసు కస్టడీ విధించింది. భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది.



# మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ దారుణ హత్య

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న దేశంగా గుర్తింపు పొందిన పాకిస్థాన్ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కరడుగట్టిన ఉగ్రవాది ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని హతమార్చారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్ కోట్‌లో ఈ ఘటన సంభవించింది. ఆ ఉగ్రవాది పేరు షాహిద్ లతీఫ్. భారత్ విడుదల చేసిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టుల జాబితాలో అతని పేరుంది. 2016 జనవరిలో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి మాస్టర్ మైండ్ అతనే. ఆ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు అమరవీరులయ్యారు. అయిదు మంది ఉగ్రవాదులు హతం అయ్యారు. జమ్మూకశ్మీర్‌లోనూ అనేక అసాంఘిక కార్యకలాపాల్లో అతని ప్రమేయం ఉంది. పోలీసులు, భద్రత సిబ్బంది, జవాన్లపై దాడులను పాల్పడ్డాడు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లతీఫ్‌ను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా గుర్తించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో ఓ ప్రకటన జారీ చేసింది. అవాంఛనీయ సంఘటన నిరోధక చట్టం కింద అతనిపై కేసులనూ నమోదు చేసింది ఎన్ఐఎ. అతణ్ని బంధించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు సాగించింది. డ్రగ్స్ సరఫరా కేసులో 1994లో జమ్మూలో నార్కొటిక్స్ అండ్ టెర్రరిజం నిరోధక విభాగం, లతీఫ్ పాకిస్థాన్‌లో జిహాదీ ఆర్మీలో చేరినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది అప్పట్లో. 1999లో ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానం ఐసి 814ను ఉగ్రవాదులు హైజాక్ చేసి, ఆఫ్ఘనిస్థాన్‌లోని కాంద హార్‌కు తీసుకెళ్లిన ఉదంతం తెలిసింది. విమానం, ప్రయాణి కులను విడిచిపెట్టడానికి ఉగ్రవా దులు డిమాండ్ చేసిన వారిలో షాహిద్ లతీఫ్ ఒకడు. ప్రస్తుతం సియాల్‌కోట్‌లో ఉంటో న్నాడు లతీఫ్. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని కాల్చి చంపారు. దీనిపై ప్రత్యేక కథనం వెలువడింది. షాహిద్ లతీఫ్ హత్యోదంతాన్ని స్థానిక మీడియా నిర్ధారించింది. ఎవరు చంపారనేది ఇంకా తెలియరావట్లేదని తెలిపింది. దీంతో జాతీయ దర్యాప్తు అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదానికి సంబంధించిన కేసుల్లో లతీఫ్ 1994 నవంబరులో జమ్మూకశ్మీర్‌లో అరెస్టయ్యాడు. 16యేళ్ల పాటు భారత జైల్లో శిక్ష అనుభవించిన అతడిని 2010లో వాఘా సరిహద్దు వద్ద పాకిస్థాన్‌కు అప్పగించారు. కాగా 199లో భారత విమానాన్ని హైజాక్ చేసి అఫ్ఘానిస్థాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఘటనలో లతీఫ్ నిందితుడిగా ఉన్నాడు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ వేదికగా ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాప్ కమాండర్ ఇలా దుండగుల కాల్పుల్లో మరణించడం ఈ యేడాది ఐదో ఘటన కావడం విశేషం.

# నాందేడ్ ఆసుపత్రిలో ఆగని మృత్యుఘోష.. ఎనిమిది రోజుల్లో 108 మరణాలు

**ముంబయి,అక్టోబరు11:** నాందేడ్ ఆసుపత్రిలో గత ఎనిమిది రోజుల్లో మరో 108 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆసుపత్రిలో వరుసగా రోగులుమరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మృత్యుఘోష కొనసాగుతోంది.ఇటీవల ఈ ఆసుపత్రిలో కేవలం 48 గంటల వ్యవధిలోనే 31 మంది మృతి చెందడం తీవ్ర దూమారం రేపిన విషం తెలిసిందే. ఇప్పుడు గడిచిన ఎనిమిది రోజుల్లో ఈ హాస్పిటల్‌లో మరో 108 మరణాలు సంభవించాయి. గత 24 గంట్లోనే 11 మంది రోగులు మరణించగా.. వీరిలో ఓ పసికందు కూడా ఉండటం విచారకరం. అక్టోబరు నెల ఆరంభంలో ఈ ఆసుపత్రిలో 24 గంటల్లో 24 మంది మరణించిన విషయం తెలిసిందే. వారిలో 12 మంది శిశువులున్నారు. అయితే ఔషధాల కొరత వైద్య సిబ్బంద నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రిలో రోగులు మృతిచెందుతున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వీటిని ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండిచింది. వారు అత్యంత విషయ మరిస్థితుల్లోనే తమ ఆసుపత్రికి వస్తున్నారని తెలిపింది.



వీరిలో కొందరు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఈ వరుస మరణాలపై తాజాగా ఆసుపరతి డీన్ శ్యామ్ వాకోడే మరోసారి స్పందిస్తూ ఔషధాల కొరత ఆఓపణలను తోసిపుచ్చారు.మా హాస్పిటల్‌లో ఔషధ నిల్వలు సరిపడా ఉన్నాయి. మేం మూడు నెలలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచుతా సిబ్బంది కూడా రోగులకు న్నివేళలా చికిత్స అందిస్తున్నారు. ఔషధాల కొరత కారణంగా ఏరోగీ ప్రాణాలు కోల్పోవట్లేదు. వారి ఆరోగ్యపరిస్థితి మించడంతోనే చనిపోతున్నారు. ఇక మరణించిన చిన్నారుల్లో కొంతమందికి పుట్టుకతో వచ్చిన ఆరోగ్యసమస్యలున్నాయ్ని అని తెలిపారు. నాందేడ్ ఆసుపత్రిలో నవజాత శిశువులు, రోగుల మృత్యువాత పడటం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
EXPRESSION OF INTEREST (EOI)
(Rc. No.335/2023/F7/PH/CVO, Dt.09.10.2023)
1. Name of the Work : Private Veterinary Doctors are required for conducting 50,000/- massive ABC surgeries to stray dogs in GVMC Limits at Arilova & Narava centers
2. Sources Provided from GVMC : Shelters at Arilova & Narava centers
3. Document submission starting date : 12.10.2023
4. Last submission date : 25.10.2023
5. Date of opening tenders : 25.10.2023
Sd/- Commissioner, GVMC, VSP



శనివారం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో, లక్నోలో గోడదూకి వెళ్తున్న సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్

## ఎసిబి కోర్టులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఎసిబి కోర్టులో ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది.బుధవారం ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టులో సిఐడి తరపు న్యాయ వాది వివేకానంద సుదీర్ఘ వాదనలు వినిపించారు. ఈకేసుకు సంబంధించిన వివరాలు, ఎందరిని అరెస్ట్ చేసారనే విషయాలను ఎసిబి కోర్టు న్యాయ మూర్తికి అందజేశారు. చంద్రబాబును కోర్టుకు తీసు కుని రావాలని వాదించారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు కోర్టు తెలియవలసి వుందన్నారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు ప్రతివాదనలు సిద్ధమయ్యారు. కాలేడిలా పిటిషన్‌పై తమ వాద నలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టును అభ్యర్ధించారు. ఈ క్రమంలో పిటి వారెంటుపై వాదనలు కొనసాగించేందుకు ఎసిబి కోర్టు సమ్మతించింది. తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు వాయిదా వేసింది.వాదనల అనం తరం ఎసిబి కోర్టు తన నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది. ఇక హైకోర్టు ఆదేశాలతో ఇన్నర్‌రింగ్‌రోడ్డు స్కామ్ కేసులో పీటీ వారెంట్‌పై ఎసిబి కోర్టు వాయిదా వేసింది.ఈ క్రమంలో చంద్ర బాబు తరపు న్యాయవాదులు రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను ఎసిబి కోర్టులో దాఖలు చేసారు.కోర్టు ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# అందీ అందని జీతాలు, పెన్షన్లు!

≫ కోవాలన్నారు. 13 లక్షల పైబులకు ఉద్యోగుల్లో నీరిక్షణ నిండినవారు కేవలం లక్షన్నర మందేనని, జగన్ గ్రహించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని పక్కనపెట్టి, ఎన్నికలకు వెళ్తే తనకు తిరుగుండని జగన్ అనుకోవటం మూర్ఖ త్వమే అవుతుందన్నారు. మాజీ సిఎం అరెస్టు విషయం తనకు తెలియదని చెప్పేస్తాంతో జగన్ ఉన్నారంటే ఆయన సిఎంస్థానంలో కొనసాగటానికి ముమ్మాటికీ అనర్హుడే అని అనానరు. ప్రధాన ప్రతిపక్ష నేత అరెస్టు విషయం తనకు తెలియదని చెబుతూ, వెకిలినవ్వులు నవ్వుతూ, ఖూనీకోరు లను, దోపిడీదారులను సిఎం పెంచిపోషిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా 3 నెలలే సమయం ఉందన్నారు. 2024 ఫిబ్రవరిలో ఎన్నికలకు వెళ్తా నంటున్నారని, అదే నిజమైతే, ఉద్యోగులకు ఇవ్వా ల్సిన బకాయిలు ఎపుడు చెల్లిస్తారో, సిపిఎస్ వ్యవ హారాన్ని ఎలా పరిష్కరిస్తారో సమాధానం చెప్పాల న్నారు. పాలన ముగింపు దశలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో నున్న పెట్టుకుంటే , జగనరెడ్డికే జరిగే నష్టం ఊహకు అందదు అని అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబాలు అగ్నిపర్వతంలోని లావాలా ఈ ప్రభుత్వాన్ని , సిఎంను కచ్చితంగా దహిస్తారని అన్నారు.

## 'సుప్రీం'లో వాయిదా

≫ కేసులో తాము నేరాభియోగం చేస్తున్న చంద్రబాబుపై సిబిఐ విచారణ జరిగితేనే వాస్తవాలు వెల్లడి చూస్తాయని ఆళ్ల న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు.ఇరుపక్షాల వాదనల అనంతరంఈ కేసును తరువాతనే విచారిస్తామని, విచారణ తేది తరువాత వెల్లడిస్తాని సుప్రీం కోర్టు తెలిపింది.

# ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు దర్యాప్తు అధికారి మార్పు వెనుక రాజకీయ కుట్ర

### టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో తప్పుడు మార్గాల్లో చంద్రబాబునే, మరోకసారి ఇరికించాలన్న దురు ద్దేశంతోనే జగన్ సర్కార్ దర్యాప్తు అధికారిని మార్చినట్టు స్పష్టమవుతోందని మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి గుంటూరు జిల్లా టిడిపి సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర వ్యాఖ్యానించారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ చెప్పటం, ఆయన లోని నటనాకౌశలానికి మచ్చుతునక అని అన్నారు. జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసమే అని నరేంద్ర దుయ్యబట్టారు. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. శాంతిభద్రతల వ్యవహారాలు, వాటిని పర్యవేక్షించే విభాగాలు, విచారణ సంస్థలు అన్నీ సిఎం ఆధీనంలోనే ఉంటాయని అందరికీ తెలుసు అని అనానరు. టిడిపి ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపే సంస్థలు, అధికారులు అందరూ సిఎం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ప్రజలకుబాగా తెలుసు అని అన్నారు. సిఎం, ప్రభుత్వం మోపే అన్ని అభియోగాలు, అభాండా లకు టిడిపి ఎప్పటికపుడు వాస్తవాలను అన్ని రూపాల్లో ఇప్పటికే ప్రజల ముందు ఉంచింద న్నారు. అవేవీ ఈ సిఎంకి, ప్రభుత్వానికి కన్పించవు అని అన్నారు. కేవలం చంద్రబాబు జైలులో ఉండాలి. తాము ఆనందించాలన్నదే వారి లక్ష్యం అన్నారు. చంద్ర బాబు అరెస్టైతే ఆయన జైల్లో ఉండటంపై మంత్రులు అంబటి, అమర్నాథ్, మరి కొందరు వ్యాఖ్యలు వారి అహంకారానికి అజ్ఞానానికి నిదర్శ నమని అన్నారు. నోరుందని ఇష్టమొచ్చినట్టు మాట్లాడే మంత్రులకు ప్రజలేతగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు.. చంద్రబాబునాయుడు భద్రత, జైలులోని పరిస్థితులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయటం మంత్రులకు హాస్యంగా కన్పిస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రాజకీయ కుట్రలు, వాటిలోపావులుగా మారిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపించి, తప్పుచేసినవారిని కఠినంగా శిక్షిస్తుందని అన్నారు.

## చిన్నారుల పోషకాహారంలోనూ సిఎం కక్కుర్తి

### టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**అమరావతి, అక్టోబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ పాఠశాల్లోని చిన్నారులకు అందించే పోషకాహారం విషయంలోకూడా జగన్‌రెడ్డి కక్కుర్తికి పాల్పడుతున్నారని టిడిపి అంగన్‌వాడీ, డ్వాక్రా సాధి కర విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆరోపించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు.. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని వైఎస్సార్ పురుగుల పోషణగా మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. రాష్ట్రంలో ఉన్న 55 వేలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు 25 లక్షలమంది ఉంటే,, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వమే నాణ్యమైన ఆరోగ్యకరమైన పౌష్టికా హారం అందించాలని అన్నారు. కానీ వాస్తవంలో జరిగేది అందుకు పూర్తిభిన్నంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఖర్జూరాలో పాము కుబుసాలు బయట పడటం ఈ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శన మని అన్నారు. మంత్రి ఉషశ్రీ చరణ్ తక్షణమే ఖర్జూర ప్యాకెట్లలో పాముకుబుసాలు వచ్చిన ఘట నపై శాఖాపరమైన విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## బాబే సూత్రధారి

≫ఒక్క ఆధారం చూపించలేకపోయారన్నారు. రూ.3,300 ప్రాజెక్టు అని క్యాబినేట్ ఆమోదం పొంది జీవోలతో మొత్తం మార్చేశారన్నారు. అసలు రూ.3వేల కోట్లు ప్రాజెక్టు వస్తే రూల్స్ ప్రకారం ఎందుకు వ్యవహరించలేదన్నారు.ఫైనాన్స్ విభాగం కుడా ఇందులో తప్పులు ఉన్నాయని చెప్పినా వినిపించుకోలేదన్నారు.ఈ ప్రాజెక్టు మొత్తం కుట్రపూరితంగా జరిగిందనేందుకు అనేక సాక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కేసులో అన్ని విధాలుగా చంద్రబాబు నిందితుడని న్నారు.ఆయన సచ్చీలుడని, తప్పుడు కేసులో నిందితుడిగా చేర్చారంటూ తెలుగుదేశం నాయ కులు ప్రయత్నిస్తున్నారన్నారు. వారు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.



బుధవారం సిఎం జగన్‌ను కలుసుకున్న టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్

# సిఎం జగన్‌తో నైనా జైశ్వాల్ భేటీ

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి,మోటివేటర్ నైనా జైశ్వాల్ సిఎం జగన్‌ను తన కుటుంబ సభ్యులతో కలిపి బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చిన్నతనంలోనే టెబుల్ టెన్నిస్‌లో ప్రపంచ గుర్తింపు పొందడటమే కాకుండా, మంచిమోటీవేటర్‌గా, విద్యావేత్తగా ఎదిగినందుకు నైనా జైశ్వాల్‌ను సిఎం జగన్ అభినందించారు. నైనాహైదారాబాదీ అయినప్పటికి ఎపి ప్రభుత్వం ఆమెకు అండగా ఉంటుందన్నారు, క్రీడాకారులందరికి స్ఫూర్తిదాయకంగా ఆమె మరింతగా రాణించాలని సిఎం జగన్ ఆకాంక్షను వ్యక్తంచేసారు. సిఎం జగన్ క్రీడారంగానికి, విద్యారంగానికి అందిస్తున్న సహకారం నచ్చి,ఆయనను కలుసుకోవాలనే ఆసక్తితో వచ్చానని నైనా జైశ్వాల్ సిఎం జగన్‌కు తెలిపారు. మిమ్మల్ని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని నైనా సీఎం జగన్‌తో అన్నారు.ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,నైనా తల్లిదండ్రులు భాగ్యలక్ష్మి, అశ్వని కుమార్, సోదరుడు అగస్త్యలు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.

# లోకేష్‌కు 50 ప్రశ్నలు

≫ఏ-14గా లోకేష్ ఉన్నారు. ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమాచారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి,అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సిఐడి అభియోగిస్తుంది. నిన్నటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సిఐడి అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసుకునే ప్రయత్నం చేసారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్ రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేసారని సిఐడి ప్రశ్నించింది. నారా లోకేష్ నుంచి ఆశించిన రీతిలో సహకారం లేకపోవడంతో సిఐడి ఆయనను విచారణ రావాలని నోటీసులు ఇచ్చింది.ఈ రోజు విచారణలోను లోకేష్ సిఐడి ప్రశ్నలకు లోకేష్ పూర్తిస్థాయిలో స్పందించలేదంటున్నారు.

విచారణ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ తాను టిడిపి జాతీయ కార్యదర్శి హోదాలో పార్టీపనులపై బీజీగా ఉంటానని చెప్పినా వినకుండా సిఐడి తనను రెండు రోజులు విచారించిందన్నారు. సమయం వృధాతప్ప వాళ్లు సాధించేదిమీ లేదన్నారు. అనంతరం ఆయన విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు బయలు దేరారు.

## 'మేరా యువ భారత్'

≫ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించిన రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు 3 శాతం. అరుదుగా లభించే ఖనిజాలకు 1 శాతం చొప్పున రాయల్టీ విధించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 299362
2nd Prize Rs.7000/- 08074
3rd Prize Rs.3500/-
02359 03270 20840 44813 50878
51473 52450 59165 85722 90010
4th Prize Rs.200/-
0279 3186 3518 3568 3773 4703 5240
6401 8105 8191
5th Prize Rs.100/-
1442 2131 3284 3306 6151 6765 7944
7962 9491 9495
6th Prize Rs.50/-
0040 1602 3555 4529 5694 7756 8932
0151 1697 3581 4682 5797 7826 8944
0184 1774 3621 4718 5892 7969 8984
0196 1903 3727 4738 5900 7976 8985
0322 1912 3782 4841 6123 8268 9212
0372 1942 3802 5016 6429 8330 9337
0419 1992 3806 5078 6538 8347 9442
0519 2007 3909 5152 6815 8504 9514
0634 2215 3989 5213 7049 8525 9569
0850 2216 4052 5407 7136 8543 9925
0854 2496 4225 5463 7201 8552
0990 2514 4320 5536 7294 8674
1222 2739 4358 5548 7330 8725
1286 2769 4458 5605 7344 8896
1580 2842 4517 5666 7416 8931

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 934844
2nd Prize Rs.7000/- 53187
3rd Prize Rs.3500/-
00495 08960 21803 27218 32997
33370 63347 91109 94877 98821
4th Prize Rs.200/-
0528 2201 2667 2785 3615 4560 4591
7563 9065 9625
5th Prize Rs.100/-
0230 4241 4777 5049 5568 6027 7753
7809 7821 9287
6th Prize Rs.50/-
0183 1320 2930 3897 5518 7273 8533
0239 1448 2945 4016 5584 7299 8676
0278 1734 3019 4166 6090 7548 8788
0375 1939 3078 4274 6179 7631 9056
0410 1986 3149 4351 6182 7665 9140
0437 2013 3233 4378 6456 7767 9210
0521 2097 3363 4497 6517 7856 9493
0583 2353 3394 4546 6780 7910 9802
0718 2420 3416 4600 6819 8052 9811
0825 2459 3425 4707 6839 8084 9983
0939 2484 3506 4845 6997 8160
0960 2538 3544 5103 7039 8314
0999 2590 3563 5379 7211 8342
1058 2658 3612 5448 7248 8460
1220 2847 3730 5517 7253 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 311583
2nd Prize Rs.7000/- 05300
3rd Prize Rs.3500/-
11331 25883 42814 44616 56162
60579 60894 66276 84840 87253
4th Prize Rs.200/-
1138 1625 3250 3342 4456 5520 6342
8438 8471 8906
5th Prize Rs.100/-
3713 5125 5816 5878 6085 7095 7616
7933 8773 9099
6th Prize Rs.50/-
0298 2165 3131 4358 5765 7630 8990
0427 2256 3254 4424 5903 7667 9003
0465 2323 3257 4508 5908 7715 9018
0657 2363 3325 4607 6052 7780 9346
0742 2377 3386 4610 6166 7842 9513
0918 2428 3464 5030 6191 7955 9519
1057 2522 3516 5090 6405 8036 9732
1187 2555 3550 5149 6591 8159 9792
1470 2605 3722 5320 6934 8371 9924
1639 2700 3937 5393 7190 8380 9994
1799 2917 4002 5414 7201 8468
1932 2941 4009 5429 7307 8497
2087 2981 4068 5500 7466 8526
2088 3067 4183 5558 7564 8750
2155 3093 4224 5661 7609 8889

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 942627
2nd Prize Rs.7000/- 73031
3rd Prize Rs.3500/-
16801 18982 28978 33095 53830
58267 61514 66451 77737 92364
4th Prize Rs.200/-
0441 1329 1707 3426 6528 6656 7472
7702 9205 9648
5th Prize Rs.100/-
0115 2773 2991 3697 4322 7478 7991
8241 9226 9944
6th Prize Rs.50/-
0149 1937 3255 4677 6336 8091 9010
0280 2196 3326 4772 6522 8200 9160
0327 2316 3512 4923 6566 8211 9251
0598 2603 3517 5026 6595 8269 9343
0753 2610 3522 5073 6602 8423 9612
0865 2720 3826 5216 6766 8447 9738
1044 2727 3833 5464 6774 8499 9784
1249 2816 4016 5591 6790 8525 9948
1264 2823 4086 5807 6812 8569 9971
1380 2857 4183 5814 6947 8585 9981
1465 2877 4227 5954 7391 8733
1610 2984 4327 6016 7614 8762
1679 2994 4351 6076 7747 8919
1809 3030 4525 6179 7779 8939
1860 3161 4668 6218 7802 8984

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 649705
2nd Prize Rs.7000/- 80992
3rd Prize Rs.3500/-
22364 28783 29017 41995 49490
67743 77312 77549 87981 96425
4th Prize Rs.200/-
0393 0505 4919 6593 7192 7494 7713
8195 8254 9605
5th Prize Rs.100/-
0237 0655 0872 1805 1882 2864 3835
6360 7034 9200
6th Prize Rs.50/-
0006 1265 3093 4445 5783 7459 8743
0067 1409 3131 4541 6112 7632 9167
0070 1473 3531 4843 6197 7807 9283
0307 1483 3740 4874 6211 7931 9411
0403 1499 3833 4890 6303 7960 9473
0611 1753 3952 4977 6356 7980 9474
0773 1831 4008 5017 6523 8182 9513
0860 1912 4084 5043 6609 8388 9764
0864 1991 4090 5045 7114 8453 9920
0910 2098 4096 5092 7159 8477 9932
1067 2342 4114 5354 7173 8541
1200 2616 4127 5456 7194 8567
1230 2875 4207 5523 7199 8594
1244 3021 4264 5709 7264 8665
1247 3075 4375 5769 7269 8724

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494638
2nd Prize Rs.7000/- 06778
3rd Prize Rs.3500/-
16966 25909 33119 33811 43606
49068 64224 71896 71996 84504
4th Prize Rs.200/-
0909 1255 3731 4153 5196 5681 6050
6281 7201 8111
5th Prize Rs.100/-
2325 3947 4017 5867 6320 6779 6858
7597 9145 9350
6th Prize Rs.50/-
0141 1279 2582 4125 5949 7702 9092
0152 1467 3037 4163 6392 7740 9100
0155 1516 3055 4181 6451 7777 9155
0170 1640 3103 4305 6494 7827 9399
0216 1828 3397 4345 6531 7946 9502
0263 1831 3398 4500 6670 8039 9595
0305 2035 3728 4537 6700 8101 9761
0393 2104 3733 4774 7007 8287 9839
0843 2123 3747 4832 7009 8414 9935
0855 2209 3804 4979 7021 8668 9938
0943 2218 3875 5129 7123 8764
1145 2332 3908 5482 7171 8815
1203 2337 3921 5591 7291 8827
1241 2512 4045 5620 7331 8933
1272 2565 4102 5819 7493 9083

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 895921
2nd Prize Rs.7000/- 07176
3rd Prize Rs.3500/-
20277 36960 52367 53300 63270
68896 70801 78454 79503 85953
4th Prize Rs.200/-
1540 2023 5546 5617 5657 5817 6058
6202 7402 8213
5th Prize Rs.100/-
0595 0902 6154 6250 6508 6816 6971
7752 9901 9950
6th Prize Rs.50/-
0116 2032 3561 4410 6604 8298 9363
0234 2105 3614 4835 6624 8303 9378
0321 2138 3634 4999 6691 8547 9416
0340 2201 3715 5151 6809 8584 9485
0521 2308 3737 5417 6842 8591 9549
0714 2408 3746 5481 6957 8597 9555
0723 2413 3764 5565 6969 8634 9591
0779 2480 3840 5594 7025 8644 9614
1020 2803 3849 5672 7523 8651 9723
1077 2831 3870 5710 7693 8739 9888
1224 3234 3972 5751 7903 8773
1467 3353 4260 6168 7915 8950
1625 3502 4304 6295 7917 8999
1690 3517 4348 6322 7930 9144
1730 3532 4380 6423 8103 9222

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494848
2nd Prize Rs.7000/- 17408
3rd Prize Rs.3500/-
00245 05203 27350 36412 36832
38603 43194 73472 84575 86328
4th Prize Rs.200/-
1574 2009 3121 3533 3990 4094 5696
7161 7687 8036
5th Prize Rs.100/-
0878 1124 1670 3184 5227 5597 5785
6785 8555 8842
6th Prize Rs.50/-
0047 1859 3220 4635 6118 7978 8946
0107 1886 3341 4722 6165 8005 9079
0117 1952 3424 4812 6211 8008 9109
0141 1966 3438 4823 6335 8028 9253
0361 2012 3477 5154 6521 8029 9401
0484 2106 3645 5259 6611 8042 9626
0500 2190 3769 5349 6856 8280 9629
0601 2252 3770 5355 6939 8435 9831
0626 2741 3920 5370 7270 8483 9882
0770 2745 3923 5394 7362 8568 9902
0984 2790 4026 5770 7491 8606
1016 2859 4205 5771 7517 8709
1273 2940 4341 5917 7625 8851
1534 2966 4403 5979 7836 8853
1714 3001 4620 6022 7847 8861

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 925371
2nd Prize Rs.7000/- 42528
3rd Prize Rs.3500/-
04592 07561 13405 16885 35277
71348 76139 90480 97842 98561
4th Prize Rs.200/-
0379 1227 2608 3696 5044 5180 7331
8288 8666 8914
5th Prize Rs.100/-
2555 5943 6082 6446 6680 6977 7067
8325 8465 9766
6th Prize Rs.50/-
0132 2569 3344 4890 6467 7532 9001
0246 2622 3379 4926 6496 7551 9081
0288 2632 3408 5004 6582 7588 9226
1177 2730 3522 5296 6606 7767 9316
1207 2811 3587 5346 6615 7877 9564
1544 2866 3632 5350 6662 8151 9690
1715 2870 3676 5488 6705 8155 9789
1745 3014 4027 5554 6805 8177 9823
1820 3042 4212 5565 6819 8197 9824
1881 3094 4246 5649 6983 8672 9992
1921 3106 4359 5656 7014 8690
2174 3205 4495 5704 7266 8787
2249 3247 4704 5748 7372 8815
2342 3313 4751 5764 7377 8861
2510 3315 4809 6281 7400 8969

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 945142
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
17035 32391 35060 42142 50248
64397 65867 68061 71754 90840
4th Prize Rs.200/-
1505 1764 1868 2477 2779 3294 4311
5222 7111 9083
5th Prize Rs.100/-
0425 1423 1469 2537 3832 4986 5239
5570 6202 9051
6th Prize Rs.50/-
0160 1448 3442 5042 5997 7672 9481
0174 1504 3765 5129 6003 7726 9553
0213 1560 3863 5134 6030 7937 9563
0510 1728 3880 5194 6412 8263 9657
0532 2004 4003 5325 6581 8329 9681
0548 2086 4223 5430 6708 8332 9764
0731 2177 4402 5440 6739 8592 9820
0918 2196 4445 5478 6817 8640 9930
1033 2478 4521 5510 6942 8729 9983
1072 2920 4625 5526 6950 8762 9990
1101 3039 4638 5597 7227 8807
1155 3104 4676 5834 7349 8812
1160 3108 4683 5881 7470 8845
1301 3119 4789 5903 7522 8882
1337 3436 4871 5954 7644 9250

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:11/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 449545
2nd Prize Rs.7000/- 73342
3rd Prize Rs.3500/-
16292 16498 38918 49902 51854
62488 73969 84627 84784 95222
4th Prize Rs.200/-
0017 3684 4093 4279 4355 5504 6622
6745 7025 7214
5th Prize Rs.100/-
0192 1243 3140 3397 4798 6362 6710
6722 8293 8611
6th Prize Rs.50/-
0003 1507 2850 3928 5774 7905 9278
0031 1608 3005 3950 5898 7999 9335
0086 1743 3123 3998 6170 8038 9597
0230 1759 3187 4191 6278 8063 9612
0328 1822 3230 4224 6398 8169 9741
0515 1828 3244 4374 6534 8372 9778
0528 1930 3329 4392 6828 8534 9813
0545 1954 3344 4402 7078 8562 9818
0592 2035 3355 4672 7111 8739 9836
0606 2216 3381 4674 7232 8740 9891
0707 2268 3486 4694 7467 8851
0789 2468 3553 4737 7725 8861
0823 2497 3707 5371 7745 8927
1090 2762 3773 5439 7786 9113
1290 2847 3786 5583 7790 9147

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 315432
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
15138 26657 37764 48661 59576
61664 72377 83164 94469 94882
4th Prize Rs.200/-
2074 2163 2840 3017 3390 3540 4874
6392 8628 9581
5th Prize Rs.100/-
1354 2099 3548 4229 5294 5621 6298
7697 8328 8630
6th Prize Rs.50/-
0188 2244 3247 4731 6599 8378 9494
0190 2294 3276 4855 6697 8389 9587
0244 2330 3513 4997 6721 8550 9665
0245 2376 3541 5021 6762 8596 9681
0289 2429 3545 5108 6975 8613 9775
0336 2509 3663 5256 7079 8660 9798
0510 2589 3673 5328 7321 8677 9811
0535 2757 3835 5544 7579 8682 9875
0637 2866 4217 5636 7583 8751 9932
0872 2892 4330 5817 7586 8996 9984
1213 2980 4343 5870 7649 9160
1356 3008 4355 6053 7681 9175
1517 3022 4429 6346 7758 9188
1772 3120 4625 6406 8087 9229
1817 3240 4657 6586 8353 9231

# 15కు 'ఇ-క్రాపింగ్' పూర్తి

≫ గర్భిణీలకు,బాలింతలకచు మూడు కేజీల పోషక బియ్యం ప్యాకెట్లును ఇంటికే రేషన్ పథకం కింద పంపిణీ చేస్తున్నామన్నారు. రాయలసీమ జిల్లాల్లో రేషన్ పంపిణీలో బియ్యంతో పాటు రాగులు,జొన్నలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే రాగులు, జొన్నలు పంపిణీ చేస్తామన్నారు.వచ్చే తరుణంలో 50లక్షల ధాన్యం సేకరిస్తామన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకు యంత్ర పరికరాలు, టార్పాలిన్లు, మూడువిడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా_మన్నారు..రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్దం కావాలన్నారు..గోదాములకు, శీతల గిడ్డంగులకు, శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేలు కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు.చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాల అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు,మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు,ధరలస్థిరీకరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈకేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తాయన్నారు. ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటిలిజెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరులపై సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు, ఆధునీక వ్యవసాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.

ఇంటి గ్రెటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలిపారు. ప్రతి వైఎస్సాఆర్ రైతు భరోసా కేంద్రం లోను గోదాములు నిర్మించాలని స్పష్టం చేసారు. ఆర్‌బికెల్లో నిర్మించే గోదాములు, సార్టింగ్,గ్రేడింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం వలన రూ.350 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేసి,ఆ వివరాలను సిఎం జగన్ తెలిపారు. రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదు పాయం కల్పించాలన్నారు.వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు,ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్దితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు.

ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు. 26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పత్తిలో 16శాతం, మొక్కజొన్నలో 15శాతం, వేరుశనగలో 12శాతం, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిందన్నారు.ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు.వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయ రంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్ధిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్లు కేటాయించారు. రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు.రైతుల ఉత్పత్తులలో స్ధానిక మార్కెట్లు,జనతా బజార్లు ద్వారా కనీసం 30శాతం విక్రయాలు జరగాలని సిఎం జగన్ అన్నారు. మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.

ౖరైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకు రావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు,ఆర్బీబికేల పరిధిలో కిసాన్ డ్రోనుల వినియోగానికి గాను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిలోని డీఆర్ఓజీఓ ఆర్టీపీవో కేంద్రాల్లో 422మందికి కిసాన్‌డ్రోనులపై శిక్షణ ఇచ్చామన్నారు. మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు,డాక్టర్ సిదిరి అప్పలరాజు, ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ సి,హరికిరణ్, ఉద్యానశాఖ కమీషనర్ శ్రీధర్, విత్తనాభివృద్ధి సంస్థ ఎండి డాక్టర్ శేఖర్‌బాబు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ విజయసునీత ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.7.53
పుబ్బ ఉ.11.36, వ.రా.7.34-9.20,
దు.ఉ.9.56-10.43,
2) మ.2.39-3.26
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. పనులు పూర్తి.

**వృషభం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి.

**మిథునం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూల పడతాయి. వస్తులాభం.

**కన్య :** రక్త సంబంధీకుల వలన సహాయం లభిస్తుంది. స్థిరాస్తుల వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

**తుల :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు సూచిస్తున్నాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం :** గతంలో మీరిచ్చిన ఋణాలు వసూలు అవుతాయి. నిష్కారణ భయం వేధిస్తుంది.

**ధనుస్సు :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం :** ఆర్థిక పరిస్థితి అనుకూలం. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**కుంభం :** చెల్లించవలసిన డబ్బుకై వత్తిడి అధికమవుతుంది. నూతన విద్యావకాశాలు.

**మీనం :** మధ్యవర్తిగా ఉండి మాట్లాడేదానికన్నా మాట్లాడక పోవటం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

గురువారం, 12 అక్టోబర్, 2023





## రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా పేర్ల విజయచందర్

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త యంవివి సత్యనారాయణ ఆశీస్సులతో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన పేర్ల విజయచందర్‌కు పలువురు పార్టీశ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాడేరు జిల్లాకు 9640 ఈవీఎంలు

- జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



10లో

## కరెంటు బిల్లులతో జేబులకు చిల్లులు

**-షాక్ కొడుతున్న స్పెషల్ ఛార్జీలు- గగ్గోలు పెడుతున్న ప్రజలు**

**కరెంట్ బిల్లులు వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి... గూబలు గుభేల్ మనిపిస్తున్నాయి... కళ్ళు బైర్లు కమ్మిస్తున్నాయి... ప్రత్యేక ఛార్జీల పేరిట మోత మోగిస్తున్నాయి... వాతావరణంతో పాటు ఉక్కిరిబిక్కిరి పెడుతున్నాయి... నెలవారీ బిల్లుల రూపంలో వాతలు పెడుతున్నాయి... అమాంతం పెరిగిపోతున్న బిల్లులతో ప్రజలు సతమతమవుతున్నారు... అసలు బిల్లులోని వివరాలు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు...**

గోపాలపట్నం, అక్టోబరు 11, ప్రభాతవార్త:

నిన్న మొన్నటి వరకూ వందల్లో వుండే కరెంట్ బిల్లులు ఒక్కసారిగా వేల రూపాయల్లో వస్తుండడంతో వినియోగదారులు విస్తుపోతున్నారు. వాడకంలో ఎటువంటి తేడా లేకున్నా ఛార్జీలు మాత్రం పెరిగిపోతుండడంపై పెదవి విరుస్తున్నారు. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్న కరెంట్ బిల్లులలోని వివరాలు అర్థం కాక అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. విద్యుత్ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా ఫలితం లేక అవస్థలు పడుతున్నారు. ఇటీవలి కాలంలో కరెంట్ బిల్లులలో ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీలతో పాటు ట్రూ అప్ ఛార్జీలు, ఎఫ్‌పిపిసిఎ, ఎఫ్‌పిపిసిఏ-2 వంటి ఛార్జీలు కనపడుతున్నాయి. వందల్లో వడ్డిస్తున్న ఈ ఛార్జీల వివరాలు అర్థం కాక, చెప్పే నాథుడు లేక వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రత్యేక ఛార్జీల రూపంలో పెరిగిపోతున్న కరెంట్ బిల్లులను కట్టలేక ఉసూరుమంటున్నారు.

**ప్రత్యేక ఛార్జీలు..**

కిలోవాట్‌కు అదనపు ఛార్జీల పేరిట గతంలో వసూలు చేసిన విషయం విదితమే. కాగా ప్రతీ నెలా పిక్స్‌డ్ "ఛార్జ్"ల రూపంలో ప్రతి బిల్లుకు కిలోవాట్ ఛార్జీలను వసూలు చేసేస్తున్నారు. అలాగే మీటర్ మెయింటెనెన్స్ రూపంలో "కస్టమర్ ఛార్జీ"ల పేరిట వందలాది రూపాయలను గుంజుతున్నారు. దీనికి తోడు కేంద్రం వాటాగా ప్రతి వంద రూపాయలకు 6 పైసలు వంతున "ఇడి" అదనపు ఛార్జీలు తప్పని సరి.



వీటికి తోడు ఇప్పుడు తాజాగా "ట్రూఅప్", "ఎఫ్‌పిపిసిఏ", "ఎఫ్‌పిపిసిఏ-2" ఛార్జీల రూపంలో వందలాది రూపాయలను కరెంట్ బిల్లుల మొత్తానికి జత చేస్తున్నారు. అంతర్జాతీయంగా ఇంధన వనరులలో వచ్చే హెచ్చు తగ్గుల వ్యత్యాసాలను, లాభ నష్టాలను వినియోగదారుల వద్దే వసూలు చేయాలన్న సుప్రీం కోర్టు తీర్పునకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అధారిటీ ఈ ప్రత్యేక ఛార్జీల మోత మోగిస్తున్నట్టు తెలుస్తుంది.

**పారదర్శకత ఎంత?**

కరెంట్ బిలుల్ల రూపంలో వస్తున్న ఛార్జీలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రత్యేక ఛార్జీల రుసుముల నిర్ణయంలో కనబడుతున్న వ్యత్యాసాలు సందేహాలను బలపరుస్తున్నాయి. డొమెస్టిక్ మిగతా 11లో

## గ్రామగ్రామాన ఆరోగ్య సురక్ష శిబిరాలు

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



10లో

## ఇన్ఫోసిస్ రాకతో విశాఖకు తరలి రానున్న మరిన్ని ఐటి కంపెనీలు

-చంద్రబాబు ఆరోగ్యం గురించి డాక్టర్లు చూసుకుంటారు -రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి



విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

ప్రముఖ ఐటి దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ విశాఖ నగరానికి వస్తే మరిన్ని ఐటి కంపెనీలు విశాఖకు తరలి వస్తాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. బుధవారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసికుంటున్న నేపథ్యంలో ఇన్ఫోసిస్ యాజమాన్యంతో గత సంవత్సరం ఆయన చర్యలు జరిపారని చెప్పారు. ఇన్ఫోసిస్ రాకతో మిగిలిన కంపెనీలు కూడా విశాఖ వైపుచూస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు విశాఖలో అతిపెద్ద కార్యాలయం ఏర్పాటు చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ ముందుకు వచ్చిందని అమర్నాధ్ తెలియజేశారు. ఈనెల 16 తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఇన్ఫోసిస్ కారా ్యలయాన్ని ప్రారంభించనున్నామని ఆయన వివరించారు. కాగా కొద్ది కాలం కిందట డేలాయిడ్ నాస్ కామ్ ఇచ్చిన నివేధికలో దేశంలోని 25ప్రాంతాలు ఐటీ నాలెడ్జి హబ్లుగా అభివృద్ధి చెందనున్నాయని పేర్కొన్నాయని అందులో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలు ఉండటం గమనార్హం అని అమర్నాధ్ చెప్పారు. అలాగే నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికలో కూడా విశాఖ గ్రోత్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని చెప్పడం ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యత మిగతా 11లో

## ఆదర్శ గ్రామంగా తాళ్లపూడి

-రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులు-అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా





11లో

## తీరనున్న మెరక గ్రామాల సమస్య



12లో

## లీగల్ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

-మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



11లో

## 10వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంపీ ఎంవివి



11లో

## సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పై మండిపడ్డ కె కె రాజు

-జగన్మోహన్‌రెడ్డి మీ మీద దృష్టి పెడితే ఒక్కడికి కూశాలు కదిలిపోతాయి



11లో

## అస్వస్థతకు గురైన బాధితులకు ఆడారి పరామర్శ





11లో

## గుడివాడ సేవలు మరువలేనివి

- ఘనంగా 68వ జయంతి- నివాళులర్పించిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు





విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు 68వ జయంతి కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. విశాఖ , అనకాపల్లి జిల్లాలతో పాటు పలు జిల్లాలు, ప్రాంతాలలో గురునాధరావు అభిమానులు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీనిలో భాగంగా గురునాధరావు చేసిన సేవలను స్మరించుకున్నారు. తమకు రాజకీయ భిక్షపెట్టిన గురునాధరావు ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు చెప్పుకొచ్చారు. విశాఖ - మిగతా 11లో

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం

-జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న మాజీమంత్రి ముత్తంశెట్టి



11లో

## యోగాతో మానసిక వికాసం



నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

యోగా దైనందిన జీవితంలో ఒకభాగం కావాలని ప్రతిరోజూ యోగాభ్యాసం చేస్తే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని తెలుగు ఉపాధ్యాయులు ఎన్‌విఎస్ ఆచార్యులు అన్నారు. బుధవారం పెదబోదుగల్లం హైస్కూలులో జగనన్న ఆరోగ్యసురక్షాశిబిరంలో ఆయన పలువురు విద్యార్థులకు యువతకు యోగసాధనపై అవగాహన కల్పించారు. శారీరక మానసిక సమతుల్యత కలిగించాలంటే యోగా ఒకటే సాధనమన్నారు. దీనివలన ముఖవర్చస్సుతోపాటు ఏకాగ్రత జ్ఞాపకశక్తి కలుగుతాయన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చెయ్యడంవలన తాను ఆరోగ్యంగా ఉన్నాననే విషయాన్ని తెలియచేసారు. యోగాలో వివిధ ఆసనాలను వేసి వాటివలన కలిగే ప్రయోజనాలను తెలియచేసారు. గతకొంతకాలంగా వివిధగ్రామాల్లో పర్యటించి యోగాప్రాముఖ్యత వివరించినట్లు ఆయన తెలియచేసారు. ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ, వంశీకృష్ణలతో పాటు మండలపరిషత్ అభివృద్ధి అధికారి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ సత్యనారాయణ, ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీదేవి, వివిధగ్రామాల వాలంటీర్లు వైద్యబృందంలతో పాటు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అంధులకోసం... సిద్దార్ధ విద్యాసంస్థ రూ.90 వేలు అందచేత

పాయకరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడలలో శిక్షణతో పాటుగా అందులకు అన్నివిధాలుగా వసతిసదుపాయాలను స్ఫూర్తిఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ విశాఖపట్నంసంస్థ కల్పిస్తున్నారు. ఈ మేరకు పాయకరావుపేట సిద్దార్ధవిద్యాసంస్థ విద్యార్దులు అలాగే పాఠశాల సిబ్బంది యాజమాన్యం అంతా ఐకమత్యంగా రూ90వేలు సహాయంగా అందచేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. స్ఫూర్తిఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థకు పాఠశాల ఇన్‌చార్జ్ శశిదుర్గ, ప్రిన్సిపాల్ ఆర్ఎన్ దొర, అలాగే స్టాఫ్, స్టూడెంట్స్‌చేతులమీదుగా రూ90 వేలు నగదును అందచేసారు. చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ బుర్రాఅనురాధ, ప్రెసిడెంట్ బుర్రాఅఖిలేష్ ఈసంధర్భంగా స్టూడెంట్సుతోపాటుగా స్టాఫ్‌ను అభినందించారు.

## పెంటకోటలో మాక్‌డ్రిల్ ప్రాక్టీసు



పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఇతరదేశస్తులు సముద్రంవైపుకు నిభందనలకు విరుద్దంగా వచ్చినట్లైతే ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలి ఎలా చర్యలు తీసుకోవాలన్న జాగ్రత్తలపై పాయకరావుపేటమండలం పెంటకోట గ్రామ సముద్ర తీరప్రాంతం వద్ద పేటసిఐ అప్పలరాజు మెరైన్ సిఐ బినారీమణి బుధవారం మాక్‌డ్రిల్ ప్రాక్టీసు చేపట్టారు. సముద్రతీరప్రాంతంలో ఇతరదేశస్తులు అలాగే ఉగ్రవాదులు చొరబడితే ఏవిధంగా వాళ్ళను పట్టుకోవాలన్న విషయంపై మాక్‌డ్రిల్ ప్రాక్టీసు నిర్వహించారు. ప్రతి 3నెలలకు ఒకమారు ఈతరహా ప్రాక్టీసు ఉంటుందని పేట సిఐ అప్పలరాజు తెలిపారు. మెరైన్ పోలీసులు అలాగే తాము గట్టిబందోబస్థు పర్యవేక్షణలో భాగంగా మాక్‌డ్రిల్ ప్రాక్టీసుద్వారా అప్రమత్తంగా మెలగాల్సిన విధివిధానాలపై తర్ఫీదు కార్యక్రమం సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం ఉంటుందన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు రెఢీ రెఢీ.. పార్టీ బలోపేతంలో బిజీబిజీ..!

### మండలంలో బూత్ కమిటీల నియామక ప్రక్రియకు జనసైనికుల శ్రీకారం

కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ జనసేనపార్టీ అరకు,పాడేరు నియోజకవర్గాల ఇన్‌ఛార్జి వంపూరు గంగులయ్య ఆదేశాలమేరకు మండల జనసేననేతలు పార్టీబలోపేతంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో బూత్‌కమిటీల నియామకప్రక్రియకు బుధవారం శ్రీకారంచుట్టారు.ఇటీవల మండలకేంద్రంలో ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించిన గంగులయ్య బూత్‌కమిటీలను, పార్టీఏజంట్లను, కన్వీనర్లుని నియమించుకోవాలని సూచించిన నేపథ్యంలో బుధవారం మండలంలోని మంప, రేవళ్ళ, కొయ్యూరు, రాజేంద్రపాలెం, మర్రివాడ, చింతలపూడి, రావణాపల్లి పంచాయితీల్లో కొయ్యూరుజనసేన నేతలు మండల అధ్యక్షుడు గూడెంలక్ష్మణ్ తాత్కాలిక బూత్‌కన్వీనర్ సాగినబుజ్జిబాబు తదితరులు పర్యటించి సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పార్టీమేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే ఎనిమిదిమంది తాత్కాలిక కన్వీనర్లును, కోకన్వీనర్లును, బూత్‌ఏజంట్లను నియమించడం జరిగింది. అలాగే వైసిపిప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలోభాగంగా 'ఈ ప్రశ్నకు బదులేది?' కరపత్రాన్ని ప్రజలకు అందించారు. అలాగే మిగతా పంచాయితీల్లో కమిటీల నియామకానికి తమనేత గంగులయ్య దిశానిర్ధేశం చేసారని, ఆ ప్రకారం త్వరితగతిన ముందుకుసాగుతామని జనసైనికులు తెలిపారు. కార్యక్రమంలో ఇంకా కోకన్వీనర్‌లు పుర్రారాజేష్,నివాస్‌ఖుషి, పీటాసుధీర్, సిహెచ్,సిద్ధూ, కారంగినవీన్, బెనుకులలోవరాజు, కాకరకుమార్, పి.నాగార్జున, ఆర్.మహేంద్ర,కె.నాగేంద్ర తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## బాల్యవివాహం వద్దు..లేకుంటే జీవితం ఛిద్రం..!

### జోగుంపేటలో గిరిజనులకు బాల్యవివాహాలపై అవగాహన



కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త

బ్యావివాహాలు వద్దేవద్దని, లేకుంటే జీవితాలు ఛిద్రమవుతాయని మండలంలోని జోగుంపేటలో గిరిజనులకు రాజేంద్రపాలెంసచివాలయం, వైద్య, ఐసిడిఎస్‌సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గ్రామంలోని జనాభా వివరాలు, వారిస్థితిగతులపై సర్వేచేసేందుకువెళ్లిన సచివాలయ సిబ్బంది పనిలోపనిగా వైద్యసిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందితో కలిసి బాల్యవివాహాల వలనకలిగే అనర్థాలను గిరిజనులకు వివరించారు. ఆడవారు వద్దని మిడిపిళ్ళ, మగవారు 21ఏళ్ల వచ్చేవరకు వివాహం జోలికివెళ్లకుండా, విద్యాభ్యాసంపైనా, తదితర అభిరుచిల రంగంపైనా దృష్టిసారించాలి. జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించేందుకు ప్రయత్నించాలి అని హితవుపలికారు. బాల్యవివాహాల వలన ఆడ,మగ కూడా మానసికంగా కృంగిపోవడంతోపాటు అనారోగ్యపాలవుతారని, అందుకే బాల్యవివాహాలను ఎవరూ ప్రోత్సహించవద్దని వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం రాజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కనకమహలక్ష్మి, మహిళాపోలీసు భవాని, వాలంటీర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో నిరసన కార్యక్రమం

గోపాలపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ 92 వార్డు పరిధి వెంకటాపురం గ్రామంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ చంద్రబాబు నిజాయితీ కక్షతోనే చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసారని ఆరోపించారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా వుండాలని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ముఖ్యమంత్రిగా గద్దెనెక్కేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో 89, 90, 91, 92 వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్ మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ల లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన
రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఖాళీ ఉన్నమండల కేంద్రాల వివరాలు, డుంబ్రిగుడ జి.మాడుగుల, వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, మండల కేంద్రాలు
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 15-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## చిట్టింపాడులో ఆడంబరంగా 'జగనన్న ఆరోగ్యసురక్ష'

### ప్రత్యేకాకర్షణగా నిలిచిన అంగన్వాడీల పౌష్టికాహార ప్రదర్శన

కొయ్యూరు, అక్టోబర్11, ప్రభాతవార్త



మండలంలోని చిట్టింపాడు గ్రామసచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ఆడంబరంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నేమానినూకాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గదబపాలెం సర్పంచ్ ఉల్లి నర్సమ్మ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు నేతృత్వం వహించగా ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, రాష్ట్రట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సరస్వతి అలాగే తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయ అధికారులు, వైద్యసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చుట్టుప్రక్కల గ్రామాలప్రజలను ఉద్ధేశించి ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ–ప్రతిపేదవాడికి ఉన్నతవైద్యం అందుబాటులోనికి తీసుకురావాలన్న మహోన్నతలక్ష్యంతో సిఎంజగన్ ప్రవేశపెట్టిన ఈ మహత్తరకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, వైసిపిజిల్లా ఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపు సూరిబాబు, రీమెలగంగాధర్, రత్నంపేటసర్పంచ్ తపయుడు పాటిశేఖర్, కోడారాజుబాబు, ఉపసర్పంచ్ పాడిదారలక్ష్మి, చిట్టింపాడుసచివాలయ కన్వీనర్ పెట్లగాంధీ, వారానూకరాజు, నీలాపులక్ష్మి, వార్డు సభ్యులు సీతమ్మ, నాగాయమ్మ, చిలకమ్మ, గంగాధర్, చింతల్లి, వైసిపినాయకులు నేగులలక్ష్మణరావు, ఉల్లిరామ్మూర్తి, దారమల్లేశ్వర్రావు, గృహసారధులు కిరణ్, బోజమ్మ, అలాగే అంగనవాడిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు చేపట్టిన పౌష్టికాహారప్రదర్శన ప్రజాప్రతినిధులను, చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఆరోగ్య సమాజ కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష : జెడ్పిటిసి వడుగుల జ్యోతి

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త



ఆరోగ్య సమాజ కోసమే రాష్ట్రముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంబించి అందరికి కార్పోరేట్ వైదాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు రాజవొమ్మంగి మండల జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి అద్యక్షతన జెడ్‌పిటిసి జ్యోతి ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యంపై ప్రధానంగా దృష్టి సారించారన్నారు. ఇప్పటికే నాడు.నేడుతో పాఠశాలల భవనాలను ఆహ్లాదంగా తీర్చిదిద్ధటంతో బాటు మౌళిక సౌకర్యాలను కల్పించారన్నారు. వైసిపి సీనియర్ నాయకులు జుర్రా జాన్‌బాబు మాట్లాడుతూ జగన్నన ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్య సేవలను తరలించి వ్యాధి తగ్గే వరకూ ప్రభుత్వం ఖర్చు భరిస్తుందన్నారు. ఉపసర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ వైద్యం మన కాళ్ళవద్ధకే వచ్చి అందించిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను మద్యవర్తులు ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ములను వేయడం జరుగుతుందని మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ అన్నారు. అనంతరం ఐసిడియస్ సిడిపిఓ యల్.దేవమణి పర్యవేక్షణలో సూపర్‌వైజర్ బి.అమ్మిరాజు ఏర్పాటు చేయించిన పోషకాహార స్టాల్‌ను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. గర్భవతులకు పోషకాహార వస్తువులపై సిడిపిఓ అవగాహన కల్పించారు. డా. యస్.తేజస్విని, డా.రవిరాజు, డా.యామిని ప్రియ, డా.ఉషశ్రీలు 279 మంది రోగులకు వైద్యపరీక్షలను నిర్వహించి మందులను అందించారు. బిపి 78 మంది, సుగర్ 36 మంది, గర్భవతులు 18 మంది, బాలింతలు 10 మందివైద్యసేవలను పొందారు వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు పులిహోర, త్రాగునీటిని ఏర్పాటు చేసి అందించారు. 68 మందికి కంటిపరీక్షలను నానాజీ చేసారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, అంకం రవికుమార్, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్లు బి.అమ్మిరాజు, నాగజయలక్ష్మి, వర్కర్లు రమాదేవి, వరలక్ష్మి, కాంతం, రాణి, కుమారి, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, యం.యల్.హెచ్‌పిలు రమ్య, కుమారి, సరస్వతి, లక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ కంచెం శ్యాముల్, ఎల్‌టిలు నాగిరెడ్డి, నాగేశ్వరరావు, పద్ధరాజు, ఎఎన్ఎమ్‌లు కుమారి, లీలావతి, పి.వి.వి.లక్ష్మి, విఆర్వో చదల వెంకటరెడ్డి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, పంచాయతీ కార్యదర్శి పి.సూరిబాబు, శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ రత్నకుమారి, డిజిటల్ అసిస్టెంట్ కిరణ్మయి, ఆశలు చంద్రకళ, లోవకుమారి, మల్లేశ్వరి, యేసమ్మ, బాలమ్మ, వెంకటలక్ష్మి, కుడుముల రాజబాబు, ముంగారి పొన్నాలు, శెట్టిపల్లి సత్యనారాయణ, కాకూరి వెంకటరెడ్డి సిఆర్పీ ఆదినారాయణరెడ్డి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొని సేవలను అందించారు.

## వైయస్ఆర్ బీమా కష్టం కాలంలో ధీమా : మండల సర్పంచులు సమైఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త



వైయస్ఆర్ భీమా కష్టకాలంలో ధీమా అని రాజవొమ్మంగి మండల సర్పంచులు సమైఖ్య అద్యక్షులు కొంగర మురళీకృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ చిన్నయ్య పాలెం గ్రామానికి చెందిన గూడెం గోపాలకృష్ణ ఈనెల 8 తేదీన జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెపోటుతో వైద్యసేవలు పొందుతూ మరణించిన విషయం తెలిసిందే. వైయస్ఆర్ భీమాలో భాగంగా బుధవారం యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ చేతులు మీదుగా రూ.10 వేలు మట్టిఖర్చుల్లో బాగంగా మృతుని భార్య లక్ష్మి అందించారు. మిగతా రూ.90 వేలు బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుందని వెల్ఫేర్ అసిస్టెంట్ మాడెం ఆనంద్‌కుమార్ అన్నారు.సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, వార్డుమెంబరు లక్ష్మి, వలంటీరు దుర్గాభవాని పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో జెడ్‌పిటిసి నిధులుతో సిసి రోడ్లులకు పూజలు

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ గ్రామంలో రూ.5లక్షలు జెడ్‌పిటిసి నిధులుతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు సర్పంచ్ కించు వెంకటలక్ష్మి ఆద్వర్యంలో ప్రజాప్రతినిధులు పూజలను చేసారు. మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి నాయకులు కొబ్బరి కాయలను కొట్టి పూజలను నిర్వహించారు. ఆర్అండ్‌బి రోడ్డు నుండి చర్చి ప్రక్కదారిలో పెయ్యల ఏసు ఇంటివరకూ ఈరోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్పంచ్ వెంకటలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, వైసిపి నేతలు కొప్పు రామకృష్ణ, ముంగారి నాని, గిడ్డల ఆనందరావు, అంకం రవికుమార్, తుమ్మల బాబి, వీరమళ్ళ సత్యనారాయణ, ఆవాల ఏసుబాబు పాల్గొన్నారు.

## విద్యార్ధి మృతిపై విచారణ



పాయకరావుపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త

లింటల్‌రాయిమీదపడిన సంఘటనలో మృతిచెందిన పాయకరావుపేట పట్టణ దుర్గాకోలనీ మండల ప్రాధమిక పాఠశాల విద్యార్ధి సిద్దుప్రసన్న మృతిపట్ల డిఈఓ వెంకటలక్ష్యమ్మ, ఆర్‌డిఓ జయరామ్, సర్వశిక్షఅభియాన్ డిఈ నారాయణరావు వీరంతా బుధవారం సాయత్రం విచారణ నిర్వహించారు. ఇంజనీరింగ్ అసిస్టెంటు, ఎంఈవో, విద్యాకమిటీసభ్యులతో మాట్లాడారు. రూ2లక్షలు ప్రభుత్వంనుంచి సహాయం అందిస్తుందని అధికారులు అనడంతో రూ40లక్షలతో పాటుగా మృతుడు తల్లికిగాని తండ్రికి ఉద్యోగం ఇవ్వాలని బాధితులు తమ నిర్ణయం తెలియచేసారు. మృతుడు తల్లిదండ్రులకు టిడిపినాయకులు మద్దతుగా నిలిచారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, పల్లావిలియంకేరి, రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, సిహెచ్‌పేర్రాజు, పెదిరెడ్డిపండు, బోడపాటి శ్రీను, వేములపూడి అప్పారావు, మలిపెద్ది వెంకటరమణ ఉన్నారు.

## లోదొడ్డి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల షాపు ప్రారంభం

రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ కషాయాల షాపు ప్రారంబించడం జరిగిందని కొమరాపురం యూనిట్ ఇన్‌చార్జి కోసూరి అప్పలరాజు పూదేడు గ్రామంలో బుధవారం రైతులకు వివరించారు. దశపర్ణ కషాయం 200 లీటర్లు, జిల్లేడు ద్రావణం 150 లీటర్లు, కోడిగుడ్డు నిమ్మకాయ ద్రావణం 6 లీటర్లు, తూటి కాడ కషాయం 100 లీటర్లు, పలు పత్ర కషాయం 50 లీటర్లు అందుబాటులో ఉన్నట్లు అప్పలరాజు వివరించారు. ఏకషాయం ఏతెగుళ్ళ నివారణకు ఎంత మోతాదులో వినియోగించాలో రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిఆర్పీ శ్రీను, లోవరెడ్డి, వార్డుమెంబరు పొత్తూరి రామలక్ష్మి, రైతులు పొత్తూరి చిన్నబ్బాయి, గోము లక్ష్మి, పొత్తూరి రాంబాబు, వెలుచూరి చిన్నబ్బాయి, వంతల కొండబాబు పాల్గొన్నారు.

## వ్యానులో తరలించేందుకు సిద్ధం చేసిన టేకు దుంగలు

### స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు



చోడవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం బుచ్చియ్యపేట మండలం సీతయ్యపేట గ్రామంలోని ఫారెస్టు అధికారులు మాదిరిగా దుంగలకు నెంబర్లు వేసి ఎవరికీ అనుమానం రాకుండా తరలిస్తుండా ఫ్లైయింగ్ స్క్వాడ్ డీఎస్పీ సోమసుందరం, రేంజ్ అధికారి గంగరాజు ఆధ్వర్యంలో భారీగా టేకు దొంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్కడ వున్న వ్యాన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కలపను జిల్లా కార్యాలయానికి తరలించి విలువ అంచనా వేస్తున్నారు. వీటి విలువ భారీ ఎత్తున వుంటుందని అంచనా వేస్తున్నారు. అటవీ అధికారులు కానీ మామూలు ప్రజలకు కానీ అనుమానం రాకుండా అటవీ అధికారులు ఎలా అయితే కలప దుంగలపై నెంబర్లు వేస్తారో అదే మాదిరిగా నెంబర్లు వేసి గుట్ట చప్పుడు కాకుండా తరలించేందుకు ప్రయత్నించగా అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన కలప విలువ లక్షల్లో వుంటుందని అంచనా వేస్తున్నారు. ఓ వైపు అటవీ అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేసినప్పటికీ కలప స్మగ్లర్లు ఏదోఒక కొత్త పంథాలో కలపను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తూనే వున్నారు. వ్యాన్ తోపాటు పట్టుబడిన కలప ఎవరు తరలిస్తున్నారు, ఎక్కడి తరలిస్తున్నారన్న దానిపై అటవీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె తప్పదు

అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా లో పనిచేస్తున్న టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె తప్పదని టూరిజం కార్మికులు స్పష్టం చేసారు. బుధవారం విలేకరులతో యూనియన్ నాయకులు పి గంగరాజు, వి అంజలి రావు లు మాట్లాడుతూ అల్లూరి జిల్లా లో ఉన్న ఏపి టూరిజం డెవలప్‌మెట్ కార్పోరేషన్ లోని వివిద కేటగరీలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక సందర్భాల్లో టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. అయితే ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. దీంతో టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సమ్మెకు సిద్దమవుతున్నట్లు వారు తెలియజేసారు. యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్లు పై సానుకూలంగా స్పందించి పరిష్కరించకపోతే ఈ నెల 22 తరువాత ఏ రోజైనా సమ్మె లోకి వెళ్ళడానికి నిర్నయించుకున్నట్లు తెలిపారు. తక్షణమే టూరిజం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. టూరిజం కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, 2010 అక్టోబర్ లో టూరిజం కారో ్పరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసి, విద్యార్హతలను బట్టి కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ వారికి పదోన్నతి కల్పించాలని, మృతి చెందిన కార్మిక కుటుంబానికి అదే కేటగిరిలో తక్షణమే ఉద్యోగం కల్పించి, ఐపిఎఫ్‌కై యామాన్యమే బాద్యత వహించాలని, డైలీవేజ్ కార్మికులందరినీ ఆప్కాస్ లో కలపాలని, కార్పోరేషన్ లో పనిచేసిన కార్మికులందరికీ గ్రాట్యుటీ అమలు చేయాలని, అల్లూరి జిల్లా ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లును నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

## గడప గడపకులో ఎమ్మెల్యేకు అశేష జనవాహిని ఘన స్వాగతం



అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిదిలోని డుంబ్రి గుడ మండల గుంటసీమ పంచాయతీ పరిదిలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు అక్కడి ప్రజలు హారతులు పడుతూ, పూలదండలు వేస్తూ ఘన స్వాగతం పలికారు. డుంబ్రిగుడ మండలం గుంటసీమ పంచాయతీ కేంద్రంలో జరిగిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ఆద్యాంతం జన సందోహం, ఆనందోత్సవాల కేరింతల మద్య జరిగింది. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ జగనన్న నేతృత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గ్రామ సచివాలయం పరిదిలోని కుటుంబాలకు బడి పిల్లలు మొదలుకొని అవ్వ, తాతల వరకు వివిద సంక్షేమ పథకాలు కింద 14 కోట్ల 42 లక్షల 1 వెయ్యి 310 రూపాయిలు లబ్ధి చేకూరిందని చెప్పారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఇటువంటి సంక్షేమ పథకా లు నిరంతరం అమలు కావాలంటే మరల రానున్న 2024 ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. అనంతరం గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే 373 గడపలను సందర్శించి,సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలు సుకున్నారు. అలాగే అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించా లని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, అదికారులు పాల్గొన్నారు.

## 98వార్డులో గడపగడప మన ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వంలో ముత్తంశెట్టి

సింహాచలం ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు 528సచివాలయంలో పరిధిలో పాల్గొన్నారు. 98వ వార్డులో ప్రియాగార్డెన్స్, శిడగంపేట, తదితర ప్రదేశాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సమస్యలు తెలుసుకుంటూ అప్యాయంగా పలకరిస్తూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ గడపగడపకు స్థానిక నాయకలు కోలుసు.ఈశ్వరరావు ,యర్ర.వరహనరసింహం ,లంక.సత్తిబాబు, శివాలయ సిబ్బంది కలసి పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట ్లడుతూ నిరంతరం ప్రజలు మధ్యన తిరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు. జగన్‌మాహన్‌రెడ్డి కృషితో ప్రతి ఇంట్లో సంక్షేమ ,సంతోషం కనిపిస్తుందన్నారు. జగనన్న ప్రవేశపెట్్టిన సంక్షేమ కార్యక్రమాలు 90 శాతం పూర్తి చేశారని ,కుల ,మత, పార్టి బేధాలు లేకుండా అందరికి సంక్షేమ కార్యక్రమాలు అందాయి అని అన్నారు. అనంతరం ప్రియగార్డెన్స్ అద్యక్షులు రాము మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలు చెబుతూ కమ్యూనిటి హాల్, నాలుగు కల్వర్టును 200 అడుగుల రోడ్డు నిర్మాణం చేయవలసి ఉంటుంది వినతి పత్రం అందజేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతానికి సహకరిస్తున్న అధికారులకు, నాయకులకు కార్యకర్తలకు ,వాలంటీర్లు ,సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు ,528 సచివాలయం ఇబ్బంది జి.శ్రీనివాసరావు ,శ్రీనాద్, కోఆపరేటివ్ అధ్యక్షులు అప్పలస్వామి ,రామ్‌రాజు, దోంతల.సంతోష్ ,సిరిపురపు. కృష్ణసిరి పరుపు కృష్ణ ,తాతాబాబు తదితరలు పాల్గోన్నారు.

## వరాహ పుష్కరిణి అభివృద్ధికి నిధులు కేటాయించండి

### ఈవోకు గంట్ల శ్రీనుబాబు వినతి



సింహచలం, ప్రభాతవార్త

సింహచలం శ్రీవరహలక్ష్మినృసింహస్వామి వారి అనుబంధ దేవాలయాలు అభివృద్ధికి ఇంజనీరింగ్ అధికారలు ప్రతిపాదనలు సిద్దం చేశారు. ఇటివలే అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కోండ దిగువున కోలువున్న అప్పన్న సోదరీమణులు పైడితల్లి, బంగారమ్మ అమ్మవార్ల ఆలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. చాలా కాలం క్రితమే ఇందుకు సంబందించి అవసరమైన లేఖను అందజేశారు. దీంతో ఎట్టకేలకు బంగారమ్మ ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రూ.35లక్షలు ,పైడితల్లి అమ్మవారి ఆలయంలో సదుపాయాలు కల్పించేందుకు మరో రూ.10 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ధర్మకర్తల మండలికి పంపించారు. త్వరలో జరగనున్న ట్రస్టుబోర్డు సమావేశ:లో సభ్యులు నిధులు మంజూరుకు ఆమోదం తెలియచేయగానే అభివృద్ధికి పనులు ప్రారంభంచనున్నారు. సింహచలం దేవస్థానం ఆలయ చరిత్రలో ఈ రెండు ఆలయాలు అత్యంత ప్రాచుర్యం పోందాయి.

### వరహ పుష్కరిణిని అభివృద్ధి చేయండి...

కోండదిగువన ఉన్న వరహపుణ్య పుష్కరిణి అబివృద్ధి చేయాలని ఇందుకు సంబందించి త్వరలోనే జరగనున్న ధర్మకర్తల మండలి సమావేశంలో చర్చించి నిధులు కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అప్పన్న ధర్మకర్దలు మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు ఆలయ ఇవో ఎస్.శ్రీనివాసమూర్తిని కోరారు. ఇందుకు సంబంభించిన ప్రతిపాదనలును (వినతిపత్రం) బుధవారం ఆలయ ఈవోకు శ్రీనుబాబు అందజేశారు. ఆలయ చరిత్రలో వరహపుష్కరిణి అత్యంత పాచుర్యం పోందిందని శ్రీనుబాబు ఈవోకి వివరించారు. అదే విధంగా అడవివరం స్మశాన వాటికకు వెళ్లే రహదారిని ,అక్కడ ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. గతంలో ఐదు కోట్లతో పుష్కరిణి అబివృద్ధి కి ప్రతిపాధనలు సిద్దం చేసినపనులు జరగలేదని ఈవోకి తెలిపారు. తాజాగా ప్రసాద్ స్కిమ్ పుష్కరిణి అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు కు అవకాశం రాలేదన్నారు. వరహ పుష్కరిణి ప్రాంగణంలో జివిఎంసి నిధులతో వాకింగ్ ట్రాక్ రహదారులు నిర్మాణానికి దేవస్థానం తరుపున లేఖ రాయాలని శ్రీనుబాబు ఈవోని కోరారు.

## క్రైస్తవ సమాజానికి అద్భుతమైన పరిచర్య చేసిన మరియసెల్వం ధన్యురాలు



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

క్రైస్తవ సమాజానికి అద్భుతమైన పరిచర్య చేసిన మరియ సెల్వం ధన్యురాలని ఎపి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డా.జాన్‌వెస్లీ పేర్కొన్నారు. విజయవాడ గాంధీనగర్, జింఖానా గ్రౌండ్‌లో 'దహించు అగ్ని' మినిస్ట్రీస్ అధినేత థామస్ మాతృమూర్తి మరియసెల్వం జ్ఞాపకార్థ కూడిక కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేవుని పరిచర్యలో దైవసేవకురాలు మరియ సెల్వం ఎంతో విశిష్టమైన పరిచర్య చేసారన్నారు. నీతి మంతులను జ్ఞాపకం చేసుకోవడం ఆశీర్వా దరకరమని దేవుడు చెప్పిన మాటలను జ్ఞాపకం గుర్తుచేసుకోవాలన్నారు. మరియసెల్వం చేసిన సేవలు ఆమె కుటుంబ సభ్యులకు ఆశీర్వాదకరంగా ఉంటాయన్నారు.మరియా సెల్వం చేసిన సేవలకు కొనసా గింపుగా ఈరోజు బిషప్ థామస్ దహించు అగ్నిమినిస్ట్రీస్ ద్వారా చేస్తున్న సేవలకు కొనసాగింపుగా బిషప్ థామస్ దహించు అగ్నిమినిస్ట్రీస్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా జరుగుతు న్నాయన్నారు. ఎపి లిడ్‌క్యాప్‌ఛైర్మన్ రాజవేఖర్ ఎపి ఎస్‌సిఎంఎఫ్‌సి మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్ ఎఐసిసి అధ్యక్షులు జాన్‌బెన్నీ లింగం పాస్టర్ జయశీలన ప్రొఫెసర్ ఎంజోసఫ్ పారిశ్రామికవేత్త క్రిస్టోఫర్ బంధుమిత్రులు, ఇతర క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా 500 మంది ఆటోడ్రైవర్లకు ఉచితంగా బట్టలను పంపిణి చేసారు.విచ్చేసిన వారందరికి విందుభోజనం ఏర్పాటు చేసారు.

## తైక్వాండో అండర్ 19 విజేత సాయిదీప్తిని అభినందించిన మేయర్



ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో ఎస్‌జిఎఫ్ఐ 7న నిర్వహించిన అండర్ 19 తైక్వండో పోటీలలో ఆరిలోవ సెయింట్ ఆన్స్ హై స్కూల్ ప్రాంగణంలో బాబా తైక్వండో అకాడమీలో శిక్షణ పొందుతున్న సాయిదీప్తి అండర్ 40 కెజీల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడంతో బుధవారంనగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి సాయి దీప్తిని అభినందించారు. అదే ఉత్సాహంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కోచ్ షేక్ అలీ, కోచ్‌లు జి. ఈశ్వర్, ఎమ్ డి ఖ్వాజ పాల్గొన్నారు.

## డిప్యూటి డివిజనల్ కో ఆర్డినేటర్‌గా ఆదినారాయణ ఎన్నిక

-ఘన సన్మానం చేసిన న్యూకోచింగ్ కాంప్లెక్స్ కార్మిక సోదరులు



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ కార్మిక నాయకులు పి.ఆదినారాయణ జాయింట్ జనరల్ సెక్రటరీ శ్రామిక యూనియన్ అలాగే ఉద్యోగ రీత్యా, సీనియర్‌సెక్షన్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ డిపార్టెంట్‌లో పనిచేస్తున్న పి.ఆదినా రాయణ ఈస్ట్‌కోస్ట్ రైల్వేశ్రామిక్‌యూనియన్ జనరల్ సెక్రటరీ పికె పట్నాహని ఆశీర్వాదంతో డిప్యూటీ డివిజనల్ కో ఆర్డినేటర్‌గా ఎన్నికయినందున న్యూ కోచింగ్ కాం ప్లెక్స్ సోదరులంతా కలిసి ఘన సన్మానం చేసారు. ముఖ్య అతిథులుగా డిజిటల్ కోఆర్డినేటర్ పివిజె రాజు, ఎఐఆర్‌ఎఫ్‌జోనల్ సెక్రటరీ దామో దర్, సీనియర్ డిఇఇ(జి) ఎంఎస్‌ఎన్ మూర్తి, ఎస్‌ఆర్ సిడిఒ ప్రవీణ్‌భాటి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. శ్రామికయూనియన్లో గత 30 సంవత్స రాలుగా ఎన్నో సేవలు అందించారు. స్టేట్ హెచ్‌ఎంఎస్‌లో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అర్బన్‌బ్యాంక్ డెలిగేట్‌గా పలు సేవలందించారు. కార్మికుల కష్ట,నష్టాల్లో పాలుపంచుకుని ఆర్థికంగా ఆదినారాయణ సహాయపడేవా రని పలువురు ఆదినారాయణ సేవలను కొనియాడారు.ఆ దేవుడు తనకు అవకాశం ఇచ్చినంత కాలం చేయూతనిచ్చిన కార్మికులందరికి ఎల్లప్పుడురుణపడి ఉంటానని ఆదినారాయణ హామీ ఇచ్చారు.

## టిడిపి పూర్వ వైభవానికి కృషిచేద్దాం

-పార్ట ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



టిడిపి పూర్వ వైభవానికి కృషిచేద్దాం అని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి పాశర్లప్రసాద్ పేర్కొ న్నారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యవర్గ సమావేశం పాశర్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానలను, చంద్రబాబును అరెస్టు చేసిన విధానం ప్రజలకు మరింతతెలిసే విధంగా పనిచేసి జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ విజయానికి ద్వారా తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి కృషిచేద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, ఇ.చంరదశేఖర్ రావు, గోటరత్నం, పివిరమణ,డా.విల్లూరి చక్రవర్తి,బొడ్డేటి మోహన్,అబ్దుల్ చిన్నరెహ్మాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు అనాధ శవాలకు అంత్యక్రియలు



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

విశాఖ గాయనీ గాయకుల సాం స్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షులు భయ్యా శ్రీనివాస్, పెట్టాం వెంకటేష్, రెడ్‌క్రాస్ షెల్టర్ లెస్ అసోసియేషన్ ఇంచార్జి ఆవాల మురళీ సారథ్యంలో 3 అనాధ శవాలకు అంత్యక్రియలు జరిపించారు.

## గడపగడపకు ఎంవీవీకు విశేష స్పందన



ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

స్థానిక 10వ వార్డు సుందరయ్య కాలనీలో బుధవారం వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేవో అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తుందని, జగన్ ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, సంక్షేమ పరిపాలన దిశగా ప్రతి ఒక్కరు సంక్షేమ పాలనలో ఆనందంగా ఉన్నారన్నారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో మరలా మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించే దిశగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పతివాడ కనకరాజు, పతివాడ వెంకటలక్ష్మి, చోక్కర శేఖర్, బొండా శ్రీను, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మెలోడి క్రియేటర్స్ 'భక్తి సంగీత కార్యక్రమ' పోస్టర్ ఆవిష్కరణ



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మా దాయ శాఖ కరకచెట్టు పోల మాంబ అమ్మ వారి దేవస్తానంలో శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా ఈనెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు అమ్మవారి ఆలయ ప్రాం గణంలో సాంస్కృతిక సంగీత సేవా సంస్త మెలోడిక్రియేటర్స్ వారిచే నిర్వహించనున్న భక్తిసంగీత విభావరి సంబంధిత గోడపత్రికను దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ సుజాత వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వాహకులను అభినందించారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఇఒ కె.గాయత్రి, మెలోడిక్రియేటర్స్ అధ్యక్షులు సిహెచ్‌వి సత్యనారాయణ, కార్యదర్శి,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.భక్తులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## న్యూఢిల్లీలో కోస్టా కాఫీ 150వ స్టోర్ ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కోస్టా కాఫీ భారతదేశంలోని వాణిజ్య పానీయాల వర్గాలలో కోకా కోలా ప్రముఖ కాఫీ బ్రాండ్ తన 150వ స్టోర్‌ను న్యూఢిల్లీలోని రాజౌరీ గార్డెన్స్‌లో ప్రారంభించినట్లు ప్రకటించింది. తన ఉనికిని విస్తరించడంలో దేశవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులకు అసాధరణమైన కాఫీ అనుభవాలను అందించడంలో దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అని సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇది భారతదేశంలో తన ప్రయాణానికి నాంది పలికిందన్నారు. గత సంవత్సరం దేవయాని ఇంటర్నేషనల్ సహకారంతో కోస్టా కాఫీ భారతదేశంలో గణనీయమైన విస్తరణ ప్రయాణన్ని ప్రారంభించి సుమారు 60స్టోర్లను జోడించిందన్నాడు ఈ ఊపపందుకున్న నేపథ్యంలో కాఫీ దేశంలొని టాప్ 8-10నగరాల్లో కొత్త స్టోర్‌లను ప్రారంభించాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లు కొత్త నగరాల్లో తన ఉనికిని పెట్టుకుందని చెప్పారు.

## రక్తి కట్టించిన సంగీత కార్యక్రమం



జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

స్థానిక మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించే నెలవారి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం జరిగిన సంగీత కార్యక్రమానికి ముందుగా పైడావిద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, కార్యదర్శి డా. రాంబాబు, మండాశృతిరవళి, మండా సుధారాణి, భుజంగరావు జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ప్రముఖ గాయని వంకా (మండా) శృతిరవళి గాత్ర కచేరి జరిగింది. పలు కీర్తనలు అత్యున్నత స్థాయిలోగానం చేసి శ్రోతలను మెప్పించారు. వారికి వయోలిన్‌పై నీలాద్రిరావు, మృదంగంపై ఎఐఆర్ విద్వాంసుడు ధన్వాడ ధర్మారావు, మోర్సింగ్‌పై వెంకటేష్ చక్కటి సహకారం అందించి కచేరి రక్తికట్టించారు.

## ప్రముఖ గాయనీ అప్పియ్యమ్మకు ఘన నివాళి

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నగరానికి చెందిన ప్రముఖ గాయకుడు,మాజీ ఎస్‌బిఐ ఉద్యోగి దెందేటి భూపతిరావు మాతృమూర్తి దెందేటి అప్పియ్యమ్మ (85) జ్ఞాపకార్థ సభ బుధ వారం తాడివీధిలోని భూపతిరావు స్వగృహంలో ఘనంగా జరిగింది. నగరానికి చెందిన పలువురు గాయనీ, గాయకులు పాల్గొని అప్పియ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళారంగానికి ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు.ఈ సందర్భంగా నగరానికి చెందిన గాయనీ, గాయకులు అప్పియ్యమ్మకు పాటలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆమె కుమారుడు దెందేటి భూపతిరావు కుటుంబసభ్యులు, కళా రంగ ప్రముఖులు కొణతాలరాజు, సిహెచ్‌వి సత్యనారాయణ, చెన్నా తిరుమల రావు,మిండి ఇజ్రాయిల్,పిబి ఖాన్, పి.సత్యవతి,బాబ్జి, పల్లా వెంకటేష్, జ్యోతి, జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విందు ఏర్పాటు చేసారు.

## సీగ్రమ్ రాయల్ ఎఐ ఆధారిత ప్రచారం

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రపంచస్థాయిలో క్రికెట్‌తో తమ దీర్ఘకాల అనుబంధాన్ని బలోపేతం చేసుకుంటూ, సీగ్రమ్‌రాయల్ స్టాగ్ ఒక విన్నూత్నమైన లీనమయ్య ఎఐ-ఆధారిత అభిమానుల అనుభవాన్ని 'ఏ బిలియన్ ఫిల్మ్స్ ఫర్ ఎ బిలియన్ ఫ్యాన్స్' (నూరుకోట్ల అభిమానులకోసం నూరు కోట్ల సినిమాలు) విడుదల చేస్తున్నట్టు వెల్లడించింది. భారతదేశం యొక్క అత్యంత ప్రతిభావంతులైన క్రికెటర్లలో ముగ్గురు, జట్టు కెప్టెన్ రోహిత్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ ఈ చిత్రంలో కనిపించనున్నారు. బ్రాండ్ 'లివ్ ఇట్ లార్జ్' ఫిలాసఫీతో సమకాలీకరించడంతో ఎఐ-ఇంటిగ్రేటెడ్ ర్పచారం ప్రతి అభిమాని, ఈ క్రికెటర్లతో కూడిన వ్యక్తిగతీకరించిన చిత్రంలో భాగం అయ్యే అవకాశాన్ని అందిస్తుంది. మీడియా భాగస్వాములైన వేవ్‌మెకర్‌తో భాగస్వామ్యం చేసుకుని ఈ ప్రచారం రూపిందించబడింది.

## స్వదేశీపానీయాల బ్రాండ్ థమ్సప్ నూతన ప్రచారం ప్రారంభం

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

భారతదేశ స్వదేశి పానీయాల బ్రాండ్ థమ్సఅప్ ఇప్పుడు 'తేరే అద్ కా హర్‌షక్ మిఠాయేంగే తూఫాన్‌హైన్, కప్ టు హమ్ హాయ్ ఉఠాయేంగే' అనే ప్రచారాన్ని ప్రారంభించినట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.ఈ ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో దాని అసోసియేషన్ యొక్క మరొక్క అధ్యాయాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈప్రచారం క్రికెట్ అతిపెద్ద అభిమాని, వాయిస్ ఆఫ్ బిలీఫ్ బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూఖ్‌కాన్ తోటీమ్ ఇండియాకు బలమైన మద్దతును ప్రదర్శిస్తుందని, ఈ చిత్రంలో షారూక్‌ఖాన్ ద్విపాత్రాభినయం చేస్తూ, ప్రతి అభిమాని మనసునకు, హృదయానికి ప్రాతనిధ్యం వహించడమే కాకుండా, అంతిమంగామనస్సును గెల్చుకున్న హృదయంతో టీమ్ ఇండియాకు దాని స్పష్టమైన మద్దతును ప్రదర్శిస్తుందని సంస్థ ప్రతినిధి చెప్పారు.

## బ్రో - ది అవతార్ జీ తెలుగులో..

ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

మెగా హీరో సాయిధరమ్‌తేజ్ పుట్టిన రోజు సందర్భంగా, పవన్‌కళ్యాణ్, సాయి ధర్మతేజ్ కలిసి నటించిన సినిమా బ్రో- ది అవతార్‌ను ఈనెల 15 సాయంత్రం ఆరు గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుందని ఈ సినిమాన్ని ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొం దించారని, పవర్ స్టార్ ప్యాక్డ్ యాక్టింగ్తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్ల రాబట్టి బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సీతమ్మధార-2 బ్రాంచ్
యూనియన్ బ్యాంక్ బిల్డింగ్, ఈనాడు ప్రక్కన, సీతమ్మధార, విశాఖపట్నం-530013, ఆంధ్రప్రదేశ్.
స్వాధీనత ప్రకటన
[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ...
రూ. 51,55,367.48 ...
తేది: 11.10.2023 స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్
29-2-35, అమరావతి కాంప్లెక్స్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-20.
ఫోన్: 0891-2567558 / 2563406. ఇ-మెయిల్: ubin0901580@unionbankofindia.bank
డిమాండ్ నోటీసు
సర్ఫేసి చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది
| లోన్ / రుణం స్వభావం | లిమిట్ (రూ.) | మొత్తం బకాయి (రూ.) |
| --- | --- | --- |
| హోమ్ లోన్ | రూ. 35,60,000 | రూ. 11,40,909.23 |
తేది: 02.09.2023, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ బ్యాంక్
సరస్వతి పార్క్ శాఖ
డోర్ నెం.30-15-175, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2732511
స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం
APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ...
తేది : 06-10-2023 ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్
సరస్వతి పార్క్ శాఖ
డోర్ నెం.30-15-175, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఫోన్: 0891-2732511
స్వాధీనత ప్రకటన రూలు 8(1) ప్రకారం
APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)
తేది : 06-10-2023 ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్
అనకాపల్లి శాఖ
స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" (రూలు 8(6)కు నిబంధనల ప్రకారం)
30-10-2023
ప్రాపర్టీ ఐడి నెం.: IDIB322868664
తేది : 11-10-2023 ప్రదేశం : అనకాపల్లి
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

## నిలిచిపోయిన విద్యుత్ సరఫరా స్పందించిన అధికారులు

నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

వేంపాడు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న మెరక గ్రామాలకు జరుగుతున్న విద్యుత్ సరఫరా మంగళవారం రాత్రి నక్కపల్లి శివారు అప్పలపాయకరావుపేట మధ్యలో ఫీడర్ దెబ్బతినడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయాన్ని గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది మండలంలోని అప్పల పాయక రావుపేట, చిన్నదొడ్డిగల్లు మధ్యలో పాడవడంతో ఆ విషయాన్ని గమనించి ఏఈ కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన రైల్వే ట్రాక్ కేబుల్ డ్యామేజ్ పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. దీనివలన 13 మెరక గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ అయింది. స్పందించిన విద్యుత్ సిబ్బందికి మెరక గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

## జిల్లాలోని లైబ్రరీలకు రూ.79 లక్షల నిధులు మంజూరు

### లైబ్రరీలకు మహర్దశ -కూనవరం లైబ్రరీకి రెండు లక్షల 50 వేలు నిధులు మంజూరు

కూనవరం, అక్టోబర్11, ప్రభాతవార్త



జిల్లాలోని లైబ్రరీలకు మహర్దశ పట్టనుంది. అల్లూరి జిల్లాలోని 21 లైబ్రరీలకు గాను నీతి ఆయోగ్ నిధుల నుంచి రూ.79 లక్షల నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ నిధులను ప్రస్తుతం ఉన్న లైబ్రరీ భవనాల మరమ్మత్తు లాంటి సివిల్ పనులకు, పెయింటింగ్, బల్లలు తదితర పనులకు ఖర్చు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన పనులను సైతం ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. ఇప్పటికే ఎస్టిమేట్స్ కూడా పూర్తి చేసినట్లు అధికారులు సూత్ర ప్రాయంగా తెలిపారు. అలాగే ఈ పనులు పూర్తి అయిన అనంతరం లైబ్రరీ భవనాలను అభివృద్ధిపరిచేందుకు ఫర్నిచర్, విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, ఇంటర్నెట్ సౌకర్యం లైబ్రరీలో ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే 21 లైబ్రరీలకు సంబంధించిన మంజూరు అయిన నిధులు ఈ విధంగా ఉన్నాయి. కూనవరం లైబ్రరీకి రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు కాగా, వాటిలో 1,50,000 లైబ్రరీ భవనానికి సంబంధించిన మరమ్మత్తు పనులకు, 50,000 రంగులకు, 50,000 బల్లల తదితర పనులకు ఖర్చు చేయనున్నారు. ఇక మిగిలిన లైబ్రరీలకు గాను మంజూరైన నిధులు అడ్డతీగల లైబ్రరీ కు రూ.3 లక్షలు, చింతపల్లి లైబ్రరీకి నాలుగు లక్షల రూపాయలు, చింతూరు లైబ్రరీకి మూడు లక్షల 38 వేల రూపాయలు, దేవీపట్నం లైబ్రరీకి నాలుగు లక్షల రూపాయలు, దుబ్రిగూడ లైబ్రరీకి 3 లక్షల రూపాయలు, పట్నం లైబ్రరీకి నాలుగు లక్షల 50 వేలు, జి.మాడుగుల లైబ్రరీకి రెండు లక్షల ఏడు వేల రూపాయలు, గంగవరం లైబ్రరీకి రూ.3,99,600, హుకుంపేట లైబ్రరీకి నాలుగు లక్షల రూపాయలు, కొయ్యూరు లైబ్రరీకి 5 లక్షల రూపాయలు, మారేడుమిల్లి లైబ్రరీకి 3 లక్షల 50 వేల రూపాయలు, మునిసింగ్ పుట్ కు 3 లక్షల రూపాయలు, నెల్లిపాక లైబ్రరీకి 1,60,000 రూపాయలు, పాడేరు లైబ్రరీకి 11 లక్షల 50 వేల రూపాయలు, పెదబైలు కు 1,50,000 రూపాయలు, రాజవొమ్మంగి లైబ్రరీకి 3 లక్షల రూపాయలు, రంపచోడవరం లైబ్రరీకి 3 లక్షల రూపాయలు, వి ఆర్ పురం లైబ్రరీకి నాలుగు లక్షల 50 వేలు, వై రామవరం లైబ్రరీకి 3 లక్షల 888 వేల రూపాయలు, అరకు వాలి లైబ్రరీకి నాలుగు లక్షల పదివేల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ నిధులు సివిల్ వర్క్స్, రంగులు, బల్లలకు ఖర్చు చేయనున్నారు.

## కేసులకు భయపడేది లేదు.. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

### తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర



అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టిస్తున్న అక్రమ కేసులకు భయపడేదే లేదని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర అన్నారు. బుధవారం అరకులోయలో జరుగుతున్న దీక్ష శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పై బనాయించిన అక్రమ కేసులను నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు కొనసాగుతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 6 లక్షల కోట్లు అవినీతి చేశారని అధికార పార్టీ నాయకుల గగ్గోలు పెట్టారని, వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల గడుస్తున్నా 60 రూపాయలు అవినీతి జరిగిందని నిరూపించలేకపోయిందన్నారు. చంద్రబాబుని ఎందుకు అరెస్ట్ చేశారో సమాధానం కూడా చెప్పలేని పరిస్థితిలో ఈరోజు ప్రభుత్వం ఉందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుని అరెస్టు విషయంలో గంగని మాట్లాడుతూ నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఎత్తుకుపోయారు అని ఆయన ఉపయోగించిన భాష సరైంది కాదని ఖండించారు. చంద్రబాబును పై నైపుణ్యాభివృద్ధి కేసుకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో డబ్బు ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో సిఐడి తేల్చకుండా ఆయన తప్పు చేశారని ఎలా అంటున్నారో అర్థం కావడం లేదన్నారు. ఫైబర్ నెట్ ఏర్పాటులో అవినీతి జరగకపోయినా ఆయన రాజకీయ కక్ష, దురాలోచనతో అక్రమ కేసులను పెడుతున్నారన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని నని గుండె ధైర్యంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ భార్గవ లక్ష్మి, మాజీ సర్పంచ్ జగన్ కుమార్, మాజీ ఎంపీటీసీ కుమార్, పొందొయి తులసితి, వార్డు మెంబర్ సోనాయి గంగమ్మ, తెదేపా నాయకులు పాడి చందు, రాము, సుబ్బారావు బాబురావు, నాగరాజు, మహాదేవ్, కార్యకర్తలు జగబంధు, మధు రాము, బాబురావు, వంతల అప్పన్న దీక్షలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం


అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



అరకులోయ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అరకు వేలి ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అమ్మాయి చదువు ఇంటికి వెలుగన్నారు. కావున బాలికలు బాగా చదువుకుని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి చేరుకోవాలని తెలియజేశారు. అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన అరకు వేలి మండల ఎంఈఓ పి.భారతి రత్నం మాట్లాడుతూ బాలికలు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగినట్లయితే బాలికల పట్ల మరియు మహిళల పట్ల సమాజంలో గౌరవ భావం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండు కళాశాలల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పుష్పరాజు, పట్నాల చలపతిరావు, ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి.సుందరి రాణి సభ్యులు వై విజయలక్ష్మి, అనిత కుమారి, సంధ్య, అన్నపూర్ణ అధ్యాపకులు బి.గురవయ్య పి.డి అప్పారావు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐటీడీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన అధ్యక్షులుగా రాజు

అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఐటీడీపీ వర్కర్స్ యూనియన్ అల్లూరి జిల్లా నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. ఈ ఎన్నికలో నూతన జిల్లా అధ్యక్షులుగా డి రాజు ఎంపికయ్యారు. అలాగే కార్యదర్శిగా కె.డొంబు, ఉపాధ్యక్షులుగా పాంగి జగ్గారావు, సహాయ కార్యదర్శిగా స్వాభి రాంబాబు, కోశాధికారిగా ఎల్బీ సింహాచలంలు ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ నాయకులు ప్రకటించారు.

## 13 ఆదివాసీ గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చాలని బైక్ యాత్ర : బిఎస్పీ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు


నర్సీపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గంలో గల ఆదివాసీ గ్రామాలను ఐదో షెడ్యూల్లో చేర్చాలని ఈ నెల 13న బిఎస్పీ ఆధ్వర్యంలో బైక్ యాత్ర నిర్వహిస్తున్నట్లు బిఎస్పీ ఇన్చార్జ్ బొట్టా నాగరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఆదివాసీలకు నిజంగా స్వాతంత్ర ఫలాలు అందాలంటే తప్పనిసరిగా ఐదో షెడ్యూల్లో చేర్చాలని, ఆ దిశగా ఇప్పటివరకు పరిపాలించిన నాయకులు గానీ, పార్టీలు గాని నియోజక వర్గంలో నివసిస్తున్న ఆదివాసీలు గురించి పట్టించుకోలేదన్నారు. 5వ షెడ్యూల్లో చేస్తే ఈ నాయకులకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. షెడ్యూల్లో చేర్చకుండా అడ్డుకుం టున్నారన్నారు. ఇక నుంచి ఆటలు సాగవని, తప్పకుండా చేర్చాలని లేకపోతే బిఎస్పీ పార్టీ ఎంత దూరమైనా వెళ్లి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కావున ఈ నెల 13న జరిగే బైక్ యాత్రకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారి టీలందరు సంఘీభావం తెలియజేస్తూ విజయవంతంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజవర్గం కన్వీనర్ గంగాధర, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## హొట్టహాసంగా హాలివుడ్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం

గాజువాక అక్టోబర్ 11,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డ్ కొత్త నక్కవాని పాలెంలో హాలివుడ్ ఎగ్జిబిషన్ హొట్టహాసంగా ప్రారంభమైంది. బుధవారం విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సుమారు నెల రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ ఉంటుందని, సరసమైనా ధరలకు వస్త్రాలు, అలంకరణ వస్తువులు దొరుకుతాయని, పిల్లలు ఆడుకొనేందుకు జైంట్ వీల్ తదితర ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత టీడీపీ నాయకులు నక్క లక్ష్మణరావు,రామోహన్ నాయుడు, మిత్తిరెడ్డి శంకర్, మాత శ్రీను, జోగి,జయశంకర్, ఎగ్జిబిషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం



నర్సీపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో బుధవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవంను గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు మంచి ఆలోచనలతో నడవడికను అవలంభించాలని కోరారు. ప్రధానమంత్రి చెప్పిన నినాదం బేటి బచావో, బేటీ పడావోను వివరించారు. ముఖ్యంగా బాల్యవివాహాలు, ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని కోరారు. గ్రంథాలయంలో పుస్తకాలు చదివి జ్ఞానాభివృద్ధి పెంపొందించుకోవాలన్నారు.

## జిల్లాకు 9640 ఓటింగ్ యంత్రాలు పరికరాలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,అక్టోబర్11, ,ప్రభాతవార్త

జిల్లాకు 9640 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర పరికరాలు వచ్చాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేసారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈవిఎంలను డిగ్రీ కాలేజీ సమీపంలో కట్టుదిట్టమైన భద్రతతో గొడౌన్లో భద్రపరిచామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3700 బ్యాలెట్ యూనిట్లు 2640 కంట్రోల్ యూనిట్లు, 3100 వివిపాట్లు వచ్చాయని చెప్పారు. అన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేశామని చెప్పారు. వీటిలో 36 సక్రమంగా పనిచేయడం లేదన్నారు. ఈనెల 16 వతేదీన మరొక సారి పరిశీలిస్తామని, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన వచ్చున్నారు. ఈవి ఎం ఓటింగ్ యంత్రాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో ఉన్న మూడు నియోజక వర్గాల్లో 1021 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. పాత పోలింగ్ కేంద్రాలు 1008 ఉన్నాయని కొత్తగా 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1021 పోలింగ్ కేంద్రాలలో 3,54,225 మంది పురుషుల ఓటర్లు, 3,80,213 మంది మహిళా ఓటర్లు, 34 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నారన్నారు. 40 వేల మంది శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, 24 వేల మృతి చెందిన ఓటర్లును ఓటరు జాబితా నుండి తొలగించామని పేర్కొన్నారు. 27,737 ఫారం 6,25,427 ఫారం 7,51,197 ఫారం 8లను సేకరించామని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డి.ఆర్.ఓ.పి. అంబేద్కర్, వివిధ రాజకీయ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ కోసం అర్హులకు ఆహ్వానం

గాజువాక, అక్టోబర్ 11, ప్రభాతవార్త

హెచ్‌పీసీఎల్ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్‌డీఐ) విశాఖపట్నం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్డిఐ సీనియర్ మేనేజర్ పల్లి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇండస్ట్రియల్ వెల్డర్, పైప్ ఫిట్టర్, ఫైర్ అండ్ సేఫ్టీ, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్, ఆర్క్ వెల్డింగ్, రిటైల్ సేల్స్ అసోసియేట్, ఆఫీస్ అసిస్టెంట్ తదితర కోర్సుల్లో ప్రవశాలకు దరఖాస్తులు కోరుతున్నామని తెలిపారు. శిక్షణ కాలంలో అర్హత కలిగిన అభ్యర్థులకు హాస్టల్ సౌకర్యం కలిపిస్తారు. 10వ, ఐటిఐ,డిగ్రీ వరకు విద్యార్హత అర్హత కలిగి 18 నుండి 27 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఎన్ఎస్ డీసీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తి అర్హత ఉన్నవారు 7981336432, 9652871144 నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్ఎస్‌డీసీ కోర్సుల్లో చేరేందుకు నిరుద్యోగ యువత కోసం అక్టోబర్ మూడో వారంలో మల్కాపురం, సమీప ప్రాంతాలలో ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఈ ఉచిత అవగాహన శిబిరానికి హాజరుకావచ్చు అని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో పైన పేర్కొన్న కోర్సుల్లో నైపుణ్య శిక్షణ పూర్తి చేసిన శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎస్డిఐ నైపుణ్య శిక్షణలు, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లను నిర్వహిస్తోందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఎస్ డిఐ ద్వారా వేలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారి మంచి భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. సరైన ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత వీలైనంత త్వరగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తక్కువ వ్యవధిలో అభ్యర్థులకు అధునాతన ల్యాబొరేటరీలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణను అందజేస్తామని, మూల్యాంకనాన్ని విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత వారికి ఎన్ఎస్‌డిసి ధృవీకరణను అందజేస్తామని ఆయన అన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఆసక్తి గల యువత వెంటనే తమను సంప్రదించాలని తెలిపారు.

## 71వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక అక్టోబర్ 11,ప్రభాతవార్త



జీవీఎంసీ 71వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ రాజాన రామారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ శ్రీనగర్ రామాలయం ఆర్చి దరి 9 లక్షలతో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణం, శ్రీరామ్ నగర్లో 9.50 లక్షలతో సీసీ రోడ్ల కాల్వల నిర్మాణం ఉప్పర కాలనీ యందు 18 లక్షలతో కమ్యూనిటీ హాల్ కంపౌండ్ వాల్, రిటైనింగ్ వాల్ నిర్మాణం, అరుణోదయకాలనీ యందు 15 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం, దిబ్బపాలెం పైడితల్లి అమ్మవారి గుడి వెనుక 19.50 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ ల నిర్మాణఓ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, సచివాలయం సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,జీవీఎంసీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంగిస్తే గుర్తింపు రద్దు చేస్తాం.. ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు హెచ్చరిక



మాడుగుల, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బాలల హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు సెలవు దినాలలో ప్రైవేట్, ఎఈడెడ్ పాఠశాలలో తరగతులు నిర్వహిస్తే ఆయా పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఎంఈఓ బి దేవుడమ్మ హెచ్చరించారు. ఈ మేరకు ఈనెల 10వ తేదీన కమిషన్ ఉత్తర్వులు జారీ చేసినట్టు బుధవారం ఆమె తెలిపారు. సెలవు రోజులైనా రెండో శనివారం ఆదివారం, పర్వదినాల్లో పాఠశాలలు నిర్వహించరాదని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరుతో నిర్వహించరాదని పేర్కొన్నారు ఈ నిబంధనలు ఆయా యజమాన్యాలు ఉల్లంఘిస్తే వాటి గుర్తింపు రద్దు చేస్తామన్నారు ఈ మేరకు ఆయా పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు.

## సిబ్బంది పాడి రైతులకు అందుబాటులో ఉండాలి : సహాయ నరసింహులు

మాడుగుల, అక్టోబర్ 11, ప్రభాతవార్త



పశు వైద్య అధికారులు, పశుసంవర్ధక సహాయకులు, గోపాల మిత్రులు, పారా వెట్స్, అగ్రి ల్యాబ్ సిబ్బంది అంతా రైతు భరోసా కేంద్రంలో పాడి రైతులకు అందుబాటులో ఉండాలని పశు సంవర్ధక శాఖ పాడేరు డివిజన్ సహాయ సంచాలకులు డా.సి. హెచ్. నరసింహులు ఆదేశించారు. బుధవారం ఆయన మాడుగుల చీడికాడ మండలాలలోని పశు వైద్యాధికారులు, పారా వెట్స్, పశు సంవర్ధక సహాయకులు, గోపాల మిత్రలు, ల్యాబ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అంతా ప్రతి రైతు భరోసా కేంద్రాలలో పాడి రైతులకు అన్నివిధాల అందుబాటులో ఉండి నిరంతరం వైద్య సేవలందించి, పాల ఉత్పత్తి పెరుగుదలకు సహకరించాలన్నారు. అనంతరం మాడుగులలోని నియోజక వర్గ స్థాయి పశు సంవర్ధక శాఖ ల్యాబ్‌ను, ఏరియా పశువైద్య శాలను, గోటివాడ అగ్రహా రంలోని రైతు భరోసా కేంద్రం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఏరియా పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.


## గ్రామ గ్రామాన జగనన్న అరోగ్య సురక్ష శిబిరాలు : డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

మాడుగుల,అక్టోబర్11, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజా వారి ఆరోగ్యానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు బుధవారం ఆయన దేవరపల్లి, కే కోటపాడు మండలంలోని మామిడిపల్లి, సచివాలయాల్లోని జరిగిన సురక్ష కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దగ్గరకే, మన గ్రామానికే డాక్టర్లు వచ్చి తనిఖీ చేసిన తర్వాత 14 రకాలు టెస్టులు ఇక్కడే చేస్తూ, రోగికి ఏ మాత్రలు అవసరమో, ఏ ఇంజక్షన్ ఇవ్వాలో అని 105 రకాల మందుల్ని తీసుకొచ్చారన్నారు. మొట్టమొదటిసారిగా ఇటువంటి ఆలోచన ఇప్పటివరకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయనే లేదని, సంక్షేమ కార్యక్రమాన్ని గత నాలుగు సంవత్సరాలుగా అమలు చేసుకుంటూనే పెన్షన్ కావచ్చు, చేయూత కావచ్చు, అమ్మఒడి కావచ్చు, ఆసరా కావచ్చు, వాహన మిత్ర కావచ్చు, జగనన్న సున్న వడ్డీ కావచ్చు, చేదోడు కార్యక్రమం కావచ్చు, ఇలా అనేక కార్యక్రమాలను పార్టీలుకతీతంగా నాలుగున్నర సంవత్సరాలుగా సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా నేరుగా ఒక రూపాయి ఖర్చు కానీ, ఒక రూపాయి లంచం మాట లేకుండా అందరికీ తలుపుతట్టి ఆప్యాయంగా పలకరించి పథకాలను అందిస్తున్నామన్నారు. వైద్య సేవలకు కోసం వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, దగ్గరకు చేర్చుకోవాలని వైద్యులకు మంత్రి చూచించారు. జెడ్పీటీసీ కర్రీ సత్యం, ఎంపీపీలు కిలపార్తీ రాజేశ్వరీ భాస్కరరావు, రెడ్డి జగన్ మోహన్, వైద్యాధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చొరవతో గ్రామీణ ప్రాంతానికి రోల్ మోడల్‌గా విద్యుత్ ఉపకేంద్రం

మాడుగుల,అక్టోబరు11, ప్రభాతవార్త



దేవరపల్లి మండలంలోని తారువ గ్రామ పరిసరాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ ఉపకేంద్ర నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు 3.5 కోట్లు రూపాయలు మంజూరు చేయించారు. బుధవారం విద్యుత్ అధికారులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఉప కేంద్రానికి టెక్నికల్ చార్జింగ్ టెస్టింగ్ నిర్వహించి పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణం వల్ల తారువతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎస్ ఇ ఆపరేటర్ ఎల్. మహేందర్ నాథ్, ఈఈ ట్రాన్స్ఫార్మర్ ఎం.శ్రీనివాస రావు, అనకాపల్లి జిల్లా ఈ ఈ మీటర్ ప్రొటెక్షన్ చెల్లుబాబు, వివిధ విభాగాల ఈఈ లు ఎం.సత్య రావు, పి.వేణుగోపాల్, యు.గౌరీ ప్రసాద్, స్థానిక ఏ.ఈ శంకర్రావు, తదితర విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## 13న శుక్రవారం జి.మాడుగులలో స్పందన

పాడేరు అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ శుక్రవారం జి.మాడుగులలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. జి.మాడుగుల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10గం.కు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. స్పందన అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. జి.మాడుగులలో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించి పాడేరులో స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## 37వ అంతరాష్ట్ర, జాతీయ ఆర్చరీ క్రీడా పోటీలకు ఎంపికైన జి.బైరాగినాయుడు

పాడేరు,అక్టోబర్11, ప్రభాతవార్త



37వ అంతరాష్ట్ర, జాతీయ క్రీడా పోటీలు ఈ నెల 24వ తేదీ నుండి వచ్చేనెల 9వ తేదీ వరకూ గోవా రాష్ట్రంలో క్రీడా పోటీలు జరగనున్నాయని అల్లూరి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జిల్లా అధికారి ఎ.జగన్మోహనరావు పేర్కొన్నారు. ఈ పోటీలకు పాడేరు పట్టణం సుండ్రుపుట్టుకు చెందిన జి.బైరాగి నాయుడు జాతీయ ఆర్చరీ క్రీడా పోటీలకు ఆంధ్ర రాష్ట్రం నుంచి పాల్గొనేందుకు వెళుతున్నారని అయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పీఓ వి.అభిషేక్‌లను కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బైరాగినఅయుడును కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు ఎ.సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే విద్యార్థుల తల రాతలు మారతాయి: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,అక్టోబర్11,ప్రభాతవార్త



చదువుతోనే తలరాతలు మారతాయని గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మెరుగైన విద్యను అందిస్తామని ఐటిడిఏ పీఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, తలిదండ్రులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో బుధవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులు అనంతరం ప్రత్యేక బోధనా తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. 117 ఆశ్రమ పాఠశాలల నుండి 30 మంది బాలికలను, 22 మంది బాలురను ప్రత్యేక శిక్షణకు ఎంపిక చేసామన్నారు. బాలికలకు గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలోను, దిగు మోదాపుట్టు బాలుర ఆశ్రమ పాఠశాలలోను ప్రత్యేక బోధన అందిస్తామన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రామాలు అమలు చేసిన విద్యతోనే గిరిజన కుటుంబాలు అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రతీ వారం శిక్షణా తరగతులు పరిశీలిస్తామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, ఏటిడబ్ల్యూ ఓ సందర్శిస్తారన్నారు. పదికి పది ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మారిక వలసలో ఐఐటి, నీట్, శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుండి 9వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సవాలుగా తీసుకుని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. వినూత్న కార్యక్రమానికి తలిదండ్రులు సహకారం అందించాలని కోరారు. పండగలకు విద్యార్థులను ఇంటికి తీసుకుని వెళ్ల వద్దని సూచించారు. నేను మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చానని చదువుతోనే తన మారిందన్నారు. ప్రతీ విద్యార్థి బాగా చదువు కోవాలని చెప్పారు. విద్యార్థులకు పెన్నులు, చదువే వెలుగు అనే పత్రాలను పంపిణీ చేసారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, ఏబేడబ్ల్యూ ఓ.ఎల్.రజని, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అలుపెరగని బాటసారి అవంతి

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం అడవివరం 04 (సింహాచలం) సచివాలయం కోడ్ 10866528 - 11న బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడవి వరం 04 సింహాచలంలో రెండవ రోజు గడప గడపకు మన కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు విచ్చేసిన అవంతికి అడుగడుగునా సాదర స్వాగతం పలకడం జరిగింది. రెండవ రోజు పర్యటనలో భాగంగా అవంతి అడవివరం 04 సింహాచలం సచివాలయం పరిధి లో (12క్లస్టర్లు) లలో 658 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై ప్రజలు అభిప్రాయం అవంతి అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో యంయల్ఏగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. అడవివరం 04 పంచాయతీ పరిధిలో గల ఆకులవీధి - ప్రియా గార్డెన్స్ - శిడగం పేట - స్వామి కళ్యాణ మండపంలలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడగగా అవంతి దృష్టిలో ఆకులవీధిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, ప్రియ గార్డెన్‌లో, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, స్థలం ఉంది సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, జంగల్ల కోలనీ, సాయి నగర్ కోలనీ, ప్రదాన రహదారికి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, సిడగం పేట, స్వామి కళ్యాణ మండపం నుంచి ఆకులవారి వీధి వరుకూ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వ పరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విని త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సమస్యలు విని పరిష్కారంకి శ్రీకారం చుట్టిన అవంతికి స్థానికులు సంతో షంతో ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వార్డు వైసిపి శ్రేణులు సచివాలయం కన్వినర్‌లు గృహ సారథులు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వెలుగు వివోలు కలెక్టర్ కార్యాలయం ముట్టడి

పాడేరు,అక్టోబర్11,ప్రభాతవార్త



ప్రభుత్వం దిగి రాకపోతే మనమే ప్రభుత్వానికి దించుదామని ఆరు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని సమస్య పరిష్కారం చేసేంతవరకు వెలుగు వివో ఎలా పోరాటం ఆపేది లేదని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆఫీసు ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఐకెపిలో పని చేస్తున్న వెలుగు వివిఓలఓలా సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని 36 గంటల ఐటీడీఏ ముందు వంటావార్పు చేసిన ప్రభుత్వ స్పందించకపోవడం దుర్మార్గమని సాకిరి చేయించు కుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కాలపరిమితి సర్కిల్ వెంటనే రద్దు చేయాలి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి బకాయి పడ్డ జీతాలు వెంటనే చెల్లించాలి కార్మికుల కనీస వేతనాలు 26,000 అమలు చేయాలి అధికారుల వేధింపులు వెంటనే ఆపాలి అనారోగ్యంతో వివిఓల కుటుంబాలకు ఉపాధి అవకాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పై డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన పిడి బయటకు వచ్చి వినతి పత్రం తీసుకొని సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వివరించారు. ఏపీఎంలు సీసీలు వేధింపుల పైన స్పందించిన పీడీ శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వ్యక్తిగతంగా తమకు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. కలెక్టర్ ప్రాంగణంలో ఉన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని బయటికి వచ్చి తమ సమస్యపైన మాట్లాడాలని డిమాండ్ చేయగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం కాబట్టి ప్రభుత్వం దృష్టికి నేను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు వివోఏల సంఘం అధ్యక్ష కార్యదర్శులు భాను, రాజ్ కుమార్, ఎల్ సుందర్రావు 11 మండలాల జిల్లా మొత్తం నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పాడేరు,అక్టోబర్11,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు బుధవారం కళాశాలలో మహిళా సాధికారిక సంస్థ డబ్ల్యూఈసి, జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. దీనిలో భాగంగా మహిళా సాధికారిక కన్వీనర్ ఎం.అశ్విని రెడ్డి మాట్లాడుతూ మహిళల హక్కులు బాధ్యతలు గురించి వివరించారు. డిగ్రీ స్థాయిలో ఉన్న విద్యార్థులు పాఠశాలలో ఉన్న బాలికలకు మార్గదర్శకత్వాన్ని అందించాలని విద్యార్థులకు సూచించారు. మహిళా సాధికారిక మెంబర్ డా.ఎస్.చంద్రకళ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం థెంను ఇన్వెస్ట్ ఇన్ గర్ల్స్ రైట్స్ అవర్ లీడర్ షిప్ అవర్ వెల్ బీయింగ్ అని, బాల బాలికలకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కుమారి సిహెచ్ అనిత మాట్లాడుతూ ఆడపిల్లల హక్కుల పరిరక్షణకు నాయకత్వ లక్షణాలు, సౌకర్యవంతమైన జీవనానికి బాధ్యత వహించడమే అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఈ సంవత్సరం ఉద్దేశం అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.రమేష్ జి.గౌరీ శంకర్ మహిళా సాధికారిక మెంబర్స్ డా.సునీత రాధాకుమారి ఇవి జయలక్ష్మి సౌజన్య వారిజా ప్రసన్న జీవన జ్యోతి హిమబిందు లావణ్య పివి జయలక్ష్మి పాల్గొన్నారు.

## విస్తృతంగా పర్యటిస్తున్న కోడాసింహాద్రి అభిమానులు

పాడేరు,అక్టోబర్11,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలో గలగండ, గంపరాయి, గసాబు, తూరకల వలస తదితర గ్రామాల్లో మాస్టారు అభిమానులు సింహాద్రి మాస్టారు బయోడేటా మరియు చేసిన సామాజిక సేవ కార్యక్రమాలు, ఆదివాసి ఉద్యమాల నేపథ్యం కలిగిన కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామాల యువకులు, పెద్దలు, మహిళలు పూజారి చిన్నమ్మి, దొనమ్మ, లక్ష్మమ్మ జన్నీ స్వామి మాట్లాడుతూ సామాజిక చైతన్యం కలిగిన సేవ దృక్పథం కలిగిన ఉద్యమ నేపథ్యం కలిగిన ఆదివాసి ఉద్యమనేత కోసం మేమందరం మాస్టారు కోసం పనిచేస్తామన్నారు. యూత్ కమిటీ ప్రతినిధులు కిముడు రవికాంత్ నాయుడు, కటారి బాబీ, కొర్ర కిరణ్, కొర్ర భగవాన్, గడుగు శంకర్, పంతాల కుమార్, తాంగుల విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం విశాఖ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా విశాఖ పార్లమెంటరీ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు ఈకార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం కారా ్యలయంలో నిర్వహించిన టీడీపీ, జనసేన, సిపిఐ పార్టీల అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు గూర్చి అందరికీ తెలిసిందే ఏదైతే 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి , 14సంవత్సరాలు ముఖ్యమంత్రి చేసి ప్రతిపక్షనేతగా అనుభవం ఉన్న నారా చంరదబాబునాయుడు అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న జనసేన అధిపతి పవన్‌కళ్యాణ్ మద్దతు తెలుపుతూ టీడీపీ జనసేన పార్టీ , సిపిఐ పార్టీలు కలిసి ఉమ్మడి జేఏసీ కమిటీని ఏర్పరచుకొని రాబోయే రోజుల్లో చేయవలసిన కార్యాచరణ చర్చిండం జరిగింది. ఈ రోజు జనసేన పార్టీ నుంచి సిపిఐ పీర్టీ నుంచి టీడీపీ నాయకులు నుంచి నాయకులు వారివారి ఉద్దేశాలు చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని ముందుకు వెళ్ళడం జరుగుతుంది. అక్రమంగా అరెస్టు అయిన చంద్రబాబునాయుడుని పరామర్శించడానికి పవన్‌కళ్యాణ్‌కు విజయవాడ నుంచి కనీసం ల్యాండ్ అవ్వడానికి కూడా పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు అయినా రోడ్డు పై తను వస్తానని చెప్పి రోడ్డు మార్గంగా వస్తుంటే ఆ మార్గంలో కూడా పవన్ కళ్యాణ్‌ని ఆపి ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు. అంతేగాక విశాఖలో హౌస్ వైఫ్ మహిళలు ఒక గ్రూపు గా చేరి చం ద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా ర్యాలీ ని ఏవిధంగా ఇబ్బందులు పెట్టారు అనేది అందరికీ తెలుసు. అంతేగాక ఐటీ రంగంలో మంచి ఉద్యోగాలు చేస్తున్న ఏదైతే చంద్రబాబునాయుడు ఐటి పరిశ్రమ వల్ల లబ్ధిపొందినవారు స్కామ్ జరిగిందని చెపుతున్న స్కామ్ 300కోట్లని ఆ సొమ్ము మా జీతాలు నుంచి భరిస్తాం ఆయనను వదిలేయండి అని కోరడం జరిగింది అంటే ఏ మేరకు చంద్రబాబు నాయుడ కి మద్దతు ఉందో ఈరకంగా తెలుస్తుంది. మనం ఆ రోజే చెప్పుకున్నాము చంద్రబాబునాయుడు అరెస్టు చేసిన రోజు బ్లాక్ డేగా ఎప్పటికైనా న్యాయం గెలుస్తుంది. ధర్మం గెలుస్తుంది కచ్చింతంగా చంద్రబాబు నిర్దోషిగా విడుదలై ముఖ్యమంత్రి అయితీరుతారని తెలిపారు. జనసేన, సిపిఐ పార్టీలు ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అనగా ధరల పెంపు కబ్జాలు ఇతర ఇతర హింసకాండలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవల రాష్ట్రంలో ఒక సెన్సేషనల్ విషయం దొంగ ఓట్లు సాక్షాత్తు ఎలక్షన్ కమిషన్ ఏపీ రాష్ట్రంలో 27లక్షల పైగా దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పడం ఎంతో ప్రమాదకరమైన విషయం కాబట్టి మూగు పార్టీలు జేఏసీ కమిటీ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏదైతే చేర్పించవలసిన ఓటర్లు చేర్పించడం ఓట్లను తీసివేయడం చాలా పకడ్బందీగా ఓటర్లు జాబితా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఈ రకంగా తెలియజేస్తున్నాం చంద్రబాబు అరెస్టు అవ్వడం తనకు తెలియదని ఒక పెద్ద జోక్ వేశారు జగన్మోహన్‌రెడ్డి అని, అరెస్టు అయిన సంగతి తెలియదని హేళనగా మాట్లాడటం చాలా అన్యాయం అన్నారు ఇది ఈ సెంచరీకే బెస్ట్ జోక్ గా చెప్పవచ్చు మాయమాటలు చెప్పి హామీలు అమలు చేశామని చెప్పి ఒక్క హామీ కూడ అమలు చేయకుండా మద్యపానం నిషేధం కానీ అమ్మఒడి కానీ ఏదైనా ప్రతి హామీలను ఏ ఒక్కటైనా పూర్తి చేయకుండా 99 శాతం పూర్తి చేయమనడం హాస్యాస్పదం ఒక్క ఛాన్స్ ఇవ్వండి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ వచ్చిన జగన్‌రెడ్డికి ఇప్పుడు ప్రజలు బై బై జగన్ బై బై జగన్ అనే చెప్పే పరిస్థితి వచ్చింది మరోకసారి ఈసమావేశానికి హాజరైన జనసేన, సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీనివాసరావు, జోన్1 ఇన్చార్జి దామచర్ల సత్య మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ , విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ జనసేన నాయకులు, శివశంకర్ కోన తాతారావు, పంచకర్ల రమేష్, పంచకర్ల సందీప్, పసుపులేటి ఉషాకిరణ్ సిపిఐ నాయకులు పైడి రాజు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించిన ఆడారి

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన బాధితులను బుధవారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపీ సూక్ష, చిన్న, మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ పరామర్శించారు. సొంత ఖర్చులతో కిమ్స్ ఐకాన్ అసుపత్రిలో చికిత్స చేయించేందుకు బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. జీవీఎంసీ పరిధి 58వ వార్డు ములగాడ ప్రాంతానికి చెందిన సుమారు 14మంది గాజువాకలోని ఒక రెస్టారెంట్లో కలుషిత ఆహారం తిని అస్వస్థత కు గురుయ్యారు. ఈమేరకు బుధవారం ఆడారి ఆనంద్‌కుమార్ ములగాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈనేపథ్యంలో ఆయన వైద్య ఆరోగ్య, రెవెన్యూ శానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. తీవ్ర అస్వస్థతకు గురైన నలుగురిని కేజీహెచ్‌కు తరలించేందుకు అధికారులు సూచించగా బాధిత కుటుంబ సభ్యులు అంగీకరించని నేపధ్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ చొరవ తీసుకొని తన సొంత నిధులతో కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గుడివాడ గురునాథరావు జయంతి

7వ పేజీ తరువాయి..

ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్కు దరి ఉన్న గుడివాడ గురునాథరావు విగ్రహానికి ఉపముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆ తర్వాత గురునాధరావు తనయుడు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ గురునాధరావు హయాంలో అనేకమంది ఔత్సాహిక కార్యకర్తలను నాయకులుగా తయారు చేశారని అన్నారు. ఆయన శిష్యరికంలోనే తాను కూడా రాజకీయంగా ఎదిగి ఇంతటి వాడినయ్యానని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా అక్కడ గురునాధరావు మార్కు మార్కు అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ముఖ్యంగా పేదవాళ్లకు విరివిగా ఇళ్లు మంజూరు చేసి వారి గుండెల్లో గురునాధరావు నిలిచిపోయారని ముత్యాలనాయుడు కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఆయన ఎప్పుడూ అండగా నిలబడేవారని తన రాజకీయ చతురతతో మహా మహా నాయకులను మెప్పించి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు రాబట్టగలిగేవారని ఆయన అన్నారు. ఆయన కలలను ఎప్పటికీ కొనసాగిస్తామని ఆయన ఆలోచనలను సజీవంగా ఉంచే కార్యక్రమాలను చేపడతామని ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు చెప్పారు. రాష్ట్రపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ తన తండ్రి గుర్నాధరావు ఎమ్మెల్యేగా మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంతానికి ఎనలేని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు శివారు ప్రాంతాలైన ఆరిలోవ, హనుమంతువాక తదితర ప్రాంతాలు ఎంతగానో అభివృద్ధి చెందడానికి గుర్నాధరావు వేసిన పునాది కారణమని అన్నారు. ఆయన తీసుకున్న ముందు చూపు నిర్ణయాలు అనేక ప్రాంతాల అభివృద్ధికి దోహదపడ్డాయని అమర్నాధ్ చెప్పారు. తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించే అవకాశంతనకు దక్కిందని ఆయన ఆశయాలను ఆలోచనలను తప్పకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. తన తండ్రి అనుచరులు సహచరులు తన వెన్నంటి ఉన్నారని వారి అనుభవం తనకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కేక్ కట్ చేసి మంత్రి అమర్నాధ్‌కు తినిపించారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, సమన్వయకర్త కె కె రాజు, ఆడారి ఆనంద్‌కుమార్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వానపల్లి రవికుమార్, కార్పొరేషన్ చైర్మన్ దేవికుమార్, పేర్ల విజయచందర్, ఫరూక్ జడ్పీటీసీ ఈర్ల అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

**మిందిలో గుర్నాధరావు జయంతి వేడుకలు**

ఇదిలా ఉండగా గుర్నాధ్‌రావు స్వగ్రామమైన మిందిలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గుర్నాధరావు విగ్రహానికి ఆయన సోదరుడు గుడివాడ అప్పన్న, ఆయన తనయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ కార్పొరేటర్ అనూష లతీష్ ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుడివాడ అప్పన్న కళ్యాణ మండపాన్ని కొత్తగా నిర్మించిన పార్కును మంత్రి గురునాధరావు సతీమణి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు బిల్లులతో జేబులకు చిల్లులు

7వ పేజీ తరువాయి..

బిల్లులో ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, ఇడీ ఛార్జీల మొత్తాలు ఒక్కొక్కటి ఒక్కోరకంగా వుంటుండంపై సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**మీటర్ నాట్ వర్కింగ్..**

కాగా ఇటీవలి కాలంలో మీటర్ నాట్ వర్కింగ్ అంటూ బిల్లులు తీసే ప్రయివేటు సిబ్బంది నోట్ చేస్తుండడం తీవ్ర ఆక్షేపణీయంగా వుంది. ఎవరైనా వినియోగదారులు ఇంట్లో రోజుల తరబడి లేకున్నా, అద్దె ఇల్లులు ఖాళీగా వున్నా విద్యుత్ వినియోగం లేకపోవడంతో మీటర్లు తిరగకపోవడంసహజం. దీనిపై ఎటువంటి విచారణ చేయకుండా ప్రయివేటు సిబ్బంది మీటర్ నాట్ వర్కింగ్ అంటూ రాసేస్తుండడం, ఆకాశ ఇడిసిఎల్ సిబ్బంది సదరు వినియోగదారులకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మీటరు మార్చేస్తుండడం జరుగుతూ వస్తుంది. ఇంత వరకూ బాగానే వున్నా సదరు మీటరు తిరుగకపోవడం వల్ల కరెంటు బిల్లు తక్కువ వచ్చిందన్న కారణంతో కొన్ని నెలలు సరాసరిన తీసుకుని వచ్చే బిల్లులో వడ్డిస్తున్నారు. ఈ తరహా ఇబ్బందులను ఇటీవల పలువురు వినియోగదారులు ఎదుర్కొంటున్నారు. అసలే వేసవిని తలపిస్తున్న వాతావరణంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు కాసింత సేదతీరడానికి విద్యుత్ ఉపకరణాలపై ఆధారపడుతుంటే ఇవే ఇప్పుడు మరింత అవస్థలపాలుచేస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుని వినియోగదారులకు వెసులుబాటు కల్పించాలని కోరుతున్నారు.

# ఇన్ఫోసిస్ రాకతో విశాఖకు తరలి రానున్న మరిన్ని ఐటి కంపెనీలు

7వ పేజీ తరువాయి..

చేకూరిందని ఆయన చెప్పారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖలో ఐటీ సెక్టర్ అభివృద్ధి చెందుతుందని వచ్చే ఐదేళ్లలో రెండు నుంచి ఐదు లక్షల మందికి ఐటీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అమర్నాథ్ పేర్కొన్నారు. ఇదిలా వుండగా ఈనెల 16న విశాఖ రానున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందుగా ఇన్ఫోసిస్ ని ప్రారంభించిన అనంతరం కంచరపాలెం పాలిటెక్నికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలపె ్మంట్ సెంటర్ ను ఆయన ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు.

**లోకేష్ మేధస్సుతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టొద్దు:**

చంద్రబాబుకు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఎటువంటి ఇబ్బంది లేదని ఆయనకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా వెంటనే పరీక్షించేందుకు డాక్టర్లు 24అంటు 7 అందుబాటులో ఉన్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. చంద్రబాబు ఏదో ఆసుపత్రిలో లేరని వైద్య రక్షణ సిబ్బంది పరిధిలోనే ఉన్నారని ఆయన అన్నారు. తప్పు చేసిన వ్యక్తులు నేరం ఆరోపించబడిని వ్యక్తులు జైళ్లలో ఉంటారని అమర్నాథ్ చెప్తూ దొంగతనం చేసిన వాడిని పోలీసులు ప్రశ్నిస్తే తాను దొంగతనం చేయలేదని చెప్పాడు అలాగే చంద్రబాబు లోకేష్ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇన్నర్ రింగ రోడ్డు వ్యవహారంలో తనకు సంబంధం లేదని నారా లోకేష్ బుకాయిస్తున్నాడని, హెరిటేజ భూములు కొన్నట్టుగా తనకు తెలియదని చెబుతున్నా లోకేష్ భూములు కొన్నట్టుగా తనకు తెలియదని చెబుతున్నా లెకేష్ కొనుగోలు పత్రాలు పై ఆయన ఎలా సంతకాలు చేశాడని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ఇప్పటివరకు చంద్రబాబునాయుడు మేధావితనంతో ప్రజలను మోసగించారని, ఇప్పుడు లోకేష్ కూడా ప్రజలను మోసగించడానికి ప్రయత్నించవద్దని మంత్రి హితవు పలికారు. చంద్రబాబునాయుడు తప్పు చేశాడని ప్రజలు కోర్టులు నమ్ముతున్నాయని అందుకే 32రోజులుగా జైల్లో ఉన్నాడని ఆయన అన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఘనంగా నిర్వహించారు. ఈనేపథ్యంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో భాగంగా వివిధ రకాల స్టాల్స్ తో పాటు ప్రజలకు వైద్యులు అందిస్తు్న వైద్య సేవలను పర్యవేక్షించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే గొప్ప నూతన అధ్యాయం కి శ్రీకారం చుట్టడం జరగలేదని తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం కి రూపకల్పన చేస్తే ఆయన కుమారుడైన జగనన్న కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం సంపూర్ణంగా ప్రజలకు చేరువ చేసారని ఆయన ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ప్రతీ గడపకు వైద్య సేవలు అంది ఆరోగ్య ఏపీగా చేయాలన్నదే అని జగనన్న ప్రనతీ సంక్షేమ పథకం పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు గాని ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని ప్రజలు మనలను ఎన్నుకుని అధికారం ఇచ్చింది వారికి సేవలు అందించడానికి అని నమ్మి వివక్ష చూపని పాలన అందించే ఏకైక సీఎం దేశంలోనే ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం జగనన్న అని ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ని నాయకులు, వైద్య బృందం వాలంటీర్లు ఆశావర్కులు, ఇలా ప్రతీ ఒక్కరు బాధ్యత తో పని చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది, వైసీపీ నాయకులు, గృహసారథులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తాళ్లపూడి

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

తన స్వగ్రామం తాళ్లపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నాట్లు రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తితో కలిసి ఎంపీ విజయసాయిరెడ్డి పర్యటించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన విజయసాయిరెడ్డి కి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలకగా స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గ్రామంలోని చెరువును పరిశీలించి మరింత సుదరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమీపంలోని స్మశానవాటికను పరిశీలించారు. అనంతరం తాళ్లపూడి గ్రామంలో చేపట్టిన చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివిధశాఖల అధికారులతో ఎంపీ చర్చించారు. ఈసందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నటుల చెప్పారు. ఇప్పటివరకు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని మరో 15కోట్లతో అభివృద్ధి పనులను ప్రాతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో ఇరిగేషన్ కాలువల అభివృద్ధి పనులు రోడ్లు సైడ్ కాలవలు, గ్రామ కొలనుల వద్ద వాకింగ్ ట్రాక్, రోడ్డకు ఇరువైపులా సోలార్ విద్యుత్తు లైట్లు వివాహాది శుభకార్యములకు కన్వెన్షన్ సెంటర్ సాయిబాబా గుడిని అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించడం మాతమ్మగుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం సున్నపుగుంట చెరువు అభివృద్ధి వంటి మొదలైన పనులను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని స్మశన వాటికకు ప్రహరీ గోడ నిర్మించామని అన్ని వసతులతో మహాప్రస్థానం లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు మంజూరు చేసిందన్నారు. గ్రామంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొచ్చాయని చెప్పారు బడుగు బలహీన వర్గాలు శ్రేయస్సే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాళ్లపూడి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులనున ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసేందకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబందించిన ప్రతిపాదనలపై త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ పంచాయితీరాజ్ అధికారులు, ఎలక్ట్రికల్ ఎస్ఈలు మండల స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎంపీ ఎంవివి

విశాఖపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక జీవీఎంసీ 10వ వార్డు సుందరయ్య కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయా ప్రాంతాల్లో విశేష స్పందన లభిస్తుందని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రతి గడపగడపకు వెళ్లి అవగగా ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఈసందర్భంగా ఎంపీ ఎం వి వి సత్యనాఆరయణ పేర్కొన్నారు. ఈసందర్భంగ ఆయాన మాట్లాడుతూ సంక్షేమ పరిపాలన దిశగా ప్రతి ఒక్కరు సంక్షేమ పాలనలో ఆనందంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో స్థానిక సమస్యలను స్థానిక వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షులు జగ్గపిల్ల జయ అప్పలురాజు, కార్పొరేటర్లు కెల్లా సునీత, సత్యనారాయణ ఉమ్మడి లక్ష్మీ ్రదాస మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చందర్ మూడు జిల్లాల ఎస్పీ సెల్ డివిజన్ అధ్యక్షులు అల్లంపల్లి రాజబాబు, విశాఖ పార్లమెంటు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి నగర కార్యదర్శి చొక్కార శేఖర్‌రావు పత్తివాడ కనకరాజు, పతివాడ వెంకటలక్ష్మీ, బసవయ్య ఇట్లా వరలక్ష్మీ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# తీరనున్న మెరక గ్రామాల సమస్య

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాద్యతలు స్వీకరించిన నాటినుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా వెనకబడిన మన ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టడమే కాకుండా వెనకబడిన మన ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ఈమేరకు బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పై ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుతో కుమ్మక్కైన కొంతమంది రాజకీయ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వారిలో ముఖ్యంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు విష్ణుకుమార్‌రాజ్ ఒకరిని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం హయాంలో బిజెపీ నుంచి ఎమ్మెల్యే గా ఉంటూ చంద్రబాబు ద్వారా అనేక కాంట్రాక్టలు ద్వారా లబ్ధిపొందిన విష్ణుకుమార్‌రాజు అతని స్థాయిని మరిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శించటమే కాకుండా వారి కుటుంబ సభ్యల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ కి దత్తపుత్రుడుగా జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ ఉంటే విశాఖలో చంద్రబాబునాయుడుకి దత్తపుత్రుడుగా విష్ణుకుమార్‌రాజు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. వాక్ స్వతంత్ర ం ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం హయాంలో మీరు ఎమె ్మల్యేగా ఉన్నప్పుడు మీరు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాడు నేడు ద్వారా స్కూల్స్ పార్కులు రోడ్లు డ్రైన్సు ఇతర మౌలిక సదుపాయాలను ఎలా అభివృద్ధి అయ్యాయో ఒకసారి కళ్ళుతో చూడాలని అన్నారు. మీ హాయం 2014-19 సంక్షేమ అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు గత ఎన్నికలలో మీరు ఓటర్లకు మీరూ డబ్బును ఆశ చుపలేదా అని మండిపడ్డారు. గత ప్రభుత్వంహాయంలో బీజేపీ పార్టీ తరుపున ఫ్లోర్ లీడర్ గా ఉన్న మీరు ఉత్తరాంధ్ర వెనుకబాటు తనం గురించి ఒక్కసారైనా ప్రశ్నించారా అన్నారా, అప్పుడు కళ్ళకు గంతలు కట్టుకున్నారా అని విమర్శించారు. ముఖ్యమంత్రి మీద దృష్టి పెడితే ఒక్కక్కడికి కుశాలు కదిలిపోతాయన్నారు.

# గొప్ప ప్రారంభాన్ని నమోదు చేసిన అమెజాన్ గ్రేట్ ఇండియా

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా రికార్డు స్థాయిలో 9.5కోట్ల మంది వినియోగదారుల సందర్శనలతో 48 గంటల షాపింగ్ ను చూసిందని ఆ సంస్థ ప్రతినిధి మనీష్ తావారి వెల్లడించారు. పీఈఏ మొదటి ప్రధాన సభ్యుల సాఫింగ్ 18క్రాస్ పెరిగిందని ఇది ఇప్పటివరకు అత్యధికంగా ఉందన్నారు. గ్రహకులు సా ్మర్ట్‌ఫోన్‌లు లాప్‌టాప్లు టీ వీలు, ఫ్యాషన్ బ్యూటీహోమ్ డెకోర్ పరిసర ఉపయోగాలు ఫర్నీచర్ గ్రోసరీల ప్రక్కలలో 5వేల కంటే ఎక్కువ కొత్త లాంచ్లు నుంచి అన్ని వర్గాలకు ప్రవేశం పొందారన్నారు ఆమెజాన్‌ఇండియా ఫెస్టివల్ 2023 ని మొదటి 48గంటలు చాలా అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రైమ్ ఏర్లీ యాక్సెస్ 24గంటల సమయంలో రికార్డ కస్టమర్ సందర్శనలతో అత్యధిక సంఖ్యలో పి మెంబర్‌లు షాపింగ్ చేయడంతో ఇప్పటివరకు అతిపెద్ద ప్రారంభాన్ని చూసామని చెప్పారు.

# ఎఫ్‌ఈ పర్యావరణ వ్యవస్థను విస్తరించిన సాంసంగ్

విశాఖపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ సాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థకు తాజా ఎఫ్ ఈ సిరీస చేరికలను ప్రకటించింది ఐతిహాసిక గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ ఈ మాత్రమే కాకుండా గెలాక్సీ ట్యాబ్ ఎస్ 9 ఎఫ్ ఈ గాలక్సీ ట్యాబ్ ఎస్ 9ఎఫ్ ఈ ప్లస్ గెలాక్సీ బడ్స్ ఎఫ్ ఈ తమ వినియోగదారులకుఎ ప్రీమియం అనుభవాన్ని అందించడానికి ఎఫ్ ఈ పర్యావరణ వ్యవస్థలో చేరాయి. తమ దిగ్గజ మన్నికైన డిజైన్‌లు ఆధునిక పనితీరు లీనమయ్యే వీక్షణ అనుభవం ఆడియో సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన ఇవి ఇప్పటికీ యువ తరానికి అత్యంత అద్భుతమైన ఎఫ్ ఈ డివైజ్‌లు గెలాక్సీ ట్యాబ్ ఎస్ 9 ఎఫ్ ఈ ట్యాబ్ ప్లస్ సృజనాత్మకత సామర్థ్యానికి పెద్ద స్క్రీన్ వీక్షణ 68మన్నిక ఎస్ పెన్ బూస్ట్ అవకాశాలు ఉన్నాయని సాంసంగ్ ప్రతినిధి చెప్పారు.

# అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్పై కుమారుడికి కారుణ్య ఉద్యోగ నియామకం

అనకాపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఏఎస్పై ఆర్ తులసీనాథ్ విశాఖ సిటీ సిసిఎస్ లో పని చేస్తూ ఈనెల 4వ తేదీ న అనారోగ్యంతో మరణించారు. కారుణ్య నియామకం లో భాగంగా అతని కొడుకు ఆర్ హోమ్ వెంకటనాథ్ కు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా నిమాయకపు ఉత్తర్వులను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కారుణ్య నియామకం క్రింద ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకొని అంకితభావంతో పని చేస్తూ వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్ పరిపాలన అధికారి (ఏ.ఓ) భి శారద సూపరింటెండెట్ విజయ కుమార్ సీనియర్ అసిస్టెంట్ బాలు మహేంద్ర పాల్గొన్నారు.

# అనకాపల్లి ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించండి

**-డి ఆర్ ఓ కు వినతి పత్రం అందజేత -జాప్ జర్నలిస్ట్ యూనియన్ నేతలు**



అనకాపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అనకాపల్లి జర్నలిస్ట్ ల ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి దయానిధి కి వినతిపత్రం అందించారు. నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అనుబంధం జాప్ ఆధ్వర్యంలో కలెక్ ్టరేట్ లో డి ఆర్ ఓ ను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఫోర్త్ ఎస్టేట్ ప్రాధాన్యత ను గుర్తు చేశారు. జిల్లా కేంద్రం కావున జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉండే ప్రెస్ క్లబ్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. గతంలో మాదిరి ప్రభుత్వ జోవో లేకపోయినా సేవా రంగ ఉనికిని గుర్తించి స్థలాన్ని ఇవ్వోచ్చని కోరారు. దీనికి డిఆర్ఓ సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అధ్యక్షులుగా దాడి వెంకటరావు ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల అజయ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు బి విజయ్‌కుమార్ కొమ్మోజ్ రమేష్ లు గౌరవ అధ్యక్షులు సాయిరాం జాయింట్ సెక్రటరీ సింగంపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రామచంద్రరావు పాల్గొన్నారు.

# బాలికలకు గీతంలో ఫైజర్ ఔషధ పరిశ్రమ పాట్ శిక్షణ



విశాఖపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రముఖ ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి ఏపీలోని గ్రామీణ బాలికలకు బీఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో శిక్షణకు బుధవారం ఫైజర్ అటానమాస్ టీం (పాట్) ప్రోగ్రాం పేరిట శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించింది. ఈసందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫైనల్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ ఇండియి లిమిటెడ్ గ్లోబల్ సప్లై లీడ్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్ శర్మ హాజరై మాట్లాడుతూ ఫైజర్ సంస్థ 2022 సంవత్సరంలో 47మంది విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని గీతంతో కలిసి ప్రారంభించిందని రెండవ బ్యాచ్ లో 120మంది విద్యార్థులను ప్రస్తుత ఏడాది మూడవ బ్యాన్ విదా ్యర్థులుగా 103మంది గ్రామీణ ప్రాంతాల బాలికలను శిక్షణ్ర కోసం ఎంపిక చేశామని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రధాన అర్హతగా 19ఏళ్ళ వయసు నిండిన బాలికలను వివిద రాతపరీక్షలు ఇంటర్యూల ద్వారా సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నామని దీనికి గీతంలో కలిసి ప్రత్యేకంగా కోర్సు డిజైన్ చేశామని వెల్లడించారు విద్యార్థులు శిక్షణకు అయ్యే ఖర్చును భరించడంతోపాటు వారికి శిక్షణ కాలంలో స్థాయి పండగ సహితం చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ పొందే సమయంలో ఔషధ పరిశ్రమలోని వివిధ విభాగాలలో విద్యార్థులకు అవగాహన కలిగించడంతోపాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేకునే విధంగా రూపకల్పన వేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరి కొంత మంది గ్రామీణ బాలికులకు ఈ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న గీత ం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కేసం కృష్ణ మాట్లాడుతూ పరిశ్రమలతో సంబంధాలకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచే అవకాశం ఏర్పడుతుందన్నారు విశాఖలోని పలు ఔషధ పరిశ్రమలతో గీతం కు అవినాభావ సంభందం ఉందని అలాగే ఫైజర్ కంపెనీ గ్రామీణ ప్రాంతాల బాలికలకు ప్రత్యేక కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఫైజర్ గ్లోబల్ సప్లై ఇండియా పీపుల్ ఎక్స్పీరియన్స్ డైరెక్టర్ రవికిరణ్ తీగల మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు సాదికారికత కల్పించేందుకు వారికి సమాన అవకాశాలను ఇచ్చి ప్రోత్సహించేందుకు ఫైజర్ సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం లో భాగంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.ఆంధ్రాప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి గ్రామీణ ప్రాంత మహిళలను ఈ శిక్షణకు ఎంపిక చేసే సమయంలో వారి అర్హత తో పాటు మానసిక ఆరోగ్య పరిస్థితులను అలాగే శాస్త్రీయ విధానంలో అర్హత పరీక్షలను నిర్వహించామని తెలిపారు. దీనికి సంబంధించిన కెమిస్ట్రీ కోర్సు సిలబస్ ను ఎప్పటికప్పుడు నూతన అంశాలను జోడించటం జరుతుందని దీనికి గీతం విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి అధ్యక్షత వహించారు. రసాయన శాస్త్ర విభాగం అధిపతి శ్రీనివాసరావు పాల్గొని వివిధ పరిశ్రమలతో కలిసి తాము నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వెల్లడించారు. ఫైజర్ పరిశ్రమ గత మూడేళ్లుగా ఈ కోర్సులు తమతో కలిసి నిర్వహించడం ఆనందించ తగ్గ విషయం అన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఫైజర్ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు అందించడం కీలకమైనదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

# పలు ప్రాంతాల్లో జగనన్న సురక్షలో డిఎంఅండ్‌హెచ్ఒ డా.జగదీశ్వరరావు

జగదాంబ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

యుపిహెచ్‌సి లంకెలపాలెం, యుపిహెచ్‌సి పిఠాపురంకాలనీ, యుపిహెచ్‌సి శివనగర్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పాల్గొని అమూల్యమైన సూచనలు చేసారు. ఇవి గ్రామీణ ప్రాంతమైన ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గంభీరం గ్రామం, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రల్లవలస గ్రామం, పెందుర్తి మండలంలో వలిమరిక గ్రామంలో గ్రామీణ ప్రాంతం 3 కేంద్రములలో ఒపి సాయంత్రం 6 గంటల వరకు1423 మంది, ్టణప్రాంతంలో 21115 మందికి మొత్తం 3538 మందికి వైద్యసేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులుకూడా అందచేసారు. మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఒపిలో స్పెషలిస్ట్‌సేవలు ఉచితంగా దించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైదద్య ఆరోగ్యశాఖాధికారి గౌరవ వార్డు సభ్యులు, ్టణ ఆరోగ్య కేంద్ర వైదు ్యలు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఒక వరం : జడ్పిటిసి వెంకటగిరి బాబు



గొలుగొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు ఒక వరం వంటిదని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు అన్నారు. కొత్త ఎల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రభుత్వం వచ్చాక ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యశ్రీ అందుబాటులో ఉండే విధంగా చాలా మార్పులు చేర్పులు చేసి,ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం చేపట్టారని అన్నారు. ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఈ కార్యక్రమం 11 రోజులుగా కొనసాగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ ప్రభుత్వం వైద్యం ప్రజలందరికీ దగ్గరగా అందుబాటులో ఉండే విధంగా చేసిందని, చేస్తుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఇంకా దగ్గర అయిందని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్ శ్రీను,ఎంపీటీసీ పెదేవుడు,ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, వైద్య సిబ్బంది డాక్టర్ మధుసూదన్ రావు, ధనుంజయ్, శ్యామ్ కుమార్, జిల్లా నుంచి వచ్చిన వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్స్, సిబ్బంది సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 20న సర్వసభ్య సమావేశం



హుకుంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

స్థానిక మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 20న నిర్వహిస్తున్నా మని స్థానిక ఎంపీడీవో వెంకటరావు తెలపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, దాదాపుగా 28 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ఈసమావేశంలో ఎంపీపీ కూడా రాజబాబు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మండలంలో వారి పని తీరుపై సమీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలో నాయకులు తప్పకుండా హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశం ఉదయం 10.30 నిమిషాలకు సమావేశం ప్రారంభిస్తామని అందురు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండల స్థాయిలో ఏఅధికారి రాకపోయిన వారిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదల కావాలని మోదకొండమ్మకి పూజలు



హుకుంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు క్షేమంగా వెంటనే విడుదల కావాలని స్థానిక మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు తెలిపారు. బుధవారం హుకుంపేట మండల కేంద్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని ఆరోగ్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారికి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గూడ పంచాయతీ కేంద్రంలో గూడ సర్పంచ్ కంబిడి జ్ఞాన ప్రకాష్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక పాలనా సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని ఏ తప్పు చేయకుండా అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని ఇది ముమ్మాటికీ జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రనని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని వైసీపీ ప్రభుత్వం ఓటమి పాలవుతుందని తెలిసే కుట్ర పూరితంగా అన్యాయంగా అరెస్టు చేసారని చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు గూడ సర్పంచ్ కమిడి సరోజ, టీడీపీ సీనియర్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణ్ నాయుడు తాడేపుట్టు సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య,పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, టీడీపీ యువ నాయకులు త్రినాధ్, మురళి, కోటి, ఆనంద్ విజయ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి త్రో-బాల్ అండర్ 17 క్రీడా పోటీలకు బాల-బాలికల ఎంపిక



గాజువాక,అక్టోబర్11,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి హైస్కూల్లో ఉమ్మడి జిల్లాల జిల్లాస్థాయి త్రో బాల్ అండర్ 17 క్రీడా పోటీలకు బాల, బాలికల ఎంపిక ప్రక్రియ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని క్రీడ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆతిధ్యమిస్తున్న కణితి హై-స్కూల్ యాజమాన్య సిబ్బందికి అభినందనలు తెలియజేసారు. క్రీడల వలన పిల్లకు టీం వర్క్, నాయకత్వ లక్షణాలుతో పాటు ఒత్తిడిని తట్టుకొనే శక్తి అలవడతాయని అన్నారు. అలాగే గెలుపు ఓటములు కంటే ఎంత నిబద్ధతతో ఆడామన్నదే ముఖ్యమని అన్నారు. జీవితంలో ఒత్తిళ్లను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవార్చుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. 87వ వార్డు వైఎస్సార్ సిపి నాయకులు బొడ్డ గోవింద, ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కణితి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, డి మన్నాజీ, నారాయణ, గణేష్, కణితి హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు వివిధ జిల్లాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## యూకలిప్టస్ చెట్లను నరికివేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



పెదబయలు, అక్టోబర్ 11 ప్రభాతవార్త

పెదబయలు మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ అతిథిగృహం పరిధిలో ఉన్న యూకలిప్టస్ చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తున్న అటవీశాఖ అధికారులు స్పందించకపోవడం శోచనీయమని కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా స్థానిక జడ్పీటీసీ కూడ బొంజుబాబు పెదబయలు మండల జేసీస్ కన్వీనర్ గంపరాయి అజయ్ కుమార్ వైస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్రా కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




పీఎం పాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయంలో మంగళవారం ఉదయం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద శరచ్చంద్ర కీర్తి తెలియచేశారు. ఈ సందర్భంగా విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ కీర్తి మాట్లాడుతూ మనం సాధారణంగా మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోమని, దీనివలన చిన్న చిన్న సమస్యలు పెద్దవిగా మారుతూ ఉంటాయనీ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో అన్ని విషయాలలో తీవ్రమైన ఒత్తిడి కారణంగా పలు మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. నవోదయ విద్యార్థులలో ఈ సమస్యను నివారించడం కోసం బాల బాలికలకు విడిగా కౌన్సిలర్‌లను నియమించి విద్యార్థుల మానసిక స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.రాజు, విద్యార్థులకు ఇగో, కోరిక, ఆధిపత్యం,అనారోగ్య పోటీల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మహిళా కౌన్సిలర్ ఎస్.గౌతమి ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించే మార్గాలు వివరించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గరిమెళ్ళ నాగేశ్వరరావు, శంకరరావు తదితరులు తమ ప్రసంగాల ద్వారా అవగాహన కలిగించారు.

## ఆర్డీఎస్ విధానంలో సాగు రైతులకు అవగాహన



అడ్డతీగల,అక్టోబర్11, ప్రభాతవార్త

అడ్డతీగల డివిజన్ అడ్డతీగల మండల పరిధిలో గల తుంగమడుగులు పంచాయతీ తుంగమడుగులు గ్రామంలో, ఏటీఎం మోడల్ ప్రకృతి వ్యవసాయ విధానంలో వేయడం జరిగింది. ఏటీఎంలో ఏ విధంగా మనం అమౌంట్ తీసు కుంటామో, అదేవిధంగా రైతులకు ఏటీఎం విధానంలో కాయగూరలు, ఆకుకూరలు, దుంప జాతులు, తీగజాతులు, 20 సెంట్లు భూమిలో ఈ మోడల్ ఉపయోగపడుతుందని పర్యవేక్షణ చేయడానికి నార్త్ కోస్టల్ రీజినల్ ప్రకృతి వ్యవసాయ అధికారులు వివరించడం జరిగింది. మండలంలో ఉన్న ఏటీఎం, వరిలో సీడ్ డిబ్లింగ్ పద్ధతినిచూడడం జరిగింది. పలు పంటల కొరకు ఆర్డీఎస్ విధానంలో తగు సూచనలు ఇచ్చి సంవత్సరం అంతా రైతు పొలంలో పంటలు ఉండాలని, 365 భూమిని కప్పి ఉంచాలని పలు పంటలో రైతు ఆదాయం పొందాలని రైతులకు, కార్యకర్తలకు, సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్, ఆర్డీవో హేమ సుందర్ రమాప్రభ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎంఎల్‌టి శ్రీనివాస్, ఎన్ఎఫ్ఏ గంగరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వైవి పద్మజ, బి.రత్న రాజు, పి.రామస్వామి ఎన్ సీతయ్య ఎం.వెంకటేశ్వర్లు లక్ష్మయ్య దొర, బుల్లెమ్మ, నరసయ్య, వెంకటరమణ, ఐసిఆర్పిలు, రైతులు తదితరులు హాజరయ్యారు.

## పౌష్టిక ఆహార సరుకులు సరఫరా



పీఎం పాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి (క్షయ) రోగులకు పౌష్టికాహార సరుకులను మందికి ఇవ్వడం జరిగింది. ఇవి అరబిందో కంపెనీ వారు జిల్లాలో కొంత మందిని దత్తత తీసుకుని సుమారుగా 7 సరుకులతో కూడిన సరుకులు అందులో కందిపప్పు, 15 గుడ్లు, మిల్క్ పౌడర్, రాగిపిండి, వేరుశనగ, ఒక ఆయిల్ ప్యాకెట్ వంటి సుమారుగా రూ.700 విలువ చేసే సరుకులను సరఫరా చేయడం జరిగింది. టిబి పేషెంట్లకు సరైన ఆహారం అందక వారికి ఇమ్యూనిటీ తగ్గడం వల్ల శక్తి తగ్గుతుంది. ఇది సెంట్రల్ గవర్నమెంట్ వారు టిబిని ఎవరైనా దత్తత తీసుకుని వారికి సరైన పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మధురవాడ టిబి యూనిట్ సూపర్‌వైజర్లు, వి.వీరబ్రహ్మం, సురేష్, గోపి, అనూష, రమణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దసరా ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



పీఎం పాలెం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు 15 ఆదివారం నుండి 23 సోమవారం వరకు అంగ రంగ వైభవంగా జరుగును. ఈ ఉత్సవాలు తాలుకా పాంప్లేట్స్ పోస్టర్స్ మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు శక్తివంతమైన అమ్మవారని ఆ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని దసరా ఉత్సవాలు తాను కూడా అమ్మవారని దర్శించుకుంటాని తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్, పట్నాల మూర్తి శర్మ, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు జగుపిల్లి నాని, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్.ఎన్.మూర్తి, దుక్క వరం, పిళ్లా వెంకటరమణ, పిళ్లా రాము, గూడేల రాజు, పిళ్లా సన్యాసిరావు, సామిరెడ్డి రాంబాబు పొట్నూరి హరికృష్ణ, బంక వాసు, కేశనకుర్తి అప్పారావు, పిళ్లా వెంకట చిన్ని తదితరులు పాల్గొన్నారు. 15 ఆదివారం 23 సోమవారం వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగునని 15 ఆదివారం ఉదయం 8:49గం.కు అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమం జరుగునని ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు జరుగునని ప్రతీ రోజు ప్రత్యేక అలంకరణతో తొమ్మిది రోజులు తొమ్మిది రకాల అమ్మవారి రూపాలతో అలంకరణ జరుగునని, అనంతరం సహస్ర కుంకుమార్చన పుష్పార్చనలు నీరాజనం మంత్ర పుష్పములు ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగునని అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం పురాణ ఇతిహాసముల నుండి స్వస్తులు మొదలగు కార్యములు జరుగునని 15న ఆదివారం అమ్మవారి అలంకరణ శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి, ప్రత్యేక కార్యక్రమం కళశ స్థాపన 16న సోమవారం అమ్మవారి అలంకరణ శ్రీ గాయత్రీ దేవి, ప్రత్యేక కార్యక్రమం రుద్రాభిషేకం, 17న మంగళవారం అమ్మవారి అలంకరణ శ్రీ అన్నపూర్ణ దేవి, ప్రత్యేక కార్యక్రమం గాజుల పూజా 18న బుధవారం అమ్మవారి అలంకరణ శ్రీ మహాలక్ష్మీ దేవి ప్రత్యేక కార్యక్రమం పుష్పార్చన 19న గురువారం అమ్మవారి అలంకరణ శ్రీ స్వర్ణ కవచాలంకృత దుర్గాదేవి ప్రత్యేక కార్యక్రమం పసుపు కొమ్ములు పూజా 20న శుక్రవారం అమ్మవారి అలంకరణ శ్రీ సరస్వతీ దేవి ప్రత్యేక కార్యక్రమం కుంభాభిషేకం, దీపారాధన అన్నసంతర్పణ జరుగునని 21న శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, ప్రత్యేక కార్యక్రమం లక్ష కుంకుమార్చన 22న ఆదివారం అమ్మవారి అలంకరణ శ్రీ దుర్గాదేవి ప్రత్యేక కార్యక్రమం లక్ష తులసి పత్రి పూజా 23న సోమవారం శ్రీ మహిషాసుర మర్ధిని దేవి, శ్రీ రాజరాజేశ్వరీ దేవి ప్రత్యేక కార్యక్రమం కళశ ఉద్వాసన, వాహన పూజలు 24న మంగళవారం అమ్మవారికి సహస్ర ధార శాంతి అభిషేకం, వాహన పూజలు దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా 27న శుక్రవారం ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ జరుగునని పై కార్యక్రమాలలో భక్తులు యావన్మంది పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరడం జరిగింది.

## హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్సు వెల్ఫేర్ అసోషియేషను జనరల్ బాడీ మీటింగు

మాధవధార, అక్టోబర్ 11, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్సు వెల్ఫేర్ అసోషియేషను జనరల్ బాడీ మీటింగు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగింది. 90వ పోర్టు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా పోర్టు పెన్ష నర్సు అందరకూ శుభాకాంక్షలు తెలిపారు. 1 నుండి 31 కాలమునకు రావలసిన డి.ఎ. క్లాస్ 3 అండ్ 4 ఎంప్లాయిస్, పెన్షనర్సుకు 4 డిఎ పెరిగింది. క్లాస్ 1, 2 ఆఫీసర్స్ నర్సుకు 4.5% డి.ఎ పెరిగినది. ఈ పెరిగిన డిఎను అక్టోబరు నెలపేన్షన్నుతో చెల్లించెదరని తెలిపారు. తదుపరి వేజ్ రివిజను మీటింగ్ 6న న్యూఢిల్లీలో జరుగుతుందని, ఈ బి.ఎం.ఎన్.సి.మీటింగులో క్లాస్ 3,4 ఎంప్లాయిస్ కొత్త వేజ్ రివిజనుపై చర్చలు జరుగును. పెనన్షర్సుకు చాలా కాలం నుంచి పెండింగ్ వున్న పెన్షనర్సు సమస్యలపై చర్చించుటకు బిడబ్ల్యుఎన్‌సిలో ఒక్క కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ పెన్షనర్సు విషయములపై బిడబ్ల్యుఎన్‌సిలో చర్చించదరు. పెన్షనర్సు వెల్ఫర్ అసోషియేషను ప్రధాన కార్యదర్శి ప్రలిశివ ప్రకాశ రావు వందన సమర్పణలో సమావేశం ముగిసినదని చౌదరి అప్పారావు ప్రెసిడెంట్ హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలిపారు.


## సిటిఆర్ ఎన్.సి.సి విశాఖపట్నం ఆధ్వర్యంలో సీతం కళాశాలలో ఎన్.సి.సి ఎంపిక



మాధవధార, అక్టోబర్ 11, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 2(ఎ) సిటిఆర్ ఎన్.సి.సి విశాఖపట్నం, లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ, సుబేదార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలో భాగంగా సీతం కళాశాల, బాలురు, బాలికలు 200 మంది పాల్గొనగా వ్రాత పరీక్ష, పరుగు పందెం, ఎత్తు, బరువు, మౌఖిక పరీక్ష, చేతులు, కాళ్ల కదలికల పరిశీలన ఆధారంగా 50 మందిని ఎంపిక చేయడం జరిగింది. లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ మాట్లాడుతూ ఎన్.సి.సి కోర్సును జేఎన్టీయూ-జివి ఆర్ 23 రెగ్యులేషన్లో పెట్టడం జరిగింది. మీరందరూ ఈ ఎన్.సి.సిలో ఎంపికైనందుకు క్రెడిట్ పాయింట్స్ పొందుతారని విద్యార్థులకు తెలియజేసారు. ఎంపికైన క్యాడెట్లును సత్యా విద్యా సంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ డా.టి.దామోదర్ నాయుడు, సి.హెచ్.వెంకటలక్ష్మి, లెఫ్టెనెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టెనెంట్ ఎస్.ప్రశాంత్, సి.ఎస్.ఓ సత్యనారాయణ, పిడి జె.మహేశ్వరారావు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వానం




మాధవధార, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు 51వ వార్డులో జరిగిన దేవీ నవరాత్రులు కర పత్రాన్ని బుధవారం నియోజకవర్గ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తెలుగుదేశం సీనియర్ నాయకులు సనపల కీర్తి పాల్గొని పూజా కార్యక్రమాలు క్రింద ఇచ్చిన విధంగా జరుగుతాయని తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ యకృత్ నామ సంవత్సరం ఆశ్వయుజ సూపం శుద్ధపాద్యం ఆదివారం అవగా 15 నుండి ఆశ్వీయుజ శుద్ధ దశమ ఎ. 2020 నుంగళవారం వరకు శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి, గాయత్రి దేవి, కనకదుర్గా దేవి దేవాలయంలో శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములు జరుగును. తేదీ 15న ఉదయం గం. 8:36ని.లకు చిత్తపక్షత్ర యుత, వృశిక అర్యమందు శ్రీ వినాయక పూజ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, సర్వ దేవతా మండపీ అవాసన, శ్రీ కనకదుర్గాదేవి ప్రధాన పూర్ణ కలశ స్థాపన, ఉదయం చండీ సప్తశతి హెూమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము వేదపండితుల ఆధ్వర్యం జరుగుతున్న ఈ పర్వదినములలో శ్రీ కనకదుర్గాదేవి (అమ్మవారు వివిధ రూపాలలో విశేష్ అలంకరణములో భక్తులకు దర్శనమిచ్చును. తే.15న నుండి 24 వరకు ప్రతీ రోజు జరుగు పూజాకార్యక్రమాల వివరములు ఉదయం 9గం.లకు అమ్మవార్లకు క్షీరాభిషేకం, అష్టోత్తర శత కలశములతో (108) వివిధ నది జలాలతో, హరిద్రలేవన, సుగందాది ద్రవ్యములతో అభిషేకములు, భక్తులు స్వహస్తాలతో జరుగును. తదుపరి అమ్మవారి అలంకరణ, స్త్రీలందరితో సామూహికను కుంకుమార్చన జరిపించబడును. ఉదయం 9.30గం. నుండి గణపతి హెూమం, చండీ సప్తశతి హళమం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రం వేదపండితుల ఆధ్వర్యంలో జరుగును. రాత్రి 7గం.నుండి అమ్మవారి తిరువీధి మహెూత్సవం, దర్బారు సేవ, నీరాజనం, మంత్రపుష్ప ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ వేదస్వస్తి జరుగును.

## మారుమూల మావోయిస్టు ప్రాంతాల రహదారుల నిర్మాణానికి మోక్షం

### 60 లక్షల వ్యాయామంతో కుంకుంపుడి నుండి చెరుకుంపాకలు వరకు రహదారి పనులకు శంకుస్థాపన



గూడెంకొత్తవీధి,అక్టోబర్ 11, ప్రభాతవార్త

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా పేరుగాంచిన మారుమూల గ్రామాలలో రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చిస్తుందని జీకేవీధి సర్పంచ్ కొర్ర సుభద్ర అన్నారు. బుధవారం కుంకుం పుడి నుండి చెరుకుం పాకల వరకు 60 లక్షల వ్యయంతో మంజూరైన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కలగా మిగిలిన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందని మారుమూల ప్రజలకు ప్రయాణ సౌకర్యాలక నుగుణంగా రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రత్యేక నిధుల నుండి పంచాయితీలో 60 లక్షలు మేర వెచ్చించి రహదారుల నిర్మాణానికి మంజూరు చేయడం సంతోషకరమైన అంశమని త్వరలోనే ఈ నిర్మాణ పనులు పూర్తవుతాయని అన్నారు. ఆ ప్రాంత ప్రజల తరపున ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, వైఎస్సార్ మండల యువ నాయకులు వంతల అరుణ్ కుమార్, కృపా చిన్నారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో మేము సైతం బాబు కోసం



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

అభివృద్ధికి కక్షపూరిత సంకెళ్లు సరికాదని అభివృద్ధికి మారుపేరు నారా చంద్రబాబు నాయుడని నిజాయితీకి నిలువుటద్దం నారా లోకేష్ మాత్రమేనని అందుకే అక్రమంగా అరెస్టయ్యి నెలరోజులవుతున్న దేశ విదేశాలలో మేము సైతం బాబు కోసం అంటూ ప్రజలు ఉద్యోగులు మహిళలు పెద్ద ఎత్తున క్రమం తప్పకుండా ప్రతిరోజు రోడ్ల మీదకు వచ్చి ర్యాలీలు ధర్నాలు నిరసనలు చేపడుతున్నారని అది చంద్ర బాబు నాయుడు గొప్పతనమని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి మొక్కలు మహేష్ అన్నారు. నిజం నిప్పులాంటిదని నిప్పులాగా టిడిపి అధినేత బయటకు వస్తారని కక్షపూరిత రాజకీయాలు సరికావాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుచ్చిబాబు, జనసేన నాయకులు కిల్లో రాంబాబు, మహిళలు యువతా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల పరిశీలన

నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం గోడిచేర్ల విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేసి సుమారు ఆరు సం.ములు అయ్యిందని అప్పటి నుండి రైల్వే ట్రాక్ అవతల 18గ్రామములు విద్యుత్ కొరకు నిర్మాణం చేసిన వారికి కొన్ని సమస్యలు వలన ఇవ్వలేదని ఈవిషయం పెద్దలు రిజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో వెంటనే అయన జిల్లా కలెక్టర్‌కి సిఎమ్‌డికి చెప్పి ఈ సమస్య పరిష్కారం కొరకు ఎస్ఇ రాజశేఖర్, జిల్లా మండల విద్యుత్ అధికారులు వచ్చి అన్ని పరిశీలన చేసి వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని చెప్పారు. గతంలో వైస్ ఎంపీపీ నానాజీ స్పందనలో దరఖాస్తు పెట్టడం జరిగిందని సమస్య పరిస్కారం కొరకు కృషి చేసిన వైవీ సుబ్బారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు వీసం రామకృష్ణ తెలిపారు.

## తీరనున్న మెరక గ్రామాల సమస్య...

### వైవీ దృష్టికి తీసుకెళ్లిన వైకాపా రాష్ట్ర నేత వీసం... స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు.... వైవి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు....

నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఆరు సంవత్సరాల నుంచి కనిపించిన ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, చివరకు జిల్లా కలెక్టర్‌కు, గ్రామానికి వచ్చినప్పుడు స్పందన కార్యక్రమంలో మా మెరక గ్రామాలకు లో- వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని మొరపెట్టుకున్నప్పటికీ సమస్య పరిష్కారం చూపలేదు. రైల్వే ట్రాక్ సమస్య వలన వేంపాడు సబ్‌స్టేషన్ నుంచి ఈ మెరక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిత్యము జరుగుతుండేది దానివలన వర్షం వచ్చినా.. గాలి వచ్చినా.. ఆ గ్రామాలకు రోజుల తరబడి సరఫరా ఉండేది కాదు. అటువంటి సమస్యను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చెందిన కొండలరావు లు కలసి జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులకు తెలియజేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇటువంటి ఈ సమస్యను పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ పరిస్థితిని పరిశీలించి మాజీ టిటిడి బోర్డు చైర్మన్, ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఆయన వేగవంతంగా ఆ సమస్య పరిష్కారం కావాలని ఆదేశించడంతో అంతే విద్యుత్ శాఖ అధికారుల్లో కదలిక మొదలైంది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిఎండి ఎస్ ఈ రాజశేఖర్‌కు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం ఉదయం మెరక గ్రామాల పరిస్థితులను నేరుగా పరిశీలించారు. ఈ మేరకు వీసం రామకృష్ణ మెరక గ్రామాలు పరిస్థితులు, ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరు రైల్వే ట్రాక్ సమస్య తెలియజేసారు. రైల్వే ట్రాక్ వద్ద పటిష్టమైన చర్యలు చేపట్టి గొడిచెర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి సరఫరా ఇస్తే మెరక గ్రామాలకు లో- వోల్టేజ్ సమస్య ఉండదని ఎస్ఈకి రామకృష్ణ వివరించారు. స్పందించిన అధికారులు స్థానిక ఏఈ కృష్ణకు సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. విషయం చెప్పిన వెంటనే ఆరు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ లో - వోల్టేజ్ సమస్య పట్ల యుద్ధ ప్రాతిపదికన వైవి సుబ్బారెడ్డి స్పందించడం ఎంతో సంతోష్ దాయకంగా ఉందని రామకృష్ణ, నానాజీ, కొండలరావు మెరక గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..



నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అందరికీ తక్షణమే ఇల్లు కేటాయించాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి దృష్టికి ఆ మండల జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎస్.రాయవరంలో జరిగిన జగనన్న చెబుదాం కార్యక్రమంలో విలేకరులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆయన అర్హత కలిగిన పాత్రికేయులకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## గుడివాడ గురునాధరావుకు ఘన నివాళులు



నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

మాజీ మంత్రివర్యులు దివంగత నేత గుడివాడ గురునాధరావు 68వ జయంతి వేడుకలు సందర్భంగా నక్కపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో గుడివాడ గురునాధరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు శేషారత్నం, పార్టీ నాయకులు గొర్ల బాబురావు, ఐటీ శాఖ జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి రాజేష్, సూరకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్ష-జగనన్న ఆరోగ్య సురక్ష

### మండలంలో పెదబోదుగల్లం హైస్కూలు కేంద్రంగా జగనన్న సురక్ష -340 మందికి వైద్య పరీక్షలు



నక్కపల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య.సురక్ష కార్యక్రమం పేదలపాలిట ఒక వరం అని ప్రముఖ వైద్యనిపుణులు డా.మురళీ కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో పెదబోదుగల్లం గ్రామంలో పెద్దఎత్తున ఈ కార్యక్రమం చేపట్టారు. 340 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి హాజరయిన రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎక్కడకక్కడే విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకున్నవారికి ఖరీదైన వైద్యం లభిస్తుందని ప్రభుత్వమే దానిని భరిస్తుందని తెలియడంతో ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరవడం విశేషంగా భావిస్తున్నారు. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తిస్తే వైద్యం అందేలా ప్రభుత్వం భరించనుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోనుందని పలువురు అభిప్రాయ పడ్డారు. మరొక ప్రముఖ వైద్యులు డా.వంశీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రతీగ్రామంలో ఒకొక్క రోజున నిర్వహించడమేకాకుండా ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వెళ్ళి వివిధ పరీక్షలను చేస్తున్నారని వాటిని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వాలంటీర్లు కూడా ఇంటింటికీ వెళ్ళి బీ.పీ. షుగరు వంటి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రోగులు ఆసుపత్రికి రాలేని సమయంలో క్షేత్రస్థాయిలో ఎమ్.ఎల్.హెచ్.సి. వైద్యులు, ఏ.ఎన్.ఎమ్.లు, ఆశా కార్యకర్తల ద్వారా నేరుగా మందులను ఇంటికే పంపే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, రెవెన్యూ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది. పాఠశాల ఉపాధ్యాయులు, ఎమ్.పీ.ఈ.వో. యు..శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌బి అగ్రహారంలో బాబుతో మేము



నక్కపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం రాత్రి టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారథ్యంలో కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ తనకి సంపూర్ణమైన ఆరోగ్యం ఆ దేవుడు ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించారు. జనసేన, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి పైన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చంద్రబాబు అక్రమ అక్రమ అరెస్టు రుద్దుతున్న పలు కేసులు విషయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరుతూ కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి కక్ష పూర్తిగా వ్యవహరిస్తున్నారని ప్రపంచమంతా చంద్రబాబు నీతికి నిజాయితీకి కట్టుబడిన వ్యక్తిని అటువంటి వ్యక్తిని జైలు పాలు చేయడం దారుణమని అన్నారు. ఈ భారత దేశంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని నలుదిశల అభివృద్ధి చేసిన నాయకుడు ఒక విజన్‌తో ముందడుగు వేసిన మహోన్నతమైన వ్యక్తిని జైల్లో పెట్టి ఆనందం పడడం అది ఒక పైశాచిక ఆనందమే తప్ప ప్రజల హర్షించి ఆనందం కాదని 2024లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. న్యాయం గెలుస్తుంది చంద్రబాబు త్వరగా బయటికి వస్తారని వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు వెదుళ్ల సూరిబాబు, వెదుళ్ల తాతబాబు, కరణం కాసులమ్మ, వెదుళ్ల పద్మ, వెదుళ్ల రామకృష్ణ, పప్పల అప్పారావు, మనివేల్త్ చిరంజీవి, వెదుళ్ల శ్రీను, రాయి శ్రీను గరగా సూరిబాబు, కోశెట్టి శ్రీను, కోశెట్టి అప్పారావు, బుర్రే సత్తిబాబు, ఈగల గుండెపు బాబ్జి, ఈగలు తాతలు, పాల్గొన్నారు.

## పాచిపెంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా గోవిందరావు

పాచిపెంట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



పాచిపెంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా నల్లి గోవిందరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన పాచిపెంటలో మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సీనియర్ జర్నలిస్టు దండి ఏడుకొండలు ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నిక సీనియర్ జర్నలిస్టు దండి ఏడుకొండలు సమన్వయకర్తగా వ్యవహరించారు. అలాగే ఉపాధ్యక్షునిగా చిట్టూరు వెంకటరమణమూర్తి, కార్యదర్శిగా వై.గౌరీశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా పడాల వెంకటరమణ (వార్త) సమన్వయకర్తగా దండి ఏడుకొండలు, కోశాధికారిగా పి.ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పి.సంతోష్‌కుమార్, ఎస్.ఆర్.టి.పి.రాజు, వై.మహేష్, లావేటి ఈశ్వరరావు, వెంకట్ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బాలికలు బంగారు భవిష్యత్ భద్రత కల్పిద్దాం

### రాష్ట్ర బాలల హక్కుల పరిరోణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అధ్యక్షతన జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విజయనగరంలోని అన్ని శాఖల సమన్వయంతో ర్యాలీ, మానవహారం కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు బాలికల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, బాలలతో కలిసి పని చేసే సంస్థలు ను మారు అందరి సూచనలు, సలహాలు సమన్వయ భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన చట్టాలు పథకాలను పర్యవేక్షిస్తూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు పూర్తిస్థాయిలో విద్యనందిస్తున్న ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆదినారాయణ మజిజ జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది కెంగువ జయలక్ష్మి, యశ్వ నాగరాజు, వెన్నెల సంధ్య, రెడ్డి సరస్వతి, తవిటినాయుడు, వెంకటరావు, అప్పారావు, వన్‌స్టాప్ సిబ్బంది సాయి విజయలక్ష్మి, చైల్డ్‌లైన్ సిబ్బంది అరుణ్, అనిల్, మీనా, గౌరి అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబుతో మేము రామభద్రపురం మండల టీడీపీ శ్రేణులు

రామభద్రపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



రామభద్రపురం మండలం మేజర్ పంచాయతీలో బుధవారం బాబుతో మేము మండలం మొత్తంపై, కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలందరూ చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ప్రార్థన జరిపారు. ఈ కార్యక్రమాలు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, కరణం బాస్కరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ కక్షతో చంద్రబాబుపై పెట్టారని వారు అన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

శృంగవరపుకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంను ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఈ మేరకు శిబిరం వద్ద హెల్ప్‌డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, ఐటిరూమ్, ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, కంటి పరీక్షా కేంద్రాలను అలాగే ఐసిడిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పౌష్టికాహారం స్టాల్‌ను ఎమ్మెల్సీ రఘురాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఒక సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్సార్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ఏర్పాటు చేశారని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, సర్పంచ్ సంతోష్‌కుమారి, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, ఎంపిడివో శేషుబాబు, పంచాయతీ ఈవో కన్నబాబు, పలువురు వైసిపి నాయకులు, వైద్యాధికారులు సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## గోవా నేషనలగేమ్స్‌కు డీవీఎల్ విద్యార్థులు ఎంపిక

శృంగవరపుకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



త్వరలో గోవాలో జరగనున్న నేషనల్ బాక్సింగ్ పోటీలకు మండలంలోని భవానీనగర్ డీవీఎల్ వ్యాయామ కళాశాలకు చెందిన బత్తిన లిఖిత, పరవాడ కవితలు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.బార్గవరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషన్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన లిఖిత, కవితలకు వీవీఎల్ కళాశాల అధినేత డాక్టర్ వరలక్ష్మి, డైరెక్టర్ కోలపర్తి రాజేంద్రప్రసాద్, డీవీఎల్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటరమణ, డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.రమేష్, పలువురు ఉపాధ్యాయులు అబినందించి మంచి పతకాలు సాదించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## 320 మందికి ఆరోగ్య తనిఖీలు

కొత్తవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త



వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలో దేవాడ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెగా వైద్య శిబిరంలో 320 మందికి తనిఖీలు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ ఇ.గోపాలకృష్ణ, డి.సీతల్‌వర్మ తెలిపారు. సర్పంచ్ గంత కూర జయకుమారి, రమణ, మండల పార్టీ నాయకులు ఓ.నాయుడు, ఎంపిటిసి ఒబ్బిన వరలక్ష్మి వైస్ సర్పంచ్ ఎ.అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ జి.చిన్నారావు తెలిపారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపిపి నీలం శెట్టి గోపమ్మ, జడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎమ్మార్వో శ్రీనివాస్‌మిశ్రా, మాజీ ఎంపిపి గొరపల్లి శివ, వైసిపి నాయకులు ఒబ్బిన నాయుడు, అప్పారావు, ఎంఇఒ బి.శ్రీనివాసరావు ఈవోపిఆర్‌డి దర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఆశీస్సులతో చంద్రబాబుకు మోక్షం

### టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వనజాక్షి

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



పైడితల్లి అమ్మవారి ఆశీస్సులతో టిడిపి అదినేత చంద్రబాబునాయుడు కేసుల నుంచి విముక్తి పొందాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆకాంక్షించారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో గుర్తించిన సిరిమాను చెట్టును వనజాక్షితో పాటు పలువురు మహిళా నాయకురాళ్లు బుధవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అద్యక్షురాలు వనజాక్షి మాట్లాడుతూ చంద్రబాబును మానసకంగా వేధింపులకు గురిచేస్తున్న సిఎం జగన్‌మోహనరెడ్డిని దేవుడు శిక్షిస్తాడని అన్నారు. అవినీతి మచ్చ లేని చంద్రబాబునాయుడు త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనజాక్షితో పాటు కడగల ఆనంద్‌కుమార్ సతీమణి కడగల సంతోషి మోహిని కుమారి, పార్టీ జిల్లా మహిళా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, అవనాపు రమణమ్మ, జిల్లా మహిళా కార్యదర్శి బొంతు ఉమ, నియోజక వర్గ కార్యదర్శి కోట్ల సునీత, పార్టీ గ్రామ నాయకులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, మద్దిల శ్రీను, పోలుబోతు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, మద్దిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## క్రీడకారులకు శిక్షణ

సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్రసా ్థయి క్రీడపోటీలకు ఎంపికైన గిరిజన క్రీడకారులకు స్థానిక గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్‌దయానంద్ తెలిపారు. బుధవారం క్రీడకారులకు ఇస్తున్న శిక్షణల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐటిడిఎ పరిధిలోని సీతంపేట గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, కేజిబివి, భామిని, మల్లి, గురుకుళ పాఠశాల సీతంపేటకు చెందిన గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరగనున్న హాకీ క్రీడపోటీల్లో పాల్గొననున న్నట్లు చెప్పారు. వీరికి గ్రీన్‌ఫీల్డ్ మైదానంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఎంపికైన క్రీడకారులు శ్రీకాకుళం జిల్లా తరుపున ఎంపికై ఉన్నారన్నారు. ఈ శిక్షణలో కోచ్ రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో ప్రజలదే అంతిమ తీర్పు

పార్వతీపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త



ప్రజాక్షేత్రంలో ప్రజలు చెప్పినదే అంతిమతీర్పుని నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కలిసి నియోజకవర్గంలోని ఒకటో వార్డులో ఇంటింటికి వెళ్ళి టీడీపీ పార్టీ అధినాయకుడు అక్రమ అరెస్టు, ఈ వైసిపి ప్రభుత్వం ఆయనపై పెట్టిన తప్పుడు కేసులపై వివరించారు. ఈ సందర్భంగా విజయ్‌చంద్ర జగదీష్ మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలు చెప్పినదే అంతిమ తీర్పుని, ఈ వైసిపి ప్రభుత్వం తమ అదినాయకుడు చంద్రబాబునాయుడుపై పెట్టి ంచిన తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులపై ప్రజా క్షేత్రంలో ప్రజలతోనే తీర్పు చెప్పించేలా ఉద్దేశ్యంతో తాము గుడ్‌మార్నింగ్ పార్వతీపురం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని దీనిలో భాగంగా తాము ఇంటింటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాల, తద్వారా వారు పొందుతున్న పైశాచిక ఆనందంపై వివరించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశంలో ఉన్న ప్రతి నాయకులు, కార్యకర్తలు నడుం బిగించి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన స్వప్రయోజనాల కోసం ఎలా వాడుకుంటున్నాడో వివరించాలని పిలుపునిచ్చారు. ఎప్పుడు డిల్లీకి తన స్వప్రయోజనాల కోసం వెళ్ళడం తప్ప ఏనాడు రాష్ట్రల కోసం గాని, రాష్ట్రం గురించి గాని రాష్ట్రానికి రావాల్సిన నిధులు గురించి కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడిన పాపన పోలేదని అన్నారు. ఈ నాలుగేళ్ళలో పరిపానలలో తాను కోర్టుకెళ్ళకుండా, తన తమ్ముడు కోర్డుకెళ్ళకుండా బందు వర్గాన్ని చూసుకోవడానికి ఆయన సరిపోయిందని రాష్ట్ర అభివృద్ధి పట్టించుకోవడానికి సమయం లేకపోయిదన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రగతి వైపు ఎలా పరుగులు తీసిందో ఇప్పుడు ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రగతి ఎలా కుంటుపడిందో ప్రజలు గమనిస్తున్నారని దీనికి ప్రజలు తమ ఓటుతోనే సమాధానం చెబుదామన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని చివరికి చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయని వ్యక్తిగా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షుడు కోలా వెంకటరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు గంట్రెడ్డి రవి, అరుకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొట్టపు వెంకటనాయుడు, ఐటిడిపి కోఆర్డినేటర్ బార్నాల సీతారాం, కౌన్సిలర్ బడే గౌరునాయుడు, కోలా మధు, తాతపూడి వెంకటరమణ, దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు కాళ్ల శంకరరావు ఎంపిక

### అభినందించిన ప్రజా ప్రతినిధులు

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



ఢిల్లీలో ఈ నెల 16 నుంచి ఐదు రోజుల పాటు జరుగునున్న జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన కాళ్ల శంకరరావు ఎంపికయ్యారు. ఈయన ప్రస్తుతం మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల కబడ్డీ ఎంపిల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి శంకరరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. శంకరరావు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), మొయిద సర్పంచ్ అట్టాడ కృష్ణ, పూతికపేట సర్పంచ్ లెంక మంగమ్మ, ఎంపీటీసీ పెనుమత్స సంతోష్‌బాబు, నెల్లిమర్ల నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, ఎంపీడీఓ గిడుతూరి రామారావు, మొయిద పంచాయతీ కార్యదర్శి యడ్ల రమణ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు అభినందించారు.

## సంతోష్ ట్రోఫి ఫుట్ బాల్ పోటీలకు రామకృష్ణ ఎంపిక

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



మహారాష్ట్రలో ఈ నెల 13 నుంచి 23 వరకు జరుగునున్న జాతీయ స్థాయి సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలకు నెల్లిమర్ల రిక్రియేషన్ ఫుట్ బాల్ క్లబ్ (ఎన్ఆర్ఎఫ్‌సి) కు చెందిన క్రీడాకారుడు బెల్లాన రామకృష్ణ అలియాస్ సంతు ఎంపికయినట్లు ఎన్ఆర్ఎఫ్‌సి క్లబ్ అధ్యక్షుడు సురేస్, కార్యదర్శి మజ్జి గురుమూర్తి చెప్పారు. బుధవారం నెల్లిమర్లలో వారు విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ జట్టుకు రామకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తాడని వారు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణను సురేస్, గురుమూర్తి, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు తదితరులు అభినందించారు

## జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ముగ్గురు క్రీడాకారులు ఎంపిక

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



గోవాలో జరుగునున్న 37వ జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికయినట్లు జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి.లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనపతి గురు నాయుడు 55 కిలోల కేటగిరీలో, ఎస్.పల్లవి 64కిలోల కేటగిరిలో, సిహెచ్ లక్ష్మి 81 కిలోల కేటగిరిలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ ముగ్గురిని లక్ష్మితో పాటు చల్లా రాము అభినందించారు

## జగన్ పాలనా తీరుపై ప్రతి ఒక్కరు దృష్టిపెట్టాలి

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



వైసిపి పాలనా తీరు ను ప్రతి ఒక్కరు సమగ్రంగా తెలుసుకుని రానున్న ఎన్నికల్లో తగిన విధంగా బుద్ది చెప్పాలని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు మండలంలోని తంగుడుబిల్లి గ్రామంలో బుధవారం బంగార్రాజు ఆద్వర్యంలో 'బాబుతో నేను' కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్ అరాచక, నియంతృత్వ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్కరు చంద్రబాబును, టిడిపిని సపోర్ట్ చేయాలని అన్నారు. జగన్ చంద్రబాబుపై అక్రమకేసులు బనాయించి జైలుకు పంపించారని , ఈ వయస్సులో చంద్రబాబును మానిసికంగా, శారీరకంగా వేధింపులకుగురిచేయడం అన్యాయమని అన్నారుఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజరావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, ఎంపీటీసీ చందకచిన్నంనాయుడు , మాజీ సర్పంచ్ కురిమనేని వెంకటరమణ, మాజీ ఎంపిటీసీ కురిమినేని గురునాయుడుతదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

నెల్లిమర్ల, అక్టోబరు 11 ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతర్థం రామస్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు అర్చకుల ఆధ్వర్యంలో బుధవారం కూడా శాస్త్రోక్తంగా కొనసాగాయి. స్వామి వారికి పట్టు పవిత్ర ధారణ నిర్వహించారు. తొలుత ప్రాత:కాలార్చన, బాలబోగం తర్వాత ఉత్సవ మూర్తుల వద్ద విశ్వక్షేనారాధన, పుణ్యాహవచనం, అష్టకలశ ఆరాధన, శ్రీరామచంద్ర స్వామి వారికి పంచామృత వివిధ నదీ జలాలతో అభిషేకం నిర్వహించారు. యాగశాలలో ప్రాయశ్చిత్తం హోమాలు, శ్రీరంగం నుంచి తీసుకుని వచ్చిన పట్టుదారాలతో తయారైన పవిత్రములను తీసుకువచ్చి శ్రీరామచంద్రస్వామి దృవమూర్తులకు, ఉత్సవ మూర్తులకు ,ఉపాలయాల మూర్తులకు అర్చకులు అలంకరించారు. స్వామి వారికి మహానివేదన, మంగళాశాసనం వైదిక సిబ్బంది నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో విశేష హోమాలు నిర్వహించారు. ఇఓ బిహెచ్‌వీఎస్ఎన్ కిషోర్‌కుమార్ పర్యవేక్షించారు, అర్చకులు ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహా చార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు నిర్వహించారు. గురువారం ఉదయం పవిత్ర విసర్జన, పూర్ణాహుతి, కళ్యాణోత్సవం, పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

## జిల్లేడు కషాయంతో పోషకాలు సమృద్ధి

గరుగుబిల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని సంతోషిపురం ఆర్‌బికె వద్ద 400 లీటర్ల జిల్లేడు ద్రావణం తయారు చేయటం జరిగింది. వంద లీటర్ల నీటిలో 20 కేజీలు జిల్లేడు ఆకులు, 20 లీటర్ల గోవు మూత్రం కలిపి 48 గంటలు మరగనివ్వాలని పత్తి, అరటి, వరి ఏ పంటలో అయిన పొట్ట దశలో జిల్లేడు ద్రావణం పిచికారి చేస్తే వరిలో గింజ బరువు, అరటి, పత్తిలో కాయలు ఏపుగా పెరుగుతాయి వీటితో పాటు తెగుళ్ళు పురుగులు నివారణ కూడా జరుగుతుందని రైతు భరోసా కేంద్రాల్లోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వివిఎ ఎ.హరిష్, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, శ్రీను, సన్ని రైతులు లక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## ఓటమి భయంతో చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారు

గుర్ల, అక్టోబర్ 11 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి భయంతో చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారని రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు అన్నారు. బుధవారం తెట్టంగి పోలయ వలస గ్రామాలలో బాబుతో నేను కార్యక్రమం యూనిట ఇన్‌చార్జి నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు ఎన్.నారాయణరావు ఆధ్వర్యంలో బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వెన్నె ప్రతీ గడపకు వెళ్ళి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనపై ప్రతి ఒక్కరికీ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ చంద్రబాబును సీఎం అయితేనే సాధ్యమన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చంద్రబాబు గెలుపును ఆపలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలంతా అధైర్య పడోద్దని దీమాగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు గేదెల లక్ష్మనాయుడు, జిల్లా నాయీబ్రాహ్మణ కమిటీ కార్యదర్శి బి.సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జమ్ము చిన్నప్పలనాయుడు, పంచాయతీ వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కదిలి వచ్చిన అధికార గణం

లక్కవరపుకోట, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యలు మండల పరిధిలోని పరిష్కరించే ఉద్దేశ్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహింఆరు. జిల్లా కలెక్టర స్వయంగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర మయూర్ అశోక్ ఆర్డీఓ ఎం.వి.సూర్యకల ఇతర అన్ని శాఖాధిఆకరులు తరలి వచ్చారు. అయితే ఈ కార్యక్రమంపై మండల అధికారుల విస్తృత ప్రచారం చేయడంతో ప్రజలు నుంచి మంచి స్పందన రావడంతో ఎక్కువ ఆర్జీలు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఎక్కువ మంది కొంత మంది ప్రజలు పాల్గొని జిల్లా కలెక్టర్‌కి నేరుగా తమ సమస్యను తెలుసుకున్నారు. కలెక్టర అక్కడికక్కడే సంబందించి అధికారులకు సమస్య పరిష్కరించాలని సూచించారు. గ్రీవెన్స్‌ను వెంటనే పరిష్కరించి రిపోర్టు పంపాలని అధికారులను ఆదేశించారు. తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రానీయవద్దన్నారు. ఆర్జీలు పరిష్కరించడంతో పాటు ఉద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జగనన్నకు చెబుదాం అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో జరిగే కలెక్టర్ గ్రీవెన్స్‌లాగే కొనసాగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర మయూర్ అవోక్,. ఆర్డీఓ సూర్యకల పాల్గొన్నారు. అయితే ఆర్జీలు పరిష్కారం అవుతున్నాయో అనే ప్రశ్నకి ప్రజలు మిశ్రమంగా స్పందించడం పట్ల అధికారులు ఆలోచన చేయాలి ఎంపిడిఒ రూపేష్ ఏర్పాట్లను పర్యవేక్షించగా జిల్లా మండల స్థాయి చెందిన అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం

విజయనగరం అర్బన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త



దేశంలో ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం ఏర్పడుతుందని పేద, ధనిక అనే బేదాలు తొలగిపోతాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. అందుకనుగుణంగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలు సాగుతున్నాయని చెప్పారు. పేద వర్గాలందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమదన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోటరీ లీడ్ ఇండియా పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్లో జరిగిన విద్యాబేరి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత భరతమాత, స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం చిత్రపటాల వద్ద పూల మాలలు వసి నివాళులు అర్పించారు. జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. వందేమాతం ప్రార్థన గీతం అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ విద్యతోపాటు, చిన్ననాటి నుంచే ఉన్నత విలువలు అందించాలన్న సదుద్దేశ్యంతో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా లీడ్ ఇండియా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. చదువుతో పాటు క్రమశిక్షణ, ఒక లక్ష్యం ఏర్పరిస్తే పిల్లలు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుతారన్న మంచి ఉద్దేశ్యంతో సంస్థ పౌండర్ డాక్టర్ సుదర్శన ఆచార్య వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా పౌండర్ డాక్టర్ ఎం.బీ సుదర్శన ఆచార్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వైసిపి యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్, ఎస్.ఎస్.రెడ్డి, సీతా, డాక్టర్ వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, సూర్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

మెంటాడ, అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోస్టల్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.సాయి కిశోర్ ఆదేశాల మేరకు పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా 6-9 తరగతుల విద్యార్థులకు డివిజల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా అనే అంశంపై నిర్వహించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో మొదటి, రెండు, మూడు స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు అరుణ, పోస్టల్ సిబ్బంది కెంగు శ్రీనివాస్, రేవంత్ పూర్ణిమ, చంటి, సింహాద్రి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ సేవల పై వివరించండి : పీవో కల్పనకుమారి

సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త

నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్య శ్రీ పథకం గూర్చి పూర్తిస్థాయిలో అందరికి అవగాహన కల్పించాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆదేశించారు. బుధవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్‌లతో పీవో కల్పనకుమారి సమీక్షించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు ఆరోగ్య శ్రీ పథకం ప్రయోజనాలను ప్రజలు వివరించాలన్నారు. వైద్య సిబ్బంది ఈ పథకం పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో అవగామన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన వ్యాధులన్నింటికి ఆరోగ్య శ్రీ వర్తించేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో కో ఆర్డినేటర్‌లు డాక్టర్ కొయ్యాన అప్పారావు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## రక్తహీనత నివారణ పై అవగాహన

సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత వ్యాధి అనేది చాలా మందిలో ఉంటుందని, దీని పై పూర్తిగా అవగాహన పెంచుకుంటే పౌష్టికాహారం ద్వారా రక్తహీనత నుండి బయటపడవోచ్చునని గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం, డిప్యూటి డిఇఓ లిల్లీరాణి అన్నారు. బుధవారం నౌగుడ గ్రామంలో రక్తహీనత నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థినిలచే నాటిక రూపంలో ప్రదర్శన ఇచ్చి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## డిఎస్పీ ఆకస్మిక తనిఖీ

సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక పోలీస్‌స్టేషన్‌ను పాలకొండ డిఎస్పీ ఐవి క్రిష్ణారావు ఆకస్మిక తనిఖీ చేపట్టరు. బుధవారం పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి క్రైమ్‌రేట్ పై ఆరాతీసారు. అలాగే రికార్డులను పరిశీలించి, పోలీస్‌స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసి వారి వెల్ఫేర్ గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో డిఎస్పీతో పాటు స్టేషన్ ఎస్సై నీలకంఠరావు ఉన్నారు.

12-10 Pg 9cheli :Layout 1 1/1/02 9:53 AM Page 1



# రాళ్ల భూమిలో రతనాలు పండిస్తూ..

ఆసక్తిని జోడించారు. చెమట చిందించారు.. టెక్నాలజీని అంది పుచ్చుకొన్నారు.. వ్యవసాయ శాస్త్రవేత్తలు అబ్బురపడేలా.. మార్కెటింగ్ నిపుణులు ముక్కున వేలేసుకునేలా.. రాళ్ల భూమిలో రతనాలు పండిస్తున్నారీ మహిళా రైతులు. ఇప్పుడు వాళ్ల క్షేత్రాలు వ్యవసాయ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు సందర్శన స్థలాలుగా మారిపోయాయి.



**దానిమ్మసాగుతో అద్భుతాలు...** ఉన్నత చదువులు చదివారు. మంచి ఉద్యోగాలు సాధించారు. అయినా నేలమ్మకు దూరం అయ్యామని అసంతృప్తి. ఉద్యోగాలు వదిలేసి దానిమ్మ సాగు మొదలు పెట్టారు. నాలుగేళ్లలోనే రూ. కోట్ల సంపదని సృష్టించారు. వారే ప్రకాశం జిల్లాకు చెందిన అక్కాచెల్లెళ్లు రామరాజు లక్ష్మీసుజాత, బద్దులూరి విజయలక్ష్మి. వ్యవసాయం పట్ల వాళ్ల నాన్నకు ఉన్న మక్కువే వీరికీ అబ్బింది. పెద్దమ్మాయి లక్ష్మీ సుజాత ఐదేళ్లక్రితం తాళ్లూరు మండలంలో 25 ఎకరాలు కొన్నారు. మహారాష్ట్ర నుంచి భగవాన్ రకం దానిమ్మ మొక్కలు తెచ్చి నాటారు. చెల్లెలు విజయలక్ష్మినీ భాగస్వామురాలిని చేశారు. ఇద్దరూ రేయింబవళ్లూ శ్రమపడ్డారు. ఆ కష్టం ఫలించి తొలుత 20 టన్నుల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది 120 నుంచి 150 టన్నుల వరకు దిగుబడి వస్తుందట. వీటితో కోటిన్నర వరకూ వ్యాపారం జరుగుతుందని అంటున్నారు. చెన్నై, హైదరాబాదులకు వీటిని ఎగుమతి చేస్తున్నారు. 30 మంది మహిళలకు ఉపాధీ కల్పిస్తున్నారు. 'ప్యాసెంట్ ఆగ్రో' సంస్థను ప్రారంభించి ఇతర రైతులకు దానిమ్మ సాగులో మెలకువలు అందిస్తున్నాం. త్వరలో కావ్య ఆగ్రో పేరుతో దానిమ్మ స్నాక్‌ప్యాక్, జ్యూస్, జామ్ లాంటి ఉత్పత్తులను తీసుకురానున్నాం' అంటున్నారీ సోదరీమణులు.



**500 ఎకరాల్లో సాగు....** చిన్నప్పుడు నాన్నతో పాటు పొలానికి వెళ్లిన అనుభవం ఆమెను పెద్దయ్యాక సాగు వైపు మళ్లేలా చేసింది. వరంగల్ జిల్లాకు చెందిన సీతామహాలక్ష్మి వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. భర్త సత్యనారాయణ పోలీస్ శాఖలో చేసేవారు. రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. భర్త ఉన్నప్పుడు ఆయన ప్రోత్సాహంతో సొంత భూమితో పాటు కొంత కౌలు తీసుకుని మొత్తం 500 ఎకరాల్లో సాగు చేసి 2000 మందికి ఉపాధి కల్పించారు. ప్రభుత్వం నుంచి ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం 60 ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ సువారు 150 మందికి ఉపాధి కల్పిస్తున్నారు వరి, పత్తి, వేరుసెనగ, కూరగాయలు, మునగ, మామిడి తోటలు లాంటివి పండిస్తున్నారు. కొవిడ్ సమయంలో అనాథలు, శరణార్థులకు అన్నదానం చేసేవారు. స్థానికంగా ఉచిత వైద్య సేవలూ అందిస్తు న్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహా మరెన్నో సంస్థల నుంచి పురస్కారాలనీ అందుకున్నారు. సీతమహాలక్ష్మి ఇద్దరు కుమారులూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 'అమ్మా నాన్న' సేవా సొసైటీ ప్రారంభించి వృద్ధులు, అనాథల కోసం సేవా కార్యక్రమాలూ చేపడుతున్నారు.

**సొంతగా నేర్చుకుని ..** సుజాత భర్త కోటేశ్వరరావు మెరైన్ ఇంజనీర్‌గా తమిళనాడులో పనిచేయడంతో ఆమె కుటుంబంతో చెన్నైలో నివాసముండే వారు. అక్కడ అన్నీబాగున్నా భోజనం బాగుండేది కాదు. పంట లోనే ఏదో తేడా ఉందని పించింది. చివరికి ఓ రోజు తానే సొంతంగా ఆహారం పండించాలని ఆలోచన చేశారు. సొంతూరు ఒంబోలుకు మకాం మార్చి.. పాలేకర్ విధానా లను అధ్యయనం చేశారు. బి.ఎ. చదివిన ఆమె పుస్తకాలు, యూట్యూబ్ వీడియోల తో సాగు గురించి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లా కొనమెట్ల మండలం పెదారకట్ల సమీపంలో 35 ఎకరాలు కొని, 15 ఎకరాలు కౌలు తీసుకొని మొత్తం 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. మునగ, సీతాఫలం, బొప్పాయి, ఉసిరి, దానిమ్మ, జామ, నేరేడు వేసి అంతరపంట లుగా నువ్వులు బొబ్బర్లు, మినుము, పెసర సాగు చేశారు. అరికలు, సామలు, జొన్నలు, రాగులు వంటి 15 రకాల పంటలతో నిత్యం ఆదాయం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మినీ వాతావరణ కేంద్రా ఏర్పాటు చేసుకుని, రిమోట్ సెన్సింగ్ ద్వారా మొక్క, మట్టి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటున్నారు. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో వెబ్‌సైట్‌నూ వాట్సప్ గ్రూప్‌నీ ఏర్పాటు చేసుకున్నారు. వీటి ద్వారా నాణ్యమైన పసుపు, కారం, పప్పులు, చిరుధాన్యాలు, నూనెలు, పచ్చళ్లు వంటివి విక్రయిస్తున్నారు సుజాత. గత ఏడాది కేవలం చిరుధాన్యాలు, అంతరపంటల ద్వారా ఆమెకు వచ్చిన ఆదాయమే రూ.23 లక్షలు!





**పురుగు మందులేని పంటతో...** హైమావతి భర్త బోసుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో మొదట్లో రసాయన ఎరువులతోనే పంటలు పండించే వారు. వయసు కారణంగా వ్యవసాయాన్ని వదిలేద్దా మను కున్న తరుణంలో.. పూర్వీకుల మాదిరిగా రసాయ నాలు వాడకుండా, సహజ పద్ధతుల్లో నూనెగింజలు, పప్పు ధాన్యాలు, వరి పండించాలనే ఆలోచన చేశారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కిలారు రాజశేఖర్ కూడా ప్రోత్సహించ డంతో మంగళగూడెంలో 50 ఎకరాలు కొనుగోలు చేశారు. పినపాక నుంచి ఖమ్మం వచ్చి రాళ్లూరప్పలు, పెద్దపెద్ద చెట్లతో ఉన్న భూమిని సేంద్రియ పద్ధతిలో సాగు చేశారు. అందులో పెసర, మినుములు, కందులు, వేరుసెనగ, వరి వేశారు. పురుగు మందు లేకుండా జామ, ఆపిల్‌బేర్ పండ్లు సాగుచేశారు. ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకోవ డానికి యూట్యూబ్ ని చక్కగా వినియెగించుకున్నారు హైమ. మెదక్, గుంటూరు, వైరాకృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచ నలూ పాటించారు. మహారాష్ట్ర నుంచి సూపర్‌గోల్డ్ సీతాఫలం, బంగ్లాదేశ్ నుంచి కశ్మీర్ రెడ్‌యాపిల్ బేర్, గుంటూరు పెద్దలంక నుంచి అలహాబాద్ సఫేదా, తైవాన్ జామ(పింక్) పండ్ల మొక్కలు, ఆరు రకాల్లో మామిడి మొక్కలు తెచ్చి సాగు చేస్తున్నారు. 300 మేకలు, గొర్రెలను, ఆవులను ❑

# జుట్టు శుభ్రత కోసం..

షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడిపోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...



**చుండ్రు మాయం...** గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా....** జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్లిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితిలోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# స్టఫ్డ్ గులాబ్ జామ్



**కావల్సి నవి :** బ్రెడ్ స్లైసులు – ఆరు, కోవా – మూడు టేబుల్ స్పూన్లు, అన్ని రకాల డ్రైఫ్రూట్స్ పలుకులు రెండు టేబుల్ స్పూన్లు, చక్కెర– టేబుల్ స్పూను, యాలకుల పొడి – పావుచెంచా, నెయ్యి – వేయించడానికి సరిపడా,

**పాకం కోసం :** చక్కెర – కప్పు నీళ్లు – అరకప్పు.

**తయారీ విధానం :** ముందుగా చక్కెర పాకం చేసి పెట్టుకోవాలి. ఇందుకోసం ఓ గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. తీగపాకం వచ్చాక పోయిమీద నుంచి దింపేయాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైసుల అంచుల్ని తీసేసి ఒక్కోదానిపై కొద్ది నీళ్లు చల్లి అప్పడాల కర్రత వత్తినట్లు చేసి ఓ పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో కోవా, డ్రైఫైట్స్ పలుకులు, చక్కెర, యాలకులపొడి తీసుకుని చెంచా నీళ్ల చల్లి పిండిలా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. ఒక ఉండను తీసుకుని బ్రెడ్‌స్లైసు మధ్యలో ఉంచి అంచుల్ని మూసేయాలి. ఆ తరవాత ఉండ వచ్చేలా చేత్తో గట్టిగా నొక్కినట్లు చేసుకోవాలి. అప్పుడే డ్రైఫ్రూట్స్ మిశ్రమం ఇవతలకు రాకుండా ఉంటుంది ఇలా మిగిన స్లైసుల్నీ ఇలానే చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి ఒక్కో ఉండను వేయించి తీసుకోవాలి. కొద్దిగా వేడి చల్లారాక చక్కె పాకంలో వేసి ఐదు నిమిషాలయ్యాక తీసేయాలి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్టఫ్డ్ గులాబ్‌జామ్‌లు సిద్ధం.❑

# అందమైన వెలుగుల కుండీలు



మొక్కలు ప్రతి ఇంటిలోనూ అలంకరణలో భాగమవుతున్నాయి. దీనికి మరింత అందం ఎందుకు పెంచకూడదు? ఇదే ఆలోచన వచ్చినట్టుంది తయారీదారులకు! కుండీలకు లైట్లను జత చేశారు. మొక్కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమరుస్తున్నారు! సోలార్‌ని కొన్నయితే.. బ్యాటరీతో నడిచేవి కొన్ని. రాత్రియ్యేసరికి గార్డెన్, వసారా వెలుగులతో నిండి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేస్తాయి. భిన్న ఆకారాలు, రంగుల వెలుగుల్లో దొరుకుతున్నాయి. నచ్చినవి ఎందుకోవడమే తరువాయి.















**చెలి చిట్కా**

క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసననచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑



# పరీక్షలు చేయించుకుని మందులు వాడండి !

**వ్యధ**

**ప్రశ్న:** ఉదయం నిద్రలేవగానే నాకు తలనొప్పి ప్రారంభం అవుతుంది. వికారంగా ఉండటంతో పాటు వాంతికి వచ్చేలా అనిపిస్తుంది. నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. పలువురు స్నేహితుల సలహాలు తీసుకుని, వారు చెప్పిన చిట్కాలు పాటించాను అయినా ఎలాంటి మార్పురాలేదు. కొందరు నిద్రలేవగానే గోరువెచ్చటి నీటిలో తేనె, నిమ్మ రసం కలుపుకుని తాగమన్నారు. అది తాగిన తరువాత కొద్దిసేపు తగ్గినట్టు అనిపించినా షరా మామూలుగానే ఉంటుంది. సహజంగా గర్భం దాల్చిన రోజుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. నాకు ఇప్పుడు 45 ఏళ్ళు. ఐదేళ్ళ క్రితమే గర్భసంచి తీసేశారు. కాబట్టి అలాంటి సమస్య లేదు. కొంతమంది రోజు ఉదయమే వాకింగ్ చేస్తే తగ్గి పోతుందని చెప్పారు. నాకు ఉదయం లేచి ఇంటి పనులు చేయడానికే సమయం సరిపోదు. భర్తను ఆఫీసుకు, ఇద్దరు పిల్లలను కాలేజికి పంపేవరకు తీరికే ఉండదు. సాయంత్రం వాకింగ్ వెళ్లాలన్నా వీలుపడటం లేదు. ఇటీవల ఒక వాస్తు నిపుణున్ని తీసుకొచ్చి చూపించాము. నైరుతిలో దోషం ఉందని చెప్పారు. ఇది అద్దె ఇల్లు కాబట్టి మరొక ఇంటిలోకి మారమని చెప్పారు. వాస్తు ఎలా ఉన్నా మా ఇంటికి గాలి, వెలుతురు సక్రమంగా రాదు. వంటగదిలో వెలువడే వాయువులు కూడ బయటికి పోయే అవకాశం లేదు ఈ మధ్యనే ఎగ్జాస్ట్ ఫ్యాన్ బిగించాము. ఇదిలా ఉండగా మాకు కొన్ని ఇంటి సమస్యలు ఉన్నాయి. మా అత్తమామ సహకరించరు. కొద్ది ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయి. మా వారు ఏదీ పట్టించుకోరు దీనివల్ల మనసుకు కొద్ది కష్టంగా ఉంటుంది. ఇటీవల ఒక డాక్టరును కలిస్తే ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. తలనొప్పి ఎక్కువగా ఉంటే వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. అలాగే మల్టీవిటమిన్ మాత్రలు రోజు వేసుకోనున్నారు. పది రోజుల నుంచి మాత్రలు వాడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. తలనొప్పికి మాత్రమే వేసుకుంటే ఆ పూట తగ్గుతుంది. మళ్లీ సాయంత్రం వస్తున్నది. హోమియో మందులు వేసుకుంటే మంచిదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. అయితే అవి దీర్ఘకాలం వాడవలసి ఉంటుందని అంటున్నారు కొందరు. ఆయుర్వేధ వైద్యం మంచిదని సలహా ఇస్తున్నారు. రోజు యోగ ప్రాణాయామాలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని కొందరు చెప్పారు. అసలు నా సమస్య ఏమిటి సరైన పరిష్కారమార్గం ఏది అన్నది అర్థం కావడం లేదు. వ్యాధి వచ్చినవారు వెర్రివారు ఒకటే అన్నట్టు ఉంది నా పరిస్థితి. ఈ దశలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి. **- ఒక సోదరి, కావలి**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. సహజంగా మీరు చెప్పే లక్షణాలు గర్భం దాల్చిన కొత్తలో కనిపిస్తాయి. దీనినే వికారం అంటుంటారు. ఇది తగ్గడానికి పుల్లని పండ్లు తినమంటుంటారు. అలాగే తినాలి అనిపిస్తుంటుంది. పాతకాలం సినిమాలలో గర్భం దాల్చింది అని చెప్పడానికి వాంతులు అయినట్టు చూపేవారు. పుల్లమామిడి కాయ తింటున్నట్టు చూపించేవారు. ఒక్కోసారి వ్యంగ్యం పండించడానికి వాంతులను చూపించి అవి గర్భం దాల్చిన వాంతులుకావు అజీర్తి వాంతులు లేదా మరో రకం అంటూ ఉంటారు. ఇవి పైకి నటనలా కనిపించినప్పటికి అందులో కొంత శాస్త్రీయత కూడా ఉంది. గర్భం దాల్చిన సమయంలో హార్మోన్లలో మార్పులు వస్తాయి. బరువు, బిపిలో తేడాలు వస్తాయి. శరీరంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. భయం, ఆందోళన, ఒత్తిడి తలెత్తుతుంది. నీరసం అలసట ఆవహిస్తాయి. దీనివల్ల తలనొప్పి, వికారం వాంతులు, అలసట, నీరసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గర్భం దాల్చక పోయినా హార్మోన్లలో మార్పులు లేదా అసమతుల్యత ఏర్పడే స్థితి వస్తుంది. మీరు గర్భసంచి తొలగించుకున్నా అని చెప్పారు. దీనివల్ల కూడ హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తరువాత, రక్తపోటు మధుమేహం, లివర్ సమస్యలు, అజీర్తి, ఆహారలోపం లాంటి పలు సమస్యలవల్ల మీరు చెప్పిన కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అలాగే భయం, ఆందోళన, మానసిక ఒత్తిడి, దిగులువల్ల కూడ కొన్ని లక్షణాలు తలెత్తుతాయి. అలాగే శరీరంలో విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఇతర మినరల్స్ తగ్గడం వల్ల కూడా శారీరక సమస్యలు, ఉత్పన్నమయే అవకాశాలు ఉన్నాయి. ఇంటివాస్తు దోషం వల్ల సమస్యలు వస్తాయని చెప్పడం అశాస్త్రీయం అయినప్పటికి గాలి, వెలుతురు లేని ఇంటిలో కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి మీ సమస్యలు పలు అంశాలు కారణంకావచ్చు. కాబట్టి వెంటనే మీరు డాక్టరును కలిసి అన్ని పరీక్షలు చేసుకుని తగిన చికిత్స ప్రారంభించండి. వీలైనంతవరకు ఇంటిలోకి గాలి. వెలుతురు వచ్చేలా, కిటికీలు, తలుపులు తెరచి పెట్టండి. వాకింగ్ వెళ్లే అవకాశం లేకుంటే ఉదయం లేదా సాయంత్రం వీలును బట్టి యోగ, ప్రాణాయామాలు చేయండి. సమతుల ఆహారం తీసుకోవడం చాల అవసరం. అవసరం విషయాలు పట్టించుకోవడం మానేయండి. లేదా వాటికి పరిష్కార మార్గాలు ఆలోచిం చండి. నిద్రలేమి లేకుండా జాగ్రత్తపడటం చాలమంచిది. వీలైతే వారంలో ఒకటి, రెండు సార్లు అయినా బయటకు వెళ్లి సరదాగా గడపడానికి ప్రయత్నం చేయండి. చక్కని చికిత్స అన్ని వైద్య విధానాలోను ఉంటుంది. కాబట్టి పరీక్షలు చేసుకుని సమస్య నిర్ధారించుకుని వైద్యం తీసుకోండి. ❑




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

# సాయి సర్వాంతర్యామి

**ఆధ్యాత్మికం**

**సాయిబాబా బోధనా** పద్ధతే వేరుగా ఉంటుంది. ఒక్కొక్క భక్తునిది లేదా సందర్శకునిది ఒకొక్క మనస్తత్వం. సాయిని దర్శించే ఆ భక్తులు, సందర్శకులు వివిధ కోరికలతో వస్తుంటారు. సాయివారికి మేలు చేసి పంపేవారు. విషయం ఏమిటంటే ఆ భక్తుల పుర్వాపరాలు సాయి అడగరు. అంటే రోగం తెలుసుకోకుండానే వైద్యం చేసినట్లు. ఆయా సందర్భాలలో సాయి మాటలు వేరుగా ఉంటాయి. గుప్తే అనే ఒక వ్యక్తి జనవరి 14న 1912లో షిరిడీకి వచ్చాడు. సాయిని దర్శించటా నికి. ఏదైనా కోరిక ఉన్నదో లేదో తెలియదు. జనవరి 15న సాయి బాబా ద్వారాకామాయిలో ఒక పెద్ద కథను చెప్పారు. అందులో అనేక సంఘటనలు ఉన్నాయి. తలా తోక తెలియలేదు. అక్కడే ఉన్న కలెక్టరుకు, తరువాత తెలిసింది. అవన్నీ గుప్తే జీవితంలో జరిగిన సంఘటనలే అని. యం.జి. ప్రధాన్ బొంబాయి నివాసి. ఆయన మొదటి సారిగా షిరిడీ వచ్చి సాయిని దర్శించుకుని ద్వారకామాయిలో కూర్చున్నాడు. అతని తోటలో పండిన రామా ఫలాలు, సీతా ఫలాలను సాయికి సమర్పించాడు. సాయి 'ఎవరీ తెలివి తక్కువ వాడు? కొడుకు పోయినందుకు బాధపడుతున్నాడు? చనిపోవటమంటే భూమిలో కలసి పోవటమే కదా! శరీరము ఎప్పటికైనా మట్టిలో కలిసిపోవలసిందే! దానికి దుఃఖించటమెందుకు?' అన్నారు. సాయి అక్కడున్న భక్తులతో ప్రధాన్ తోటలో ఏ ప్రదేశంలో ఎన్ని సీతాఫలం, రామాఫలం చెట్లు ఉన్నాయి, ఆతని కుమారుని మరణం, ఆతని దుఃఖం గురించి చెప్పాడు. ఇన్ని వివరాలు తెలియ చెప్పటానికి సాయి బొంబాయి వెళ్లలేదు. లేదా ఆ వివరాలన్నీ ప్రధాన్ సాయికి చెప్పలేదు. అసలు మొదట సారిగా షిరిడీకి వచ్చిన ప్రధాన్ నోరే తెరవలేదు. ఇవన్నీ సాయికి ఎలా తెలిసాయి? ఇదీ సాయి బోధనా పద్ధతి. కథలన్నీ కంచికి చేరతాయి. ప్రతి సందర్శకుని విషయాలన్నీ సాయికి తెలుస్తాయి. ఎందుకంటే సాయి సర్వాంతర్యామి. విపరించి గాథలను, బాధలను సాయికి చెప్పనక్కరలేదు. అంటే, సాయి మనలను చూస్తూనే ఉన్నాడు, చూస్తూనే ఉంటాడు అది తెలుసుకోవాలి అందరూ..





- యం.పి.సాయినాథ్

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 62 వినతులు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండలంలో వివిధ సమస్యలపై 62 వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు తమ సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చి వినతులు సమర్పించారు. ముఖ్యంగా తంపరకు ఆనుకుని ఉన్న రైతులు, వడ్డితాండ్ర స్వదేశీ మత్స్యకారులు మూలపేట రహదారిలో రాజపురం బ్రిడ్జిల వద్ద వరద నీటి ప్రవాహానికి అడ్డంగా గ్రావెల్‌రోడ్డు వేయడం వల్ల వరదనీరు సముద్రంలోకి వెళ్లకుండా పంట పొలాలు మునిగిపోతున్నాయని, అలాగే గుర్రపు డెక్క పేరుకుపోవడం వల్ల ఉపాధి కోల్పోతున్నామని కలెక్టర్ దృష్టిలో పెట్టారు. అలాగే మేఘవరం వంశధార కాలువలో పూడిక, పిచ్చి మొక్కలు పేరుకుపోయి శివారు భూములకు సాగునీరు అందడం లేదని ఆ ప్రాంతం రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈస్ట్‌కోస్ట్ పవర్ ప్లాంట్‌కు సంబంధించి ఉన్నాయి. 1108 జీఓ రద్దు చేయాలని, అలాగే థర్మల్ పోరాట కమిటీ సభ్యులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఇదిలా ఉండగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రచారం పెద్దగా లేకపోవడంతో అర్జీలు అందించే వారు తక్కువయ్యారు. ఈ కార్యక్రమంలో జేసీ నవీన్, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్, ఎఎస్పీ సోమేశేఖర్, డిఆర్‌డిఏ పీడీ విద్యాసాగర్, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లాస్థాయి అధికారులు, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు, తహశీల్దార్ చలమయ్య, ఎంపీడీఓ ప్రేమలీల, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి పంచాయతీని సందర్శించిన కేంద్ర బృందం

**సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి గ్రామ పంచాయతీని బుధవారం కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్ (జీఓఐ) అనుబంధ సంస్థ అయిన కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ (కిలా) యొక్క పరిశీలకులు నంబూద్రి వారి బృందంతో పాటు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జిల్లా కోఆర్డినేటర్ రాజు, డివిజనల్‌స్థాయి పంచాయతీ అధికారి ఐ.వి.రమణలు పర్యటించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ యొక్క మౌళిక సదుపాయాలు, పరిపాలన, వసతులు, గ్రామపంచాయతీ ఆర్థిక సమీకరణ ప్రత్యక్షంగా చూశారు. అలాగే గ్రామ సచివాలయంలో సచివాలయం సిబ్బంది విధులు, బాధ్యతలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, గ్రామ వాలంటీర్ల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుతో పలు విధి విధానాలు గ్రామ పంచాయతీ అవలంభిస్తున్న పలు అంశాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. తదుపరి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్దకు పర్యటించి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వాటిని నాడెప్ పిట్లలో వేసి వర్మీకంపోస్టు తయారు చేయు విధము, సెగ్రిగేషన్ చేసే పద్ధతి, వాటి నుంచి వస్తున్న వివిధ ఆర్థిక మార్గాలతో పాటు మండలంలో గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంల పనితీరు తదితర అంశాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్ గుర్తింపునకు సిఫార్సు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌సి రిసోర్సు పర్సన్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాధా రాణి, జి.విజయ్‌కుమార్ వర్మ, కళింగపట్నం నాగరాజు, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న లక్ష్యం : ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని

**ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ్న చేపట్టడం జరిగిందని ఎంపీడీఓ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. బుధవారం కనుగులవలస గ్రామంలో రాష్ట్ర యువజన కార్యదర్శి తమ్మినేని చింజీవినాగ్‌తో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పేద ప్రజల వైద్యం కోసం ఎలాంటి ఇబ్బంది పడకుండా ప్రజలు ఆరోగ్య సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే బృహత్తరమైన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రభుత్వంకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వైద్య విధానంలో దేశంలోనే మిగతా ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ తరహా ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, కార్యదర్శి సీపాన హరీష్, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు : వ్యవసాయాధికారి ఎం.మోహనరావు



**ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ఎరువుల దుఖాణాల డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు హెచ్చరించారు. బుధవారం పట్టణంలో శ్రీశివబాలాజీ రైతు డిపో, శ్రీలక్ష్మినా రాయణ డిపో, శ్రీకృష్ణ ట్రేడింగ్ డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల వార్త దినపత్రికలో ఎరువుల అధిక రేట్లకు అనే పలు కథనాలు ప్రచురించడం జరిగింది. దీనికి వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పలు డిపోలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందులు అమ్మాలని అన్నారు. ఎవరైనా అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ప్రతి ఎరువులకు రైతులకు రశీదు ఇవ్వాలన్నారు. ఎవరైనా రైతులు ఫిర్యాదు చేస్తే వారికి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా స్టాక్ రిజిష్టర్ ఉండాలన్నారు. ధరల పట్టిక ఉండాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయశాఖ అసిస్టెంట్ పి.సాయితేజ్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు

**అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం -ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**

**ఆమదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌళిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. బుధవారం పొందూరు మండలం అచ్చిపోలవలస గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రాపాక నుంచి కింతలి వెళ్లే ఆర్అండ్బీ రోడ్డు నుంచి అచ్చిపోలవలస గ్రామానికి సుమారు కోటి 60 లక్షల నిధులతో 1.20 కి.మీ పొడవునా నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా సుమారు 51లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలలో విశ్వసనీయత చెక్కు చెదరలేదని శాసనసభాపతి తమ్మినేని అన్నారు. గడిచిన నాలుగేళ్లుగా దేశానికి, రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, అగ్ర కులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, టౌన్ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాడాన సునీల్, స్థానిక నాయకులు గురుగుబెల్లి శేఖర్, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిసి కోసం థమ్స్అప్ నూతన ప్రచారం ప్రారంభం

**సరుబుజ్జిలి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

కోకా-కోలా కంపెనీకి చెందిన భారతదేశ స్వదేశీ సాఫ్ట్‌డ్రింక్ బ్రాండ్ థమ్స్అప్ ఇప్పుడు 'తేరే అందర్ కా హర్ షన్ మిశాయేంగే, తుఫాన్‌హైన్, కప్టు హమ్ హాయ్ ఉశాయేంగే' అనే ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఐసిసి పురుషుల క్రికెట్ ప్రపంచ కప్‌తో దాని అసోసియేషన్ యొక్క మరొక అధ్యాయాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ ప్రచారం క్రికెట్ అతిపెద్ద అభిమాని మనదు వాయిస్ ఆఫ్ బిలీఫ్ బలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్‌తో టీమ్ ఇండియాకు బలమైన మద్దతును ప్రదర్శిస్తుందని ఈ చిత్రంలో షారుఖ్‌ఖాన్ ద్విపాత్రాభినయం చేస్తూ ప్రతి అభిమాని మనసుకు, హృదయానికి ప్రాతినిధ్యం వహించడమే కాకుండా, అంతిమంగా మనస్సును గెలుచుకున్న హృదయంతో టీమ్ ఇండియాకు దాని స్పష్టమైన మద్దతును ప్రదర్శిస్తుందని చెప్పారు.

## జగనన్న సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష: జెడ్పీటీసీ వసంతరెడ్డి



**సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

పేద ప్రజల ఆరోగ్యం కోసం పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం వంటిదని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి అన్నారు. మండల కేంద్రం సంతబొమ్మాళి సచివాలయం 2వ పరిధిలోని అంట్లవరం గ్రామంలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రజలకు కావల్సిన అన్ని అవసరాలు స్వయంగా తీర్చుతున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో విలేజ్ క్లినిక్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ సదుపాయాన్ని తీసుకువచ్చి ప్రతి గడపగడపకు వైద్యాన్ని అందించిన ఘనత జగనన్నదని అన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 430 మంది రోగులకు వైద్యులు వివిధ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి చికిత్సను అందజేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నందిని, సంధ్య, ప్రశాంతి, మోహనరావు, శివరంజినిలు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పెట్టిన పోషకాహారం స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల, ఎంపీటీసీ శిమ్మ రమణమ్మ, సోమేష్, సూరాడ రాజారావు, రెయ్యి రామిరెడ్డి, పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు పరిశీలన

**బూర్జ, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మండలంలోని కంట్లం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లచ్చయ్యపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పనులను బుధవారం ప్రజాప్రతినిధులు పరిశీలించారు. పరిశీలించిన వారిలో జెడ్పీటీసీ బుజ్జి రామారావు, డైరెక్టర్ కన్నప్ప గోవిందరావు, ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ కరుణ కృష్ణనాయుడు, ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, కంట్లం సర్పంచ్ వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, కొంచాడ రాము, మామిడి రాంబాబు, మామిడి రాంబాబు, ఆనందరావు పాల్గొన్నారు.

## చదువుతో పాటు సంస్కారం అవసరం: డాక్టర్ పావని



**బూర్జ, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు సంస్కారం కూడా చాలా అవసరమని బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పావని బాలికలకు సూచించారు. బుధవారం బూర్జ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకు విద్యార్థి దశ నుంచే మార్పు రావాలని, మానవ విలువలు గూర్చి తెలుసుకోవాలన్నారు. తెలిసి తెలియని ఈ వయస్సులో ప్రేమ పేరుతో తప్పుడు మార్గాన్ని నడిచినట్లయితే జీవితం అంధకారం అవుతుందని సరి కదా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మానసిక వ్యాధులకు గురి చేసే వారవుతారని ఆమె స్పష్టం చేశారు. తప్పుడు ఆలోచనల వలన ఇటు కళాశాలకు అటు జన్మనిచ్చిన వారిక చెడ్డపేరు తీసుకు రాకుండా ఉత్తమ విద్యను పొంది ఉన్నత స్థానానికి ఎదగాలని ఆమె కోరారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, అదే మనకి ఆస్తి అని ఆమె విన్నవించారు. బాలికల హక్కులు గూర్చి డాక్టర్ వివరించారు. ప్రిన్సిపాల్ శివ్వాల తవిటినాయుడు మాట్లాడుతూ ఇష్టపడి చదువుకుని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అధ్యాపకులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రో-ది అవతార్ జీ తెలుగులో

**అరసవిల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

మెగా హీరో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలిసి నటించిన సినిమా బ్రో-ది అవతార్‌ను అక్టోబర్ 15 ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుందని ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొందించారని, పవర్‌స్టార్ పవర్ ప్యాక్డ్ యాక్టింగ్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని అన్నారు. ఈ సినిమాలో పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్‌లతో పాటు ప్రియాప్రకాష్ వారియర్, కేతికశర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లేటి, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషించారని తెలిపారు.

## గురుకులంను సందర్శించిన అకడమిక్ ఆడిట్ టీం

**పాతపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



పాతపట్నంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంను అకడమిక్ ఆడిట్ టీం బుధవారం సందర్శించింది. ఈ టీం ఉపాధ్యాయులు యొక్క ఫెర్ఫామెన్స్, రికార్డులను, తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న బోధన తీరును పరిశీలించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ జిల్లా సమన్వయాధికారి బాలాజీ నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. దుప్పలవలస ప్రిన్సిపాల్ డి.దేవేంద్ర మరియు కొల్లివలస ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ, సబ్జెక్ట్ నిపుణులు కె.రామ్మూర్తి పాల్గొన్నారు.

## నేడు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు ఎంపికలు

**పాతపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

పాతపట్నం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పలు అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ ఐసిడిఎస్ ఓపి విమలారాణి ఒక ప్రకటనలో తెలిపారు. సింగుపురం అంగన్వాడీ కార్యకర్త, సుందరాడ అంగన్వాడీ సహాయకురాలు, గంగుపేట మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టుల భర్తీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 12న నిర్వహించే ఎంపికలకు ఆసక్తిగల మహిళలు హాజరు కావాలని అన్నారు.

## నా భూమి-నా దేశం ర్యాలీ

**పాతపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

పాతపట్నంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నా భూమి నా దేశం ర్యాలీని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగి వంటి సిఎం ఉంటేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల కారర్యదర్శి నారాయణరావు, నాయకులు ప్రసాదరావు, అప్పలనాయుడు, యశ్వంత్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కౌన్సిలర్ జన్మదిన వితరణ

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ 23వ వార్డు బెల్లుపడ కాలనీ కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ తన జన్మదినం సందర్భంగా ఆర్థికసహాయం చేశారు. అదే వీధిలో ఉంటున్న ఎం.సుజాత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతుండడంతో నిరుపేద కదుటుంబానికి 6వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పన గవరయ్య, గువ్వాడ దిలీప్, అయ్యప్ప, సంతోష్, జగన్, పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి సేకరించిన కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్రి రామ్మూర్తి, మున్సిపాలిటీ అధ్యక్షులు ఆశి సత్యం, కవిటి అధ్యక్షులు ఆర్.ఢిల్లేశ్వరి, ఎస్సీ మహిళ మోర్చ అధ్యక్షురాలు ఎ.కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి ఎల్.నీలవేణి, సామ విశ్వనాథం, శశి, కిషోర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ల భయాందోళనలో పట్టణవాసులు

**రాజాం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

రాజాం శివారులో బొబ్బిలి రోడ్డులో రైస్‌మిల్లు దగ్గరలో మంగళవారం సాయంత్రం నడుచుకుని వెళ్తున్న మహిళపై ఒక అగంతకుడు ఒక చెట్టు కింద కాపు కాసి ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసులు లాక్కునే సమయంలో ఆమె కేకలు వేయడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. భయంతో ఆమె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పట్టపగలే చోరీకి పాల్పడుతున్న దుండగులను పోలీసులు తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## జగనన్న సురక్ష శిబిరంలో 605 మందికి వైద్య పరీక్షలు

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో గల నాలుగు సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లాలాపదేట, రత్తకన్న, ఫకీరుపేట, బెల్లుపడ కాలనీ సచివాలయం పరిధిలో 16 నుంచి 22 వార్డులు, 4 మరియు 23 వార్డుల పరిధిలో 605 మంది శిబిరానికి హాజరు కాగా 526 మందికి పరీక్షలు నిర్వహించారు. 115 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 42 మందికి కళ్లద్దాలు అందజేశారు. ఈ శిబిరంలో అఖిల్ మనోహర్, శ్రీకన్య బంగారన్, మాన్విత, పద్మజ, అభిషేక్ వైద్యసేవలందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌ఛైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్, పట్టణ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, నీలాపు లక్ష్మి, తాడి ఆదిరెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, టెంక లక్ష్మి, సయ్యద్ సుల్తానా, నీలాపు ఢిల్లీ, మిషన్ మేనేజర్ జానకిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదములు

**కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



కొత్తూరు మండలంలోని గులివిందలపేట ఇరపాడుగూడలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడంపై బుధవారం ఆయా గ్రామస్తులు నాలుగు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఓంద్రుజోల పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయవల్సిన ఉండేదని అలాగే ఇరపాడుగూడ గిరిజనులు నాలుగు కిలోమీటర్లు దూరం నడుచుకుంటూ బిట్ 3 ఇరపాడు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయవల్సిన పరిస్థితి ఉండేది. దీని వలన వృద్ధులు, మహిళలు నడుచుకుంటూ వచ్చి ఓటు వేయుటకు అనేక ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండేవని నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో వారి కల నెరవేరిందని కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో పాటు పలువురు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృషి ఎంతో ఉందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా గ్రామస్తులు ఎన్నికల సమయంలో పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల కమీషన్ దృష్టిలో పెట్టి నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంపై గులివిందలపేట గ్రామస్తులు పిఎసిఎస్ ఛైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఉపసర్పంచ్ చింతాడ వెంకటసత్యంతో పాటు ఆయా గ్రామస్తులు ఆమెకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నారు.

## చంద్రబాబునాయుడు నిర్దోషిగా విడుదల కావాలని పూజలు

**సంతకవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా, సంపూర్ణ ఆరోగ్యంతో విడుదల కావాలని మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ కోండ్రు మురళీమోహన్ పిలుపు మేరకు బుధవారం సంతకవిటి మండలం మిర్తివలస గ్రామంలో శ్రీశ్రీశ్రీ సంపత్ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు రాష్ట్ర మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ ఛైర్మన్ కోళ్ల అప్పలనాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సంతకవిటి మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలి : ఐటిడిఏ పీఓ కల్పనకుమారి



**వీరఘట్టం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని ఈ విషయంలో వైద్య సిబ్బంది అకుంఠిత దీక్షతో పని చేయాలని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి కల్పనకుమారి ఆదేశించారు. బుధవారం మండలంలోని తలవరం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలన్నారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం యొక్క ప్రయోజనాలనై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎ.మానస, సర్పంచ్ శిష్టు మధుసూదనరావు, వైద్యాధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణంతోనే పైరుకు మేలైన రక్షణ : సర్పంచ్ కుంచాల రత్నం

**కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



జిల్లేడు ద్రావణంతో పైరుకు మేలైన రక్షణ జరుగుతుందని పారాపురం సర్పంచ్ కుంచాల రత్నం అన్నారు. బుధవారం పారాపురం గ్రామంలో సర్పంచ్ కుంచాల రత్నం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, జగన్‌ల నేతృత్వంలో జిల్లేడు ద్రావణం తయారీపై పలువురు ప్రకృతి రైతులకు అవగాహన కల్పించారు. ద్రావణం తయారీతో పాటు ఉపయోగాలు వివరించారు. వరి పొలంలో ఎక్కువగా ఆశించే రసం పీల్చే పురుగులు, సూక్ష్మ పోషకాలు తెగుళ్లను నివారించవచ్చునని జగన్ వివరించారు. ద్రావణాన్ని ఈ విధంగా తయారు చేసి రైతు తన పొలంలో ఉపయోగించినట్లయితే ఒక ఎకరానికి 3వేల నుంచి 5వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చని ఆయన వివరించారు. కార్యక్రమంలో వివిఎ పూర్ణిమ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు భూదేవి, ముఖలింగంలతో సహా పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రపంచ బాలిక దినోత్సవం

**పాతపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



పాతపట్నం మండలంలో బ్రెడ్స్ సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పాతపట్నం కస్తూరిభా బాలికల విద్యాలయంలో ఎస్.ఓ అరుణా నాయుడు అధ్యక్షతన ప్రపంచ బాలిక దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలల హక్కులు మరియు వారికున్న చట్టాలు గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. పాతపట్నం పోలీస్ శాఖ నుంచి ఎఎస్సై శ్రీనివాసరావు, బ్రెడ్స్ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ పాతపట్నం మరియు కొత్తూరు మండల స్థాయి కోఆర్డినేట్ జి.జగన్నాథం నిర్వహించడం జరిగింది.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సారిపల్లి ఘన సన్మానం

**కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త**



మండలంలోని బలద ఎంపీయుపి పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని గా పని చేస్తున్న ఎస్.ధర్మారావు ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన విషయం తెల్సిందే. ఈ మేరకు విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సారిపల్లి భారతి బలద ఎంపీటీసీ మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావులు సంయుక్తంగా ఉత్తమ ఉపాధ్యాయులు ధర్మారావుకు బుధవారం దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సారిపల్లి భారతి ప్రసాదరావు తిరుపతిరావులు మాట్లాడుతూ ధర్మారావు మాస్టర్ సేవలు కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సారిపల్లి భారతి, సారిపల్లి ప్రసాదరావు, సారిపల్లి తిరుపతిరావులతో సహా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

12-10Pg10exHA:Layout 1 1/1/02 9:57 AM Page 1



# రోహిత్ సెన్సేషనల్ సెంచరీ




## టీం ఇండియా వరుసగా రెండోవిజయం

### అఫ్ఘానిస్థాన్‌పై 8వికెట్ల తేడాతో గెలుపు

ఢిల్లీ: వన్డేవరల్డ్‌కప్‌లో టీమ్ఇండియా వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. బుధవారం ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 15ఓవర్లు మిగిలి ఉండగానే 8వికెట్ల తేడాతో గెలుపొందింది. 273 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారతజట్టు ..35ఓవర్లలోనే 2వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (84బంతుల్లో 131 రన్స్) అద్భుతమైన సెంచరీ నమోదు చేసి సచిన్‌రికార్డు బ్రేక్ చేశాడు. ఇషాన్ కిషన్ 47బంతుల్లో 47పరుగులు చేసి హాఫ్ సెంచరీ చేరువగా వచ్చిఔట్ అయ్యాడు. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ (55),శ్రేయస్సు అయ్యర్ (25), కూడా స్కోర్ బోర్డును పరిగెత్తించారు. అప్ఘాన్ బౌలర్లలో రషీద్‌ఖాన్ వికెట్లు తీశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్గనిస్తాన్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272 చేసింది. రెహ్మానుల్లా గుర్బాజ్ (21), ఇబ్రహీం జాద్రాన్ (22), రహమత్ షా (16), తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరినా ..కెప్టెన్ హస్మతుల్లా షాహిదీ (80: 80బంతుల్లో 8ఫోర్లు ,1సిక్స్ ), మిడిల్ అర్డర్ బ్యాటర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ (62: 69బంతుల్లో 2ఫోర్లు ,4సిక్స్‌లు )కీలక ఇన్నింగ్స్ ఆడి స్కోరుబోర్డునుపరిగెత్తించారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. మహ్మద్ నబీ (19), రషీద్‌ఖాన్ (16), ముజీబుర్ రెహ్మాన్ (10), నవీనుల్ హక్ (9), పరుగుల చేశారు. భారత్ బౌలర్లలో బుమ్రా 4వికెట్లు పడగొట్టగా ..హార్థిక్ పాండ్యా 2, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్‌తలో వికెట్ దక్కించుకున్నారు.

**14న పాకిస్థాన్‌తో మ్యాచ్ ..**

కాగా వరల్డ్‌కప్‌లో తన తొలి మ్యాచ్‌ను అసీస్‌తో ఆడిన భారత్ ఆమ్యాచ్‌లో గెలిచిన సంగతి తెలిసిందే. ఆఫ్గాన్‌తోమ్యాచ్ తర్వాత భారత్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈనెల 14న అహ్మదాబబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఈరసవత్తర పోరుకు వేదిక కానుంది.

ఆట





## క్రీడాకుసుమాలు జ్యోతిరేఖ, కోనేరు హంపికి

# ఘనస్వాగతం

**గన్నవరం:** ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించచిన జ్యోతిసురేఖ, స్వదేశానికి చేరుకున్నారు. కోనేరు హంపితో కలిసి బుధవారం గన్నవరం విమానాశ్రయానికి ఆమె చేరుకున్నారు. ఈసందర్భంగా వారికి అభిమానులు వారికి ఘన స్వాగతం పలికారు. చైనాలోని హౌంగ్‌జౌలో జరిగిని ఆసియా క్రీడల్లో అర్చరీలో ఒకేసారి మూడు స్వర్ణాలు సాధించడం గర్వంగా ఉందని జ్యోతిసురేఖ తెలిపారు. చెస్‌లో రజతం సాధించడం ఆనందంగా ఉందని కోనేరు హంపి పేర్కొన్నారు. ఆసియా క్రీడలు రెగ్యూలర్‌గా జరిగేవి కావని ..2006,2010 తర్వాత ఈఏడాదే జరిగాయని వెల్లడించారు.



# బాడ్మింటన్ ప్రోస్ మెంటర్‌గా సైనా నెహ్వాల్




**హైదరాబాద్:** దక్షిణభారత దేశంలో ప్రీమియర్ బాడ్మింటన్ కోచింగ్ అకాడమీ ,బ్యాడ్మింటన్ ప్రోస్ ఇప్పుడు బ్యాడ్మింటన్ లెజెండ్ సైనా నెహ్వాల్‌ను మెంటర్‌గా ఎంచుకున్నట్లు వెల్లడిచింది. ఈమేరరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అకాడమీ సిఈఓ థామస్ కప్పర్, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ విజయ్‌లాన్సీతోపాటు అర్జున అవార్డు గ్రహీత ఒలింపియన్ అనూప్ శ్రీధర్‌తో కలిసి ప్రకటించారు.

ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ నాకు చాలా అందించిన బ్యాడ్మిటన్ క్రీడకు తిరిగి ఇవ్వాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాని బ్యాడ్మింటన్ పట్ల లోతైన అవగాహన ,ఒకే తరహా అభిరుచులు కలిగిన ,అత్యున్నత వృత్తిపరమైన ప్రమాణాలు నిలబెట్టడానికి కట్టుబడిన వ్యక్తులతో పనిచేయాలని కోరుకున్నాని ఆవకావశం తనుకు ఇప్పుడు లభించిందన్నారు. కాగా మెంటర్‌గా సైనా వర్థమాన బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభను పెంపొందించడానికి, వారి శ్రేష్టతవైపు నడిపించడానికి తమ విజ్ఞానం, నైపుణ్యం, అనుభవం అదించనున్నారు. ఈఅకాడమీలు దక్షిణ భారతదేశంలో హైదరాబాద్,బెంగళూరుతోపాటు ముంబై వంటి ప్రముఖ ప్రదేశాల్లో ఉన్నాయి.

# స్విస్ బ్యాంకుల నుంచి భారత్‌కు కొత్త లిస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గతంలో స్విస్ బ్యాంకులు పన్ను ఎగవేతదారులకు స్వర్గధామంగా ఉండేవి. పలువురు బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తమ సంపదను అక్కడికి తరలించి పన్నుపోటు నుంచి తప్పించుకునే వారు. అయితే వారి అకౌంట్స్ వివరాలను ఇండియాతో పంచుకోవడానికి స్విట్జర్లాండ్ ప్రభుత్వం అంగీకరించడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తాజాగా కొత్త లిస్ట్ భారత్ చేతికి వచ్చింది. స్విస్ బ్యాంకుల్లో నగదు దాచుకున్న భారతీయుల ఖాతా వివరాల కొత్త లిస్ట్ అందినట్లు కేంద్రం తెలిపింది. అయితే దీనిపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా స్పందించారు. ఆ వివరాలను ఆదాయపు పన్ను శాఖ విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. ఏవైనా ఎగవేత, నల్లధనంకు సంబంధించిన మూలాలు దొరికితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




'వార్షిక ఆటోమేటిక్ ఇన్ఫర్మేషన్ ఎక్ఛేంజీలో భాగంగా స్విస్ బ్యాంకులోని భారతీయ పౌరుల, సంస్థల బ్యాంకు ఖాతాల సమాచారం అందింది. స్విట్జర్లాండ్ దాదాపు 36 లక్షల ఆర్థిక ఖాతాల వివరాలను 104 దేశాలతో పంచుకుంది' అని నితిన్ గుప్తా తెలిపారు. తొలిసారిగా 2019లో భారత్‌తో ఈ సమాచార మార్పిడి జరిగ్గా ఇది ఐదోసారి. 'నేను రెండేళ్లకు పైగా స్విస్ రాయబారిగా ఉన్నాను. నల్లధనం గురించి దాదాపు ఎటువంటి సమాచారం వినలేదు. స్విట్జర్లాండ్, భారత్ మధ్య బ్యాంకింగ్ సమాచార మార్పిడి గురించి 2018లో ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. తద్వారా నల్లధనం సమస్య పరిష్కరించబడింది' అనిస్విస్‌రాయబారి తెలిపారు.

# వాణిజ్యం

## ఆరేళ్ల కనిష్టానికి నిరుద్యోగిత రేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్‌లో జులై 2022 -జూన్ 2023 మధ్యకాలంలో 15యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తుల నిరుద్యోగిత రేటు ఆరేళ్ల కనిష్ట స్థాయిలో 3.2 శాతంగా నమోదయ్యింది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలిపింది. ఎన్ఎస్ఎస్ఒ విడుదల చేసిన ఆరవ సర్వే నివేదిక ఇది. సర్వేకు ముందు 365 రోజుల కాలాన్ని 'నిరుద్యోగ రేటు'కు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని నివేదిక వివరించింది. నివేదికలో ముఖ్యాంశాలు చూస్తే ఒక్క గ్రామీణ ప్రాంతాన్ని తీసుకుంటే, 2017-18లో 5.3 శాతం ఉన్న నిరుద్యోగితా రేటు 2022-23లో 2.4శాతానికి దిగివచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఈ రేటు 7.7 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గింది. పురుషుల విషయంలో ఇదే కాలంలో నిరుద్యోగితా రేటు 6.1 శాతం నుంచి 3.3 శాతానికి దిగివస్తే, మహిళల విషయంలో 5.6 శాతం నుంచి 2.9శాతానికి తగ్గింది.



## పారిశ్రామిక రుణాల్లో మందగమనం

**ముంబై, అక్టోబరు 11:** బ్యాంకులు ఎక్కువగా కార్పొరేట్ రుణాల ద్వారానే అధికంగా లాభాలు సంపాదిస్తుంటాయి. అయితే గత కొంతకాలంగా బ్యాంకు రుణాల సరళి మారుతోంది. కొన్నేళ్ల నుంచి ఇండస్ట్రియల్ రంగానికి అధికంగా రుణాలు ఇస్తున్న బ్యాంకులు, ప్రసుత్తం వాటి వాటా తగ్గిస్తున్నాయి. అందుకు బదులుగా వ్యక్తిగత రుణాలు ఇవ్వడంతో మొగ్గుచూపుతున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అయితే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ నివేదిక ప్రకారం, బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో దాదాపు 32.1శాతం వ్యక్తిగత రుణాలు, సర్వీస్‌సెక్టార్‌కు 28.4 శాతం, ఇండస్ట్రీ రంగానికి 26.2 శాతం, 13.3 శాతం వ్యవసాయ రంగానికి ఇస్తున్నట్లు వెల్లడించింది. హౌసింగ్, వెహికిల్, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోయాయి. గత పదేళ్లలో ఇండస్ట్రీ రంగానికి వచ్చే రుణాలు 46శాతం నుంచి 26శాతం మేర క్షీణించాయి. అదే వ్యక్తిగత రుణాలు మాత్రం 18 శాతం నుంచి 32 శాతానికి పెరిగాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఇతర హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల సంఖ్య పెరగడంతో అవి సర్వీస్ రంగంలో ఉన్న కంపెనీలకు ఎక్కువగా రుణాలు కల్పిస్తున్నాయి. ఇండస్ట్రీయల్ రంగానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం తగ్గించడంతో కార్పొరేట్‌కంపెనీలు ఇతరప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నాయి. అయితే కంపెనీలు రుణ సమీకరణతోపాటు సంస్థ ఆర్థికవృద్ధిపై దృష్టిసారిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## వివో మొబైల్స్‌కు ఇడి షాక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అక్రమాస్తులు, మనీ లాండరింగ్ వంటి తీవ్ర ఆర్థిక నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభిస్తోంది. ముఖ్యంగా చైనాతో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేపథ్యంలో చైనా దేశానికి సంబంధం ఉన్న ఏ సంస్థనూ వదలడం లేదు. మనీలాండరింగ్ ఆరోపణలపై చైనాకు చెందిన తయారీదారు వివో మొబైల్స్‌పై విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వివో ఇండియాకు చెందిన నలుగురు ఎగ్జిక్యూటివ్స్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. వారిలో ఒక చైనా సిటిజన్ కూడా ఉన్నారు. లావా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు హరి ఓం రాయ్ కూడా ఇడి చర్యల్లో భాగంగా అరెస్టు అయ్యారు. అయితే ఆయన ప్రమేయంపై వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గ్రాండ్ ప్రాస్పెక్ట్ ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్స్ (జిపిఐసిపిఎల్) సహా ఇండియాలోని వివో మొబైల్స్‌కు చెందిన 23 అనుబంధ కంపెనీలపై గతేడాది దాడులు నిర్వహించిన అనంతరం ఇప్పుడు అరెస్టులకు ఈడీ అధికారులు తెర తీశారు.




జిపిఐసిపిఎల్ మోసం మరియు నేరపూరిత కుట్రకు పాల్పడిందని ఆరోపిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేసిన ఫిర్యాదు మేరకు గతేడాది ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైంది. అక్రమంగా చైనాకు నిధులు బదిలీ చేయడమే లక్ష్యంగా పలు కంపెనీలను విలీనం చేశారని ఇడి ఆరోపించింది. వివో మొబైల్స్ అమ్మకాల ఆదాయంలో దాదాపు సగం 1.25 లక్షల కోట్లను చైనాకు తరలించి, ఇండియాలో పన్నులు ఎగవేసినట్లు భావిస్తున్నారు.

## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఇజ్రాయెల్ యుద్ధ భయాలనే మంగళవారమే వీడిన సూచీలు బుధవారం ఆ ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 393.69 పాయింట్లు పెరిగి 66,473.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.50 పాయింట్లు పెరిగి 19,811.35 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యుఎల్, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, టిసిఎస్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## 2050 నాటికి భారత్ వృద్ధి 30 లక్షల కోట్ల డాలర్లు !

**ముంబై, అక్టోబరు 11:** దేశంలో మెరుగైన వినియోగం, ఎగుమతుల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 30 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చైర్మన్, మాజీ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అతాను చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఈ యేడాది భారత వృద్ధిని దాదాపు 6.3 శాతంగానూ, ద్రవ్యోల్బణం 6 శాతంగా అంచనా వేసిన నేపథ్యంలో నామమాత్రపు జిడిపి 10-12 శాతం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ధోరణిలో వృద్ధి వేగం కొనసాగితే, 2045-50 నాటికి సుమారు రూ.17.50 లక్షల తలసరి ఆదాయంతో భారత్ 30 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారగలదని బుధవారం జరిగిన కెపిఎంజి కార్యక్రమంలో చక్రవర్తి చెప్పారు. ఇటీవలే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రపంచ వృద్ధిని 3 శాతానికి తగ్గించినప్పటికీ, భారత జిడిపిని 0.2 శాతం పెంచి 6.3శాతానికి చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ దేశీయంగా బలమైన సేవా రంగ కార్యకలాపాలు భారత వృద్ధికి మద్దతిస్తున్నాయని అతాను చక్రవర్తి పేర్కొన్నారు.



## అశోక్ లేలాండ్ నుంచి 'ఈకామెట్ స్టార్ 1915' ట్రక్కు

**చెన్నై, అక్టోబరు 11:** ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ 'ఇంటర్మీడియేట్ కమర్షియల్ వెహికల్' విభాగంలో మరో కొత్త ట్రక్కును విడుదల చేసింది. 'ఈకామెట్ స్టార్ 1915' పేరిట వస్తున్న ఈ ట్రక్కు 'గ్రాస్ వెహికల్ వెయిట్' 18.49 టన్నులు. ఈ సెగ్మెంట్‌లో అత్యుత్తమ పేలోడ్ సామర్థ్యాన్ని అందించే ట్రక్కు ఇదేనని కంపెనీ తెలిపింది. మొత్తం నాలుగు లోడింగ్ కాన్ఫిగరేషన్లలో ఇది అందుబాటులో ఉంది. సుదూర ప్రయాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ట్రక్కు ధరను కంపెనీ ఇంకా వెల్లడించ లేదు. ఈకామెట్ సిరీస్‌లో ఇప్పటికే అశోక్ లేలాండ్ 1615, 1815, 1815ప్లస్ ట్రక్కులను విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన



ఈకామెట్ స్టార్ 1915ను ఇ-కామర్స్, పార్శిల్ డెలివరీ, తాజా ఉత్పత్తుల రవాణా, వాహన విడిభాగాలు, ఎఫ్ఎంసిజి వంటి వస్తువులను సరఫరా చేసేందుకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిసింది. 110కెడబ్ల్యూ హెచ్4 ఇంజిన్‌తో దీన్ని తీసుకొస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి సంజీవ్ కుమార్ తెలిపారు. 350 లీటర్లు, 185 లీటర్ల ట్యాంక్ కెపాసిటీతో ఈ ట్రక్కు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఇంధన సామర్థ్యం, వేగవంతమైన 'టర్న్ ఎరౌండ్ టైమ్', మన్నికైన టైర్లు, నిర్వహణ ఖర్చుల తగ్గింపు విషయంలో ఈ ట్రక్కు పరిశ్రమలోనే అత్యుత్తమైనదన్నారు.

## పిఎల్ఐ స్కీముతో రూ.2,419కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద టెల్కోలు రూ.2,419 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా 17,753 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. ఇది దేశీయ టెలికం పరిశ్రమ చరిత్రలో కీలక మైలురాయిని తెలిపారు. అమెరికాకు చెందిన టెలిట్ సింటెరియోన్ కోసం దేశీయ సంస్థ వివిడిఎన్ 4జి, 5జి కనెక్టివిటీ మాడ్యూల్స్, డేటా కార్డులు తయారు చేయడానికి సంబంధించిన ప్రొడక్షన్ లైన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వివరించారు. సంక్లిష్టమైన మెషిన్లను నిర్వహించడంలో అమ్మాయిలకు కూడా శిక్షణ లభిస్తుండడమనేది మేకిన్ ఇండియా లక్ష్య విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పిఎల్ఐ స్కీమ్ కింద ఎంపికైన కంపెనీల్లో వివిడిఎన్ కూడా ఒకటి. 2022 అక్టోబరులో ఈ పథకం కోసం కేంద్రం 42 కంపెనీలను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆయా సంస్థలు రూ.4,115 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 44 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. మేకిన్ ఇండియా నినాదాన్ని విమర్శిస్తున్న వారు టెలికం, ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ సాధిస్తున్న సామర్థ్యాల గురించి తెలుసుకునేందుకు వివిడిఎన్ ప్లాంట్లను సందర్శించాలంటూ ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు వైష్ణవ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. నేడు భారత్‌లో తయారు చేస్తున్న టెలికం పరికరాలు అమెరికా, యూరప్, జపాన్ మొదలైన ప్రాంతాలకు ఎగుమతవుతున్నాయన్నారు. అత్యంత నాణ్యమైనవిగా భారతీయ ఉత్పత్తులు ఆయా దేశాల ఆమోదయోగ్యత పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ విషయంలో భారత్‌లో అదనంగా ఎంత విలువ జతవుతున్నది ప్రశ్నార్థకమేనంటూ రాజన్ కొన్నాళ్ల క్రితం సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో వైష్ణవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.